21-7Pg1exHMNWJQEBPRCKTL.qxd:21-7Pg1exHMNWJQEBPRCKTL.qxd 1/1/02 6:30 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Mellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-7-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 172 పేజీలు: 12 వెల: 8.00


## 22న పార్లమెంటుకు ఆర్థిక సర్వే

## చైనాలో ఆకస్మిక వరదలు: వంతెన కూలి 11మంది మృతి

4లో

# తెగిన రోడ్లు..కూలిన ఇళ్లు



ఏజెన్సీలో కొట్టుకొని పోయిన ఎన్.హెచ్.326



ఏజెన్సీలో జాతీయ రహదారిపై మునిగిపోయిన వంతెన

## రాష్ట్రమంతా వర్షబీభత్సం

### చింతూరు- కల్లేరు గ్రామాల నడుమ తెగిన 316వ జాతీయరహదారి

### ఎపి, ఒడిశా నడుమ రాకపోకలు బంద్

### ధవళేశ్వరం వద్ద పెరుగుతున్న వరద

### ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి

### ఉత్తర, కోస్తాంధ్రలో స్తంభించిన రవాణా

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:**బంగాళా ఖాతంలో వాయు గుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు పలు జిల్లాల్లో భయానక,బీభత్స పరిస్థితులను సృష్టిస్తున్నాయి.ప్రస్తుతం వాయుగుండం పూరీ తీరానికి 40 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.గోపాల్‌పూర్‌కు ఈశాన్యంగా 70 కిలో మీటరు దూరంలో ఉంది.ఒడిశా నుంచి చిలక సరస్సు దగ్గరగా ఉన్న వాయుగుండం గంటకు మూడు కిలో మీటర్లు వేగంతో కదులుతుంది. వాయవ్యంగా కొనసాగుతూ ఒడిశా- చత్తీస్‌గడ్ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో వాతావరణ శాఖ చెప్పినట్లుగా ఉత్తర కోస్తాంధ్ర,ఒడిశా తీర ప్రాంతాల్లోని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి.ఉత్తరాంధ్ర,కోస్తాంధ్ర ప్రాంతాల్లో భారీ వానలకు రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ స్తంభించింది.ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగుతున్న నేపథ్యంలో గోదావరి ఉపనది శబరి వరద నీరు పోటెత్తింది.,భారీ వరద ప్రవాహంతో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు- కల్లేరు గ్రామాల మధ్య గండిపడి 316వ నెంబరు జాతీయ రహదారి కోతకు గురైంది.దీంతో ఎపీ- ఒడిశా రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోవేలాది ఎకరాల పంట భూములు నీట మునిగాయి.,చెట్లు,విద్యుత్తు స్తంభాలు నెలకు ఒరిగాయి.పలు గ్రామాలో కాల్వలు కట్టలు తెంచుకుని ప్రవహి స్తున్నాయి. చెరువులు అలుగుబారి పంట చేలు నీట మునిగాయి. లోతట్టునున్న గ్రామాలకు,గ్రామాలు నీటి మునిగాయి.వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యూ.ప్రకృత్తి విపత్తులు నిర్వాహణ యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించారు.జిల్లాల్లో ఏర్పాటు చేసిన కంట్రోలు రూమ్‌ల ద్వారా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.సీఎం చంద్రబాబు, హోం, వ్యవసాయం. విద్యుత్తుశాఖల మంత్రులు వంగలపూడి అనిత, కింజరపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు.తూర్పుగోదావరిజిల్లాలోని గండిపోచమ్మ వరద >>2

# రేపటి నుంచి అసెంబ్లీ



## మూడు శ్వేతపత్రాలు విడుదల

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 22 సోమవారం నుంచి జరుగుతాయి. ఈ సమావేశాలు అయిదు రోజులపాటు జరుగుతాయి.ఆ మేరకు ఇటీవల సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. సమావేశాల సన్నాహాలపై ఇప్పటికే శాసనసభా స్పీకరు అయ్యన్నపాత్రుడు,మండలి చైర్మన్ మోషేన్‌రాజు మీడియాకు స్పష్టతను ఇచ్చారు. ఈ నేపథ్యంలో సమావేశాల నిర్వహణపై ఏపీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సూర్యదేవర ప్రసన్నకుమార్ పలు విషయాలు ఈ రోజు వెల్లడించారు.తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్ ప్రసంగించే అవకాశం ఉంది. ఇక రాష్ట్ర పరిస్థితులపై ఏడు శ్వేత పత్రాలు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.వీటిలో నాలుగింటిని సీఎం చంద్రబాబు ఇప్పటికే విడుదల చేసారు. మిగిలిన మూడింటిలో >>2

# కేంద్రం నుంచి పోలవరం నిధులు తెండి



### ఎపి అభివృద్ధే అజెండాగా కేంద్రంతో చర్చలు జరపాలి

### పోలీసులు రాజీపడక్కరలేదు.. లా అండ్ ఆర్డర్ నాకు ముఖ్యం

### టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సీఎం చంద్రబాబు

**విజయవాడ.జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికి అవసరమైన నిధుల విడుదలకు కేంద్రాన్ని ఒప్పించే దిశలో ఏపీ పార్లమెంటు సభ్యులంతా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.ఏపీ అభివృద్ధే ప్రధాన అజెండాగా ఎంపీలు,మన రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు పోటీపడి పని చేయాలన్నారు. శనివారం సీఎం చంద్రబాబు కార్యాలయంలో ఆయన అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. అందుబాటులో ఉన్న ఎంపీలు, రాష్ట్రమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వారికి మంత్రుల నుంచి వివిధశాఖలకు చెందిన సమాచారాన్ని తీసుకుని కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సీఎం చంద్రబాబు సూచించారు.అవసరతను బట్టి రాష్ట్ర మంత్రులను వెంటపెట్టుకుని ఆయా శాఖలకు చెందిన కేంద్రమంత్రులను కలవాలని ఆదేశించారు. అమరావతి,పోలవ ప్రాజెక్టులకు రావాల్సిన నిధులపై బేటీలో చంద్రబాబుకీలకంగా ప్రస్తావించారు.ఏపీ అంటేనే అమరావతి,పోలవరం అన్న దిశలో మనం >>2

## ఒకేసారి 62 మంది ఐఎఎస్‌ల బదలీ

2లో

## కట్టతెంచుకొన్న పెదవాగు కొట్టుకుపోయిన జీవితాలు

4లో





AUTHORISED DEALERS: NORTH ANDHRA: SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

Creative visualisation. Accessories and features shown may not be part of standard fitment and may vary according to variant. Images used are for illustration purposes only. Black glass on the vehicle is due to lighting effect. Colours shown may vary from actual body colours due to printing on paper. *Fuel efficiency as certified by test agency Rule 115 of CMVR 1989.

21-7pg2exHMNWJQE.qxd:21-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:30 AM Page 1




శనివారం విజయవాడలో జోరు వానదృశ్యం


శనివారం విశాఖ జిల్లాలో కూలిన ఇళ్లు


శనివారం విశాఖ నగరంలో రోడ్లన్నీ జలయమం

# తెగిన రోడ్లు..కూలిన ఇళ్లు

>> ప్రవాహం ఉధృతంగా ఉంది.అమ్మవారి ఆలయం గోపురం వరకు వరద నీరు చేరింది.అమ్మవారి ఆలయం వద్ద ఇళ్ళు పూర్తిగా నీట మునిగిపోయాయి.వరద పెరుగుతున్న నేపధ్యంలో అమ్మవారి దర్శనాలు నిలిపివేసారు.ఈ ఆలయ ప్రాంతం నుంచి పాపికొండలు విహారయాత్ర నిలిపివేసారు. రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో వరద ప్రవాహం నిలకడగా ఉంది.ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 7.8 అడుగుల నీటి మట్టం కొనసాగుతుంది.సముద్రంలోకి 3.09 లక్షల కూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.తూర్పు,మధ్య, పశ్చిమ డెల్టా కాల్వలకు 1800ల కూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి.ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా వరద పోటెత్తింది. బ్యారేజ్ నుంచి కాల్వల ద్వారా 3వేల కూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేసారు. పులిచింతలకు ప్రాజెక్టుకు క్రమంగా వరద పెరుగుతుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 175 అడుగులుగా ఉంది.ఇప్పటికే 100 అడుగులకు నీటి మట్టం చేరింది.అనకాపల్లి జిల్లాలో కల్యాణపులోవ రిజర్వాయర్ నీటి మట్టం గరిష్ట స్థాయికి చేరింది. దీంతో రెండు గేట్లు ఎత్తివేసి,నీటిని దిగువకు విడుదల చేసారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసారు.తాండవ జలాశయం ప్రస్తుత నీటి మట్టం 365 అడుగులుగా ఉంది.,తాడిగిరి వంతెనపై నుంచి ప్రమాదకరమైన స్థితిలో వరద ప్రవహిస్తోంది.దాంతో వంతెనపై నుంచి రాకపోకలు లేకుండా పోయాయి,10గ్రామాలకు రవాణా సౌకర్యం లేకుండా పోయింది.భారీ వానలకు అనకాపల్లిజిల్లా ప్రాంతాల్లో ఆకుమడులు కొట్టుకుని పోయాయి,ఈ పరిస్థితితో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.విజయనగరం,శ్రీకాకుళం జిల్లాల్లో వాన ప్రభావంతో పంట చేలకు తీరని ఇబ్బంది.పలు ప్రాంతాల్లో గడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి.,వ్యవసాయ శాఖా మంత్రి వర్షాలపై జిల్లా కలెక్టరు స్వప్నిల్ దినకర్‌తో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.సహాయక చర్యలకు ఎన్టీఆర్ఎఫ్ సిబ్బందిని వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం రామరాజు పాలెం వద్ద వంతెనపై వరద ప్రవహిస్తోంది.కేడీపేట- చింతపల్లి మధ్య ఈ పరిస్థితి కారణంగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.రావులమ్మంగి మండలం ఎర్రంపాడు వద్ద వరద ఉధృతి పెరిగింది. వట్టిగెడ్డ జలాశయం పొర్లు కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది.గుంటూరు,ప్రకాశం, ఏలూరు, విశాఖ, విజయవాడ నగరాలపై వర్షం ప్రభావం తీవ్రంగానే ఉంది. విశాఖ నగరంపై వర్షం ప్రభావం జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. విజయవాడ నగరంలో ఎడతెరపిలేని వానలకు జనజీవనం స్తంభించింది.

రాష్ట్రంలో భారీగా వరి,శనగ,వేరుశనగ,మిర్చి.పత్తి చేలకు భారీ నష్టం వాటిల్లింది.అరటి తదితర ఉద్యానపంటలు అనుహ్య నష్టం వాటిల్లింది.కూరగాయల పంటలు భారీగా దెబ్బతిన్నాయి.

# ఒకే సారి 62 మంది ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ.జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. 62మంది ఐఏస్‌లను బదిలీ చేసారు.ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంతమందిని ఒకే సారి బదిలీ చేయడం ఇదే మొదటి సారి. ఈ 62మందిలో అత్యధికులకు జాయిం ట్‌కలెక్టర్లు. మున్సిపల్ కమీషనర్‌లుగా నియమించారు. పరిపాలన సౌలభ్యం కోసం ఈ అదికారులందరిని సీఎం చంద్రబాబు పర్యవేక్షణలో అధికారులు తీవ్ర కసరత్తు అనంతరం బదిలీ చేసి పోస్టింగులు ఇచ్చారం టున్నారు. సీహెచ్ శ్రీదత్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ కమీషనర్(మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అదనపు బాధ్యతలు), ఎంవీ శేషగిరి రావు స్టాంపులు,రిజిస్ట్రేషన్లు శాఖ ఐజీ కమీషనర్‌గా, రేఖారాణికి హ్యాండ్‌లూమ్స్ టెక్స్‌టైల్స్ శాఖ కమీషనర్‌గా, మల్లిఖార్జునకు బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్( బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కమీషనర్‌గా అదనపు బాధ్యతలు) నియమించారు.చేవూరి హరికిరణ్‌ను ప్రజారోగ్యం,కుటుంబసంక్షేమ శాఖ డైరెక్టర్‌గా, ప్రసన్న వెంకటేష్‌ను సాంఘిక ,సంక్షేమశాఖ కార్యదర్శిగా, శ్రీకేష్ బాలాజీరావును భూసర్వే సెటిల్‌మెంట్లు సంచాలకునిగా, గిరిశ్‌షాను పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీగా, నారపురెడ్డి మౌర్యను తిరుపతి మున్సిపల్ కమీషనర్‌గా, గుంటూరు మున్సిపల్ కమీషనర్‌గా .ఎం.వేణుగోపాల్‌రెడ్డిని మహిళా శిశుసంక్షేమశాఖ సంచాలకునిగా,నిషాంత్‌కుమార్‌ను ఎక్సైజ్‌శాఖ ప్రొహిబిషన్ సంయాలకునిగా,. నిషా సూరజ్ ధనుంజయ్‌ను పల్నాడు జేసీగా, జెసీ కిశోర్‌కుమార్‌ను క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్ మిషన్ ఎండీగా,రామసుందర్‌రెడ్డిని ఆర్‌అండ్‌ఆర్ కమీషనర్‌గా నియమించారు.కీర్తి చేకూరిని ట్రాన్స్‌కో జాయిండీ ఎండీగా, విజయసునీతను వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ సంచాలకునిగా,సంపత్ కుమార్‌ను విశాఖ మున్సిపల్ కమీషనర్‌గా, ధాన్యచంద్రను విజయవాడ మున్సిపల్ కమీషనర్‌గా, కేతన్ గార్డ్‌ను రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్‌గా,అమిలినేని భార్గవతేజను గుంటూరు జిల్లా జేసీగా, హిమన్షు కోహ్లిని తూర్పుగోదావరి జేసీగా, నిశాంతిని కోనసీమ జిల్లా జేసీగా, ఎస్.తేజ్‌భరత్‌ను కడప మున్సిపల్ కమీషనర్‌గా నియమించారు.సెకండరీ హెల్త్ డైరెక్టర్ సిరిని,సీఆర్డీఏ కమీషనర్‌గా రమా సుందర్‌రెడ్డిని,స్కిల్ డెవలప్‌మెంట్ ఎండీ గుమ్మల గణేష్‌కుమార్‌ను,జీవీఎస్ కమీషనర్‌గా సంపత్‌కుమార్‌ను నియమించారు.

# ఏజెన్సీలో వారంరోజులుగా కుండపోత

## గోదావరి-శబరి నదులకు వరదపోటు

### జలదిగ్బంధంలో ముంపు మండలాల రహదారులు

**చింతూరు జూలై 20 ప్రభాతవార్త:** తుఫాను ప్రభావంతో ఏజెన్సీలో గత వారం రోజులుగా వానలు దంచికొడుతున్నాయి.దాంతో గోదావరి-శబరి నదుల్లో వరద పోటెత్తుంది.భారీ వర్షాలతో ఎపి-ఒరిస్సాలను కలిపే జాతీయ రహదారి (యన్.హెచ్) 326పై ఉన్న కల్వర్టు కొట్టుకోనిపోయి ,రోడ్డు కోతకు గురైంది. దాంతో రెండు రాష్ట్రాల మద్య రాకపోకలు నిలిచిపోయాయి.భారీ వర్షాలతో వాగులు,వంకలు ఉప్పొంగి ముంపు మండలాలను కలిపే రహదారులు అన్ని నీటమునిగాయి.దాంతో వందలాది గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.చింతూరు నుండి వి.ఆర్.పురం రహదారిలో చీకటివాగు వరదతో రోడ్డు మునిగిపోయింది.సోకిలేరు ఉగ్రరూపంతో వంతెన మునిగిపోయింది. అత్తకొడళ్ళవాగు ఉదృతికి వరద ఉరకలేస్తుంది.రామవరం కాలువ పొంగి ప్రవహిస్తుంది.అనవరం వాగు భయపెడుతుంది.ఇలా చింతూరు నుండి వి.ఆర్.పురంకు ఉన్న 34 కిలోమీటర్ల మద్యలో ఇన్ని చోట్ల రహదారులు నీట మునిగాయి.దాంతో వందలాది గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.ఇక చింతూరు నుండి ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్. 326 ఇప్పటికే నీట మునిగింది.ఈ రహదారిపై కుయుగూరు వద్ద ఉన్న వంతెన నీట మునిగిపొయింది.2006లో ఈ వంతెన పై నుండి వరదనీరు సుమారు 12అడుగులు పారగా అది 2022కు 20 అడుగులు దాటింది.ఇప్పుడు ఇక్కడో మరో కొత్త వంతెన మంజూరైంది.డిపిఆర్‌లో ఈ పాత సర్వేలను పరిగణలోకి తీసుకున్నారో లేదో తెలియదుకాని.వనోస్తె వరదోస్తాది.వరదొస్తె వంతెన మునుగుతాది అనేలా డిపిఆర్ అంచనావేశారో వేచి చూడాలి.ఇక కుయుగూరు-కల్లేరు మద్య అధికారుల అవగాహన రాహిత్యంతో,గతంలో రహదారి నిర్మించినప్పుడు ఉన్న చిన్న వంతెన(దీనిని సరిహద్దు వంతెన అంటారు) రహదారి నిర్మాణం పేరుతో కల్వర్టును మూసివేశారు.దాంతో కుంభ వృష్టికి వరదనీరు రోడ్డు ప్రక్కనే నిలిచిపోయి తన బలాన్ని కూడగట్టి రోడ్డును ఎత్తిపడేసింది.దాంతో రోడ్డు కోతకు గురై కొట్టుకొని పోయింది.కొత్త రెడ్డు సైతం కొన్ని మీటర్ల పొడువు కొట్టుకొని పోయింది.రెండు రాష్ట్రాల మద్య రాకపోకలు నిలిచిపోయాయి.ఇది తాజా పరిస్దితి కాగా శబరి,గోదావరి ఎగువ ప్రాంతాల్లో సైతం భారీ వర్షాలు దంచికొడుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం సాయంత్రానికి 40అడుగులకు చేరవచ్చని అంచనా,శబరి నది నీటి మట్టం సైతం క్రమ క్రమంగా పెరు గుతుంది.తాజాగా వాతవరణశాఖ ఆదివారం సాయంత్రం వరకు తెలం గాణాలోని ఆసిఫాబాద్,మంచిర్యాల, జగిత్యాల,భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం,మహబూబాబాద్ ,హన్మకొండ జిల్లాలకు ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది.ఇదే విధంగా ఒరిస్సా,ఛత్తీస్‌ఘడ్, మద్యప్రదేశ్ ,మహా రాష్ట్రలకు సైతం భారీ వర్ష సూచన ఉన్నట్టు సూచించారు.వీటి ప్రభావంతో మరింత వరద ఉదృతి పెరిగే పరిస్దితి ఉంది.అధికారులు సైతం కంట్రోల్ రూములు ఏర్పాటుచేసుకోని ఎటువంటి విపత్తు ఎదురైనా ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుడుతున్నారు.ఇది తాజా పరిస్దితి.ప్రస్తుతానికి ముంపు మండలాలకు వరద ముంపు లేకున్నా ఈ వర్షాలు ఇలానే కొనసాగితె మళ్ళీ 2022 పరిస్దితి పునరావృతం అవుతుందేమో అనే భయం మాత్రం ముంపు మండలాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండాచేస్తుంది.

# రేపటి నుంచి అసెంబ్లీ

>> ఆర్దిక, శాంతి భద్రతలు,రెవెన్యూ అంశాలకకు సంబంధించిన వైట్ పేపర్స్ ఉన్నాయి.వీటిని అసెంబ్లీలో ప్రతి పక్షాల ఎదుటనే చర్చించాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు ఆ దిశలో మొగ్గ చూపారు.కాబట్టి మూడు శ్వేత పత్రాలు అసెంబ్లీలో ప్రవేశపెడతారు.ఆ దిశలో తీర్మానం చేస్తారు.ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు, శాంతి భద్రతలపై పరిస్దితిపై చర్చిస్తారు.శాసనసభకు 11మంది వైకాంగ్రెస్‌పార్టీ సభ్యులు హాజరయ్యే అవకాశం ఉంది.ఆ పార్టీ శాసనసభలో ప్రతిపక్ష హోదాను ఈ సభలో అడిగే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ అంశంపై ఆ పార్టీ నాయకుడు వైఎస్ జగన్ స్పీకరు అచ్చెన్ననాయుడికి లేఖ రాసారు.ఈ అంశంపై నిర్ణయం జరగలేదు.అయితే శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ ఇప్పటికే వైకాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా రాదని స్పష్టం చేసారు.వైకాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడరు షిప్పుకే పరిమితం కావాల్సి ఉందని తెలిపారు.ఇక ఈ నెల 22వ తేది ఉదయం 10గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి.శాసనసభలో టీడీపీ,జనసేన,బిజెపి కూటమికి 164 స్దానాలు, వైకాంగ్రెస్‌పార్టీకి 11 స్దానాలు ఉన్నాయి.

# విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి గొట్టిపాటి

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలు,వరదల ప్రభావం ఉన్న జిల్లాల్లో విద్యుత్తు శాఖాధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఏపీ ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు.ఆయన తన కార్యాలయం నుంచి ఏపీఈపీడీసీఎల్ అధికారులతో శనివారం వరదలు,భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్తు సరఫరా పరిస్దితులపై ఏపీఈపీడీసీఎల్ అధికారులతో వర్చువల్‌గా సమీక్షను నిర్వహించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్ష ప్రభావిత జిల్లాల అధికారులతో మంత్రి గొట్టిపాటి ప్రత్యేకంగా మాట్లాడి పరిస్దితులను తెలుసుకున్నారు.విద్యుత్తు సరఫరా, ఇతర సమస్యల పరిష్కారానికి సమాయత్తం కావాలని సూచించారు. విద్యుత్తు స్తంభాలు,వృక్షాలు నేలకోరిగిన చోట వెంటనే సహయకచర్యలు ఉండాలన్నారు.

# అట్టడుగు వ్యక్తి జీవితాన్ని మార్చేట్లుగా ప్రభుత్వ విజన్: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికం లేని సమాజం,జనాభా సమతుల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.అన్ని రంగాల్లో కృతిమమేధ(ఎఐ)నిను అనుసంధాం చేసామన్నారు.రాష్ట్రంలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నామన్నారు.వ్యవసాయరంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొస్తామన్నారు, అట్టడగు స్దాయి వ్యక్తి జీవితాన్ని మార్చే విధంగా ప్రభుత్వ దార్శినిక ఉండాలన్నారు.మంచి విజన్ ఉండటంతో పాటు ప్రణాళికయుతంగా కార్యచరణ ఉండాలన్నారు.వృద్ధి రేటును 15శాతం సాధించడం తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు గ్రోత్‌రేటు సాధిస్తే తలసరి ఆదాయం పెరుగుతుంది,పేదల జీవనం మెరుగవుతుందన్నారు.సంపద సృష్టి పాలసీ 2047 విజన్ డాక్యుమెంట్ ఉండాలన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్-2947 కోసం విజన్ డాక్యుమెంటర రూపకల్పనను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.ఈ క్రమంలో సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమ్మాణ్యం.సంస్ధ ప్రతినిధు లు కలిసారు.ఈ విషయాన్ని ఆయన ఎక్స్(పూర్వపు ట్విటరు)వేదిక వెల్లడించారు. వికసిత భారత్-2027 ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లుగానే వికసిత ఆంధ్రప్రదేశ్-2047కు విజన్ డాక్యుమెంట్ తయారు చేయడంపై నీతి ఆయోగ్ బృందంతో చంద్రబాబు చర్చించారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చేట్టాల్సిన కార్యక్రమాలు,ప్రాజెక్టులపై సమావేశంలో ప్రస్తావించారు.రాష్ట్ర స్దాయి నుంచి మండల,కుటుంబస్దాయిల వరకు అభివృద్ధి స్పష్టంగా ఉండాలన్నారు.కీలక ఆదాయ వనరులు వ్యవసాయం,ఉద్యానం, విద్యుత్తురంగాల్లో భవిష్యత్తులో అనుహ్యం మార్పులుండాలన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు తన గత అనుభవాలు, నిర్ణయాలు,వాటి ఫలితాలు, భవిష్యత్తు ఆలోచనలను నీతి ఆయోగ్‌తో పంచుకున్నారు.దేశాభివృద్దిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికతో ఏపీ పనిచేస్తోందని అన్నారు.

సంపద సృష్టికి దోహదపడే పాలసీలను వినియోగించుకోవాలన్నారు.మానవ వనరుల సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఐఐటి, ఐఐఎం,ఐఎస్‌బీ వంటి సంస్దలు,మేధావులు, ఇతర నిపుణులతో చర్చించి డాక్యుమెంట్ రూపొందించాలన్నారు, దేశంలో ఒక శక్తివంతమైన రాష్ట్రంగా ఏపీ ఎదగాలన్నారు.

ఈ సమా వేశంలో మంత్రులు నారా లోకేష్,పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-07-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి మ.3.47
ఉత్తరాషాఢ రా.12.13
వర్జ్యం ఉ.9.16-10.46, 2) రా.3.55-5.24
దు.సా.5.04-5.56
శుభసమయం : ఉ.6.00-7.00
సా.6.50-7.40
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త విషయాలు తెలుస్తాయి. మీలోని ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి.

**వృషభం :** నూతన వ్యక్తుల పరిచయాలు పెరుగుతాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మిథునం:** పనులు నిదానంగా సాగుతాయి. గృహనిర్మాణ ఆలోచనలు కలిసిరావు.

**కర్కాటకం :** పనుల్లో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

**సింహం:** పనుల్లో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** నూతన ఉద్యోగ ప్రాప్తి కలుగుతుంది. సంఘంలో గౌరవం పొందుతారు.

**వృశ్చికం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** చేపట్టిన పనులు ముందుకు సాగవు. ఇంటి బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**మకరం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. విద్య, ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**కుంభం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మీనం:** శ్రమకు తగిన ఫలితం. పనులు సాఫీగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కేంద్రం నుంచి పోలవరం నిధులు తెండి

>> అడుగులు ముందుకు వేస్తున్నాం,ఈ రెండు బృహత్తర పథకాలను మనం అన్ని అడ్డంకులను తొలిగించుకుని పూర్తి చేసుకోవాలన్నారు. అమరావతి, పోలవరం,జలజీవన్ మిషన్ వంటి పథకాలకు మనం కేంద్రం నుంచి నిధులు రాబట్టాలి. విభజన చట్టంలోని హామీలు అమలయ్యేవిధంగా చూడాలన్నారు.విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10లో ఉన్న ఆస్తుల పంపకాన్ని పూర్తి చేయాలి, ఇప్పటికే ఈ విషయం గురించి తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు చేపట్టామన్నారు. పెట్రోలియం విశ్వవిద్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో తప్పుడు ప్రచారాలకు చెక్‌పెట్టాలన్నారు. రాజధానితో పాటు వెనుక బడిన జిలల్లాకు నిధులు తీసుకుని రావాలన్నారు.విశాఖ రైల్వే జోన్‌కు అవసరమైన భూకేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.నేషనల్ హైవేస్‌పైనా అమరావతి- అనంతపురం,రాజధాని ఔటర్‌రింగ్ రోడ్డు ప్రాజె క్టులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇందుకు ఎంపీలంతా తమ వంతు కృషిగా కేంద్ర సహకారం మనకు అందే విధంగా కృషి చేయాలన్నారు. కొత్తవలసలోనే గిరిజన విశ్వవిద్యాల యం ఏర్పాటవుతుందన్నారు.క్రిమినల్ రాజకీయా లను సహించమని ప్రజలకు మాట ఇచ్చామన్నారు. నేరాలు చేసిన వారిని తప్పించేందుకు మనం లేం,వ్యక్తిగత అంశాలకు రాజకీయాలను ఆపాదించడం సరికాదు, జగన్‌ది నకిలీ రాజకీయం. పోలీసులు లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడన వసరం లేదు.ఢిల్లీలో జగన్ ధర్నా చేస్తే మన కెంటీ,ఇందువలన ఎవ్వరికి ఇబ్బందిలేదు.మీరు జగన్ గురించి,అతని పార్టీ గురించి ఆలోచించాల్సిన పనేలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.జగన్ గురించి ఒక్క క్షణం కుడా ఆలోచించకండి,ఆ సమయాన్ని రాష్ట్రాభివృద్ది కోసం వెచ్చించాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానిం చారు. ఇందుకు ఒక మంత్రి సీఎం చంద్రబాబును సమర్దిస్తూ మాట్లాడారంటున్నారు. మళ్ళీ చెబుతున్నా, మహిళలపై అఘాయిత్యాల విష యంలో తీసుకునే చర్యలు చూసి,.నేరం చేయా లంటేనే భయపడాలన్నారు.మరో విషయం స్పష్టంగా చెబుతున్నా,


టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చంద్రబాబు, వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు

చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి కఠిన చర్యలు తప్పవు. రాష్ట్ర ఆర్దిక పరిస్దితిని కేంద్రానికి వివరించండి.వీలైనంత వరకు మనకు రావాల్సిన నిధులను తీసుకుని రండి.ప్రతి అంశాన్ని మన ఎంపీలే కాకుండా రాష్ట్రంలో మన కూటమి పక్ష సభ్యులతో సమన్వయ పర్చుకుంటూ ముందుకు వెళ్ళాలని సీఎం చంద్రబాబు సూచిం చారు. ఎంపీలు కేశినేని శివనాథ్,లావు కృష్ణదేవరా యలు తదితరులు వైకాంగ్రెస్ పార్టీ హయంలో టీడీపీ కార్యకర్తలపై దారుణమైన దాడులు జరిగాయని,వాటిని ఢిల్లీ తాము వివరి స్తామని ముఖ్యమంత్రికి తెలిపారు.జగన్ ఎటువంటి కుట్రపూరిత వైఖరిని ప్రదర్శించినా,అతని వాస్తవ రూపాన్ని ఢిల్లీ పెద్దలకు వివరిస్తామని తెలిపారు.పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సీఎం చంద్ర బాబుతో పాటు టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరా యలు,ఏపీ టీడీపీ అధ్య క్షుడు పల్లా రాజేశ్వరరావు వేదికపై ఉన్నారు.మరో వైపు జనసేన అధినేత,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తమ పార్టీకి చెందిన ఎంపీలకు పార్లమెంటులో రాష్ట్రాభివృద్ది దిశలోనే వాణి విన్పించాలని సూచించారంటున్నారు. కూటమి సభ్యులతో సమన్వయంగా ఉంటూ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఇతర ప్రాజెక్టుల విషయంలో కేంద్రంతో సంప్రదిం పులు జరపాలని సూచించినట్లు సమాచారం,


THE GOVERNMENT OF BODOLAND
Results of 20/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 881890
2nd Prize Rs.7000/- 77859
3rd Prize Rs.3500/-
26635 37377 54393 59110 60761
67296 71605 82497 84990 99796
4th Prize Rs.200/-
1379 3001 4766 5066 5120
6043 6208 7856 7909 8803
5th Prize Rs.100/-
0311 1766 2133 2693 3240
4441 6627 7096 7523 8220
6th Prize Rs.50/-
0003 1608 2678 4492 6955 8477
0146 1686 2732 4519 6972 8508
0548 1714 2900 4765 7072 8518
0681 1724 2903 4966 7094 8539
0905 1886 3118 5138 7175 9020
0922 1912 3147 5419 7320 9183
0931 1961 3173 5685 7341 9241
0982 2030 3261 5835 7482 9262
1055 2140 3478 6074 7520 9421
1114 2166 3661 6111 7647 9457
1218 2343 3836 6127 7793 9495
1298 2346 3962 6203 7819 9573
1471 2424 4144 6278 7967 9625
1477 2432 4251 6543 8016 9815
1498 2440 4420 6742 8166 9937
1528 2578 4426 6793 8176
1551 2610 4480 6884 8203

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 540551
2nd Prize Rs.7000/- 37735
3rd Prize Rs.3500/-
16064 17830 23312 40930 45582
51834 52861 62687 90538 93443
4th Prize Rs.200/-
2699 3253 3410 4259 5500
5803 6614 8199 9380 9833
5th Prize Rs.100/-
0523 0955 1906 2891 3621
5010 7109 7317 7995 9624
6th Prize Rs.50/-
0026 1762 3399 5204 7341 8790
0058 1806 3552 5410 7362 8849
0078 1822 3659 5432 7605 8910
0336 1872 4037 5489 7805 8915
0448 1882 4049 5532 7814 9032
0456 1923 4150 5537 7958 9124
0503 2081 4330 5709 7977 9158
0509 2370 4421 5713 7985 9201
0694 2710 4735 5868 8003 9363
0744 2785 4765 5875 8028 9426
1008 2881 4839 6121 8198 9461
1296 2917 4888 6182 8214 9597
1436 3023 4940 6224 8312 9621
1466 3074 5003 6643 8366 9749
1520 3127 5124 6661 8416 9848
1558 3272 5159 6726 8548
1660 3382 5198 6992 8660

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 527333
2nd Prize Rs.7000/- 80419
3rd Prize Rs.3500/-
08366 15246 15693 17078 32427
40593 48419 48533 51742 60885
4th Prize Rs.200/-
0305 1120 1294 1326 2672
3926 4374 6744 8628 9899
5th Prize Rs.100/-
0220 0800 1880 2648 2986
4136 4232 6870 7635 8323
6th Prize Rs.50/-
0008 1914 3348 4898 6595 7891
0062 2072 3409 5098 6600 7977
0120 2123 3468 5125 6768 8202
0227 2279 3725 5153 6783 8263
0550 2347 3776 5291 6852 8356
0559 2458 3843 5397 6866 8364
0784 2520 3895 5515 7066 8546
0883 2601 3960 5811 7134 8698
1034 2775 4075 5953 7229 8841
1171 2867 4169 6109 7348 9303
1246 2891 4210 6123 7377 9413
1263 2914 4213 6221 7451 9581
1497 2927 4294 6326 7553 9661
1553 3070 4398 6346 7566 9766
1843 3107 4496 6391 7571 9780
1863 3203 4544 6421 7655
1887 3344 4778 6555 7773

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 442125
2nd Prize Rs.7000/- 31443
3rd Prize Rs.3500/-
07933 14573 16323 39744 48095
53457 55065 60997 98020 98428
4th Prize Rs.200/-
1132 1724 2795 2941 3425
4021 5017 5136 5362 9814
5th Prize Rs.100/-
1344 3080 6092 6727 7060
7864 7951 8167 9083 9502
6th Prize Rs.50/-
0231 2233 3838 5413 6838 8199
0243 2334 3869 5549 6869 8394
0333 2735 4007 5735 6938 8463
0470 2763 4216 5786 7005 8560
0541 2875 4217 5848 7079 8604
0973 2897 4350 5861 7240 8683
1265 2988 4426 5909 7247 8808
1434 2992 4478 6113 7268 8850
1679 3153 4528 6145 7364 8912
1704 3168 4537 6173 7474 8961
1708 3175 4538 6260 7678 8966
1919 3213 4649 6261 7813 9226
1939 3249 4672 6297 7935 9521
1977 3354 4948 6506 7937 9951
2081 3524 5188 6595 7946 9961
2089 3616 5195 6775 8034
2187 3703 5200 6785 8197

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 397841
2nd Prize Rs.7000/- 56221
3rd Prize Rs.3500/-
06346 10231 12752 21485 64187
69866 76341 77314 84592 86754
4th Prize Rs.200/-
0839 1522 1926 2191 2905
5235 7740 8163 8846 8936
5th Prize Rs.100/-
1574 2321 5817 6411 7129
7209 7376 8026 9602 9679
6th Prize Rs.50/-
0056 1865 3030 4607 6824 8837
0185 1882 3107 4759 7056 8882
0276 1905 3161 4805 7188 8895
0299 1919 3182 4831 7189 9039
0378 1947 3254 5132 7225 9041
0382 2040 3296 5310 7367 9103
0437 2049 3316 5343 7408 9206
0565 2207 3369 5385 7433 9243
0641 2391 3395 5476 7772 9416
0701 2460 3454 5515 7794 9531
0780 2520 3643 5593 7891 9610
0820 2565 3657 5698 8063 9667
1506 2599 3668 5907 8080 9678
1583 2613 3709 6160 8172 9752
1710 2625 3752 6181 8470 9897
1748 2760 3925 6594 8475
1840 2784 3946 6653 8701

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 144494
2nd Prize Rs.7000/- 64559
3rd Prize Rs.3500/-
09708 13522 16626 52983 57403
73683 88751 89255 93293 96089
4th Prize Rs.200/-
0857 2194 2302 2460 4248
4770 4867 6172 7781 8618
5th Prize Rs.100/-
0214 1495 1757 2103 2330
5530 8573 8814 9729 9939
6th Prize Rs.50/-
0096 1909 3351 4834 6203 8137
0422 1957 3401 4880 6285 8188
0460 2012 3414 5016 6598 8322
0575 2242 3501 5137 6641 8698
0581 2348 3558 5209 6732 8725
0607 2514 3684 5264 6757 8763
0652 2636 3695 5266 7106 8846
0705 2662 3765 5373 7108 8908
0906 2798 3857 5563 7152 9319
1049 2913 4256 5565 7329 9444
1051 2925 4348 5693 7340 9446
1077 2987 4452 5723 7364 9674
1140 2999 4628 5782 7446 9721
1409 3028 4680 5833 7657 9754
1541 3162 4691 6030 7878 9901
1651 3211 4737 6033 7904
1906 3320 4759 6192 7960

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 423543
2nd Prize Rs.7000/- 52672
3rd Prize Rs.3500/-
01205 13923 35832 38218 54987
64305 67128 71031 89699 92562
4th Prize Rs.200/-
3510 4389 5062 5482 6023
6328 7353 8427 8437 8751
5th Prize Rs.100/-
0105 0626 0856 1867 1978
2256 2683 4063 4507 7431
6th Prize Rs.50/-
0049 1712 4098 5795 7280 8670
0219 1850 4169 5835 7515 8787
0291 2537 4197 5884 7643 8880
0491 2582 4334 6037 7667 9027
0702 2698 4372 6044 7696 9137
0749 2967 4404 6179 7697 9186
1101 3122 4553 6278 7891 9190
1197 3170 4598 6286 7895 9222
1254 3382 4628 6407 8047 9268
1301 3397 4886 6444 8053 9384
1419 3403 5017 6642 8076 9430
1437 3505 5020 6648 8112 9514
1475 3700 5021 6669 8287 9676
1508 3739 5344 6780 8318 9723
1588 3869 5521 6834 8445 9749
1615 4045 5525 7075 8446
1702 4082 5567 7190 8546

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 147541
2nd Prize Rs.7000/- 72276
3rd Prize Rs.3500/-
17707 21535 31518 31715 37038
37653 42377 80293 86286 98554
4th Prize Rs.200/-
0177 0220 1269 1532 3544
4021 4539 6148 6442 8624
5th Prize Rs.100/-
0464 1688 2374 3262 4371
5582 7252 8443 8563 9671
6th Prize Rs.50/-
0068 1869 3321 4720 6925 8170
0310 1980 3325 4832 7163 8264
0532 1992 3330 4922 7259 8275
0795 2030 3352 4966 7269 8936
0819 2033 3600 5256 7385 9014
0902 2081 3620 5289 7471 9102
1119 2256 3711 5592 7489 9105
1172 2290 3883 5656 7495 9107
1199 2376 3994 5705 7584 9289
1237 2538 4110 5755 7765 9472
1501 2563 4156 6018 7768 9521
1539 2757 4190 6049 7962 9689
1604 2853 4199 6076 8023 9787
1617 2882 4239 6170 8044 9825
1728 3080 4254 6365 8048 9899
1852 3083 4515 6398 8135
1855 3227 4667 6426 8159

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 546447
2nd Prize Rs.7000/- 68766
3rd Prize Rs.3500/-
13897 24808 35494 46819 57322
68100 79152 79477 81494 92231
4th Prize Rs.200/-
1079 1479 1956 3409 4727
5225 7146 7159 9664 9876
5th Prize Rs.100/-
0202 1041 1534 2216 2342
3556 3570 3690 5376 7308
6th Prize Rs.50/-
0094 1610 3567 5698 6746 8710
0132 1615 3850 5829 7000 8767
0150 1672 4045 5830 7119 8844
0211 1761 4312 5847 7160 8853
0224 1826 4313 5862 7217 8911
0306 2170 4320 5878 7384 8925
0432 2603 4348 5912 7492 9046
0531 2969 4413 5946 7551 9208
0562 3121 4508 6100 7647 9279
0719 3151 4796 6105 8218 9281
0777 3206 5061 6134 8284 9558
1241 3209 5103 6268 8304 9785
1324 3224 5348 6456 8369 9961
1375 3277 5387 6506 8411 9964
1419 3280 5498 6536 8415 9967
1514 3511 5596 6595 8469
1531 3534 5610 6731 8580

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 745411
2nd Prize Rs.7000/- 23991
3rd Prize Rs.3500/-
12571 23429 34351 34921 45922
56420 67736 78336 89224 91914
4th Prize Rs.200/-
0053 1600 1641 2254 2363
2374 3828 7449 8248 9012
5th Prize Rs.100/-
0976 2356 3985 4277 4282
4677 5776 6988 7485 7834
6th Prize Rs.50/-
0148 2834 4476 5744 7229 8830
0275 2900 4620 5798 7261 8837
0698 3036 4670 6009 7269 8849
0774 3142 4682 6176 7314 8928
0988 3201 4796 6263 7594 8949
1061 3474 4818 6337 7662 9000
1548 3620 4893 6400 7778 9020
1559 3674 5099 6528 7824 9152
1621 3740 5130 6752 7826 9258
1670 3947 5250 6823 7963 9365
1687 4013 5262 6843 8077 9509
1714 4062 5318 7009 8623 9605
1724 4080 5390 7074 8668 9664
2049 4156 5420 7098 8697 9748
2563 4171 5504 7171 8710 9950
2629 4267 5530 7190 8788
2734 4398 5666 7208 8819

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:20/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 917153
2nd Prize Rs.1000000/- 465725
3rd Prize Rs.7000/- 15126
4th Prize Rs.3500/-
13499 15254 22443 27717 44701
51408 66601 72999 80420 86649
5th Prize Rs.200/-
0140 0628 0983 1420 5287
6695 6891 7538 7984 9299
6th Prize Rs.100/-
0589 1398 2692 3075 3115
4809 4860 5394 9203 9953
7th Prize Rs.50/-
043 162 294 350 465
539 618 750 803 904
8st Prize Rs.100000/- 917153
9st Prize Rs. 50000/- 17153
10st Prize Rs. 30000/- 7153
11st Prize Rs. 1000/- 153
12st Prize Rs. 100/- 53
13st Prize Rs. 10/- 3

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 741234
2nd Prize Rs.1000000/- 176520
3rd Prize Rs.7000/- 26317
4th Prize Rs.3500/-
06815 21529 42325 47577 53483
62996 71157 75784 76276 98412
5th Prize Rs.200/-
1170 1564 1782 2876 5587
5748 6715 8080 9183 9360
6th Prize Rs.100/-
0560 3788 3799 4696 5201
5205 5921 7763 9392 9449
7th Prize Rs.50/-
011 103 251 312 425
555 621 711 820 914
8st Prize Rs.100000/- 741234
9st Prize Rs. 50000/- 41234
10st Prize Rs. 30000/- 1234
11st Prize Rs. 1000/- 234
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

21-7Pg3exHMNWJQE.qxd:21-7Pg3exHMNWJQE.qxd 1/1/02 5:51 AM Page 1





# క్షేత్రస్థాయిలో లోపాలను గుర్తించా

- భక్తుల సమస్యల మానిటరింగ్‌కు వ్యవస్థ అవసరం
- మెరుగైన సౌకర్యాల కల్పనలో రాజీపడను
- ఆన్‌లైన్ టిక్కెట్ల జారీలో లోపాలు సరిదిద్దుతా
- నెలరోజుల పాలనపై టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరు మల, జులై 20 ప్రభాత వార్త ప్రతి నిధి:** ఐఏ ఎస్ అధికారిగా ప్రభుత్వశాఖల్లో పనిచేయడం ఒక ఎత్తయితే....ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ....నిత్యం లక్షలాదిమంది భక్తుల భక్తివిశ్వాసాలు....మనోభిప్రాయాలతో కూడుకున్న తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో భక్తుల్లో భగవంతుడిని చూసేలా పనిచేయడం మరో ఎత్తని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. నెలరోజుల పాలనలో తిరుమలలో సామాన్యభక్తులకు అందుతున్న సౌకర్యాలు, సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించానని, భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ,నాణ్యతా ప్రమాణాలతో అన్నప్రసాదాలు, స్వామివారికి నైవేద్యప్రసాదాలు తయారీలో రాజీలేని ధోరణితో పనిచేస్తున్నానని వెల్లడించారు. సామాన్యభక్తులు వెలుపల క్యూలైన్లలో నిరీక్షించే సమయంలో కనీసం తాగునీరు, పాలు, అన్నప్రసాదాలు కూడా అందని పరిస్థితి నుండి నిరంతరాయంగా భక్తులకు అందించేలా చూడటం తనకు ఆత్మతృప్తికలిగించిందన్నారు. పారిశుధ్యంపై ప్రధానంగా దృష్టి సారించానని, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు, వెలుపల క్యూలైన్లలో పారిశుధ్యం మెరుగుపడేలా పర్యవేక్షణ జరిగిందన్నారు. ప్రభుత్వ ఉన్నతవిద్య ప్రిన్సిపల్ కార్యదర్శి నుండి జూన్ 16వతేదీ టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు తననెలరోజుల పాలనపై, భక్తులకు సౌకర్యాల మెరుగుపరచడంపై శనివారం గోకులం విశ్రాంతి భవనంలోని కార్యాలయంలో మీడియాప్రతినిధులతో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. ఆయన పనితీరుపై అభిప్రాయాలతో బాటు మీడియానుండి సూచనలు తీసుకున్నారు.ఇఒగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజే ఆలయం వెలుపల క్యూలైన్లు తనిఖీచేసి, సామాన్యభక్తులకు అందుతున్న సౌకర్యాలు, సేవలపై ఆరా తీయడంతో లోపాలు గుర్తించానన్నారు. అంతేగాక అన్నప్రసాద భవనంలో అన్నప్రసాదాల నాణ్యత, దేవునికి సమర్పించే నైవేద్య ప్రసాదాల తయారీలో మరింత నాణ్యత తీసుకు రావడం జరిగిందన్నారు. భక్తులు ఎంతో ఇష్టంతో తీసుకెళ్ళే లడ్డూప్రసాదాల తయారీలో నెయ్యి నాణ్యత, ముడిసరుకులు నాణ్యతగా ఉండటం వాడుతున్నామన్నారు. తిరుమల పవిత్ర తను కాపాడటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రక్షాళన చేపట్టానన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో రాజీలేని పనితీరు సాగిస్తున్నానని, దళారులను గుర్తించి సాగనంపడంలో పోలీసులు, విజిలెన్స్ పనితీరు మెరుగుపరిచానని ఆత్మతృప్తి వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో టిక్కెట్ల జారీ వ్యవస్థలో కూడా లోపాలను గుర్తించానని, త్వరలోనే ఈ వ్యవస్థలో కూడా పారదర్శకత ఉండేలా మార్పులుచేస్తానని ఉద్ఘాటించారు. తిరుమలలో భక్తుల సమస్యలు మానిటరింగ్ చేసేందుకు ఇప్పటివరకు ఓ వ్యవస్థ లేదని, దాన్ని నూతనంగా ఏర్పాటుకు కసరత్తుచేస్తున్నానన్నారు. నిపుణుల సూచనలతో అన్నప్రసాదాల తయారీ నాణ్యతను పెంపొందించామన్నారు. ప్రతి ఏటా దాదాపు 500కోట్ల రూపాయలు విలువైన ముడిసరుకులు లడ్డూతయారీకోసం కొనుగోలుచేస్తున్నట్లు ఇఒ తెలిపారు. ఈ నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఆహారపర్యవేక్షణ నిపుణులతో ల్యాబ్‌ను ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. తిరుమలలో భక్తుల సౌలభ్యంకోసం నడుస్తున్న హోటళ్ళు, జనతాక్యాంటీన్లు లీజుకు ఇచ్చే విధానంలో మార్పులు తీసుకువస్తామని, జనతా,పెద్ద క్యాంటీన్లు టెండర్‌విధానంలో నూతన విధానం అమలుచేస్తామన్నారు. టిటిడి ఐటి వ్యవస్థలో లోపాలు ఉన్నాయని, అర్హత లేని వ్యక్తిని ఐటి జిఎంగా నియమించారని అసహనం వ్యక్తం చేశారు. లక్కీడిప్‌ద్వారా పదేపదే టిక్కెట్లు పొందే భక్తులను గుర్తించామని, అలాంటి వారిపై ఇక చర్యలు తీసుకుంటామన్నారు. ఐటి వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తానని అన్నారు. సామాన్యభక్తులకు మరింత సౌకర్యవంతంగా దర్శనం, వసతి, అన్నప్రసాదాలు అందించేందుకు చర్యలు చేపట్టానని ఇఒ శ్యామలరావు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం నారాయణగిరి ఉద్యానవనం క్యూలైన్లలో ఆరువేలమంది భక్తులు వేచివుండేలా నూతన షెడ్లు ఏర్పాటుచేసినట్లు ఇఒ చెప్పారు. నాణ్యతా ప్రమాణాల ప్రకారం నెయ్యి, ముడిసరుకులు కొనుగోలుచేయాలని మార్కెటింగ్ విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చానన్నారు. రానున్న రోజుల్లో తిరుమలలో మరిన్ని మార్పులు దిశగా అడుగులేస్తానని, సామాన్యభక్తులకు సంతోషకర దర్శనమ్ కల్పించేందుకు అందరి సహకారం అవసరమని ఇఒ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

### భగవన్నామస్మరణతోనే ముక్తి

- అద్మార్‌మఠం పీఠాధిపతి విశ్వప్రియతీర్థస్వామి



**తిరుమల,జులై 20ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు భగవంతుని నామస్మరణతోనే మోక్షం లభిస్తుందని ఉడిపి అద్మార్‌మఠం పీఠాధిపతి విశ్వప్రియతీర్థస్వామి తెలిపారు. చాతుర్మాసదీక్షలో భాగంగా శనివారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న విశ్వప్రియతీర్థస్వామికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు. విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### టిటిడిలో పనితీరు మెరుగుతో ప్రతి భక్తునిలో సంతోషం చూస్తున్నా

-ప్రజలకు మరింత సేవచేసే భాగ్యం కల్పించాలని వేడుకున్నా:హోంమంత్రి అనిత



**తిరుమల,జులై 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న ప్రతి భక్తుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుని సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఇప్పటికే తనకు పలువురు భక్తులు సౌకర్యాల మెరుగుపై ఆనందం చెందారని రాష్ట్రహోమ్‌శాఖామంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. భక్తులకు అన్నప్రసాదాలు, లడ్డూప్రసాదం నాణ్యత ఎంతో పెంపొందిందని, దర్శనమ్ కూడా సంతోషంగా చేసుకునేలా చూస్తున్నారని భక్తులు తనతో అనుభూతి పంచుకున్నారన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమిప్రభుత్వం నెలరోజుల పాలనలో తిరుమలలో పూర్తిప్రక్షాళన చేయడం సంతోషంగా ఉందన్నారు.

ఈ ప్రభుత్వం ప్రజలకు మరిన్ని మంచి పనులు చేసే శక్తిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. శనివారం ఉదయం ఆమె హోమ్ మంత్రి హోదాలో రెండవసారి కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకుని వేంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల పలువురు భక్తులు ఆమెతో సౌకర్యాలపై సంతోషం వ్యక్తం చేశారు.

### స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి :ప్రముఖులు





**తిరుమల,జులై 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు.

శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధ, ఎంఎల్‌సి కల్యాణి, తెలంగాణా ఎమ్మెల్సీ రగోతం రెడ్డి, సినీనటుడు శ్రీకాంత్ కుటుంబంతో కలసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సిఎం కార్యాలయంలో నలుగురు అధికారులకు శాఖల కేటాయింపు

**విజయవాడ.జులై20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యాలయంలోని నలుగురు అధికారులకు శాఖలను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య కార్యదర్శి రవిచంద్ర ముద్దాడకు కార్యాలయం సాధారణ పరిపాలన శాఖ,హోం,ఆర్థిక,ఎక్సైజ్,రెవెన్యూ,దేవాదాయ శాఖలు కేటాయించారు,కార్యదర్శి ఏవీ రాజమౌళికి జలవనరులు, విద్యుత్తు,గనులు, వ్యవసాయం,సీఎంఆర్ఎఫ్,ఫిర్యాదులు తదితర శాఖలు కేటాయించారు.వీరి ఆయా శాఖలను పర్యవేక్షిస్తారు, ప్రద్యుమ్నకు రవాణా,పురపాలక, పంచాయతీరాజ్, ఆర్టీజీఎస్,అటవీ,పౌరసరఫరా శాఖలు కేటాయించారు.కార్తికేయ మిశ్రాకు ఆర్థిక, ఐటీ,ఎన్ఆర్ఐ వ్యవహారాలు,సమాచార పౌరసంబంధాలు, పరిశ్రమలు,సీఎం ఢిల్లీ, విదేశీ పర్యటలన సమన్వయం విభాగాలు చూడనున్నారు. ఈ నలుగురు అధికారులు కేటాయించిన శాఖలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు.

## పేదలకు మేలు చేయడమే లక్ష్యం

-కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్



శనివారం గుంటూరులో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

**అమరావతి, జులై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫిర్యాదుల బాక్సులు ఉండాలని, బాక్సులు ఓపెన్ కంట్రోల్ యాక్సెస్ కలెక్టర్ చేతిలో ఉండాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆర్అండ్‌బి, రైల్వే, జిజిహెచ్ అధికారులతో శనివారం కేంద్ర మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గుంటూరు కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో డాక్టర్ పెమ్మసాని మాట్లాడారు. చాలా ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఆర్ఓబి, ఆర్‌యుబి ప్రతిపాదనలతో పాటు, పలు రైల్వేగేట్ల సమస్యలపై పెమ్మసాని సమీక్షించారు. కార్యక్రమంలో భాగంగా ఇతర విభాగాల అంశాలపై చర్చిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సగంలో ఆగిన భవన నిర్మాణం ఖర్చుల లెక్కలపైన అసహనం వ్యక్తం చేశారు. భవన నిర్మాణానికి ఎపి నిధులతోపాటు సేవా ట్రస్టు అందించిన యావత్ నిధులోన్ల ఖర్చుల లెక్కలు చూపాల్సిందేనని మంత్రి పెమ్మసాని స్పష్టం చేశారు. అలాగే ఆసుపత్రిలో వైద్యులు ఏఏ సమయాల్లో విధులకు హాజరవుతున్నారని అంశంపై పారదర్శకతతో వ్యవహరించాలని వివరించారు. అలాగే ప్రభుత్వాసుపత్రుల్లో వలంటీర్‌గా పనిచేస్తామని ముందుకొచ్చే వైద్యుల సేవలను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే ఆర్‌యుబి, ఆర్వోబి ప్రతిపాదనల్లో భాగంగా ఇంకా ముందుకు సాగని మూడు అంశాలపై త్వరితగతిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు వివరించారు. నగరంలో ఇబ్బందికరంగా ఉన్న పలు ప్రధాన రహదారుల పునర్నిర్మాణాలకు, ప్యాచ్ వర్క్‌లకు సంబంధించిన అంశాలపై ఆర్అండ్‌బి అధికారులతోనూ పెమ్మసాని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మొహమ్మద్ నశీర్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్ కలెక్టర్ నాగలక్ష్మితోపాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని పండుగలా మారుస్తాం

- గతపాలకుల నిర్లక్ష్యంతోనే జిల్లాలో మురుగు సమస్య
- సాగునీటి రంగ సమస్యలపై కలెక్టర్‌తో మాట్లాడిన మంత్రి కొల్లు రవీంద్ర



**అమరావతి, జులై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎడెతెరపి లేని వర్షాల కారణంగా తలెత్తిన వరదలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. ఈమేరకు జిల్లా కలెక్టర్, వైద్యాధికారులు, మునిసిపల్ సిబ్బందితో శనివారం ఫోన్‌లో మాట్లాడారు.గత పాలకుల నిర్లక్ష్యం, చేతకానితనం కారణంగానే ప్రస్తుతం జిల్లాలో వర్షాల కారణంగా ముంపు తలెత్తిందని అన్నారు. వర్షాలకు నీరు పారే అవకాశాలు లేకుండా పోయాయని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో ఏ రోజు కూడా ప్రజల సమస్యలపై దృష్టి సారించకుండా దోచుకున్నారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. గట్టు బలోపేతం చేయాలని, కాలువల్లో తూడు తొలగించాలని అన్నారు. ఎంత వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. గత రెండు రోజుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 21.4 మి.మీ వర్షపాతం నమోదైందని తెలిపారు. మరో రెండు రోజులపాటు వర్షాలుకురిసే అవకాశం ఉందని అన్నారు. ఇదే సమయంలో సాగుకు రైతులు సిద్ధమయ్యారని తెలిపారు. వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రకాశం బ్యారేజ్‌కి ఇన్‌ఫ్లో పెరిగిందని, గేట్లు తెరిచిన తర్వాత దిగువ ప్రాం తాల్లో ఇబ్బం దు లు రా కుండా ప్ర జలను అప్రమత్తం చేయాలని సూచించారు. అదే సమయంలో వర్షాల కారణంగా వ్యాధులు ప్ర బ లే ప్రమాదం ఉందని, అధికారులు తగు ఏర్పాటు చేయాలని మంత్రి కొల్లు రవీంద్రసూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మురుగు కాల్వలను తక్షణమే శుభ్రం చేయాలని ఆదేశించారు. బ్లీచింగ్ చల్లి వ్యాధుల వ్యాప్తి జరగకుండా చూడాలని అన్నారు. మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలని కలెక్టర్, మునిసిపల్ అధికారులను మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.

## విద్యార్థులకు ఇబ్బంది కలిగితే క్షమించేది లేదు

వ్యాధులు వ్యాపించకుండా మెరుగైన చర్యలు తీసుకోవాలి

బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**సచివాలయం. జులై 20. ప్రభాతవార్త:** బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత హెచ్చరించారు. వర్షాలు పడుతుండటం, వ్యాధులు వ్యాపించే అవకాశం ఉండటంతో తక్షణమే హాస్టళ్లల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. విద్యార్థులకు అందించే తాగునీరు, భోజనం, వసతుల విషయంలో రాజీ పడకుండా చూసుకోవాలన్నారు. మన ఇంట్లో పిల్లల్ని ఏ విధంగా చూసుకుంటామో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో హాస్టళ్లలోని పిల్లల విషయంలోనూ అదే విధమైన శ్రద్ధ చూపాలన్నారు. ఇప్పటికే హాస్టళ్లలో పరిశీలన చేయగా చాలా చోట్ల వసతులు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రధానంగా డయేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగు నీరు, మరుగుదొడ్ల నిర్వహణపై చాలా చోట్ల ఫిర్యాదులు అందాయన్నారు. వసతుల విషయంలో రాజీపడే అధికారులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నరు. అన్ని హాస్టళ్లలో కూడా విధగా నిర్వహణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం కల్పించినప్పుడే విద్యార్థులు మరింత మెరుగ్గా చదువుకునే అవకాశం ఉంటుందని మంత్రి అన్నారు.

## మా కుమారుడిని మా వద్దకు చేర్చండి!

- గల్ఫ్ దేశంలో చిక్కుకున్న కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై తల్లిదండ్రుల ఆందోళన
- ఎంపి, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లిన స్థానిక ప్రజాప్రతినిధులు



సౌదీ వెళ్లిన వీరేంద్రకుమార్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , జులై 20, (ప్రభాతవార్త) :** పది రోజుల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లి ఎడారిలో చిక్కు కున్న తమ కుమారుడిని మా వద్దకు చేర్చాలని ఆ యువకుడి తల్లిదండ్రులు ప్రజా ప్రతినిధులు, అధికారులను వేడుకుంటున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ఇసుకపూడి మెరకపేటకు చెందిన సరెళ్ళ వీరేంద్రకుమార్ ఈనెల 9న మధ్యవర్తులు, ఏజెంటు సహాయంతో ఖత్తార్ దేశం వెళ్లాడు. 10న ఖత్తార్‌లో దిగిన వీరేంద్రకుమార్‌ను అక్కడ నుండి సౌదీ అరేబియా పంపించారు. ఇంటిలో వంట మనిషి (కుక్)గా పనిచేసేందుకు వెళ్లిన వీరేంద్ర కుమార్‌ను సౌదీ అరేబియా ఎడారిలో ఒంటెలు కాపరి నియమించారని అతని తల్లిదండ్రులు చెప్పారు. భగభగ మండే ఎడారి ఎండలో ఒంటెల కాపరిగా ఉండలేకపోతున్నానని, అధిక ఉష్ణోగ్రతల కారణంగా రక్తపు వాంతులు అవుతున్నాయని, తాగేందుకు నీరు, తినేందుకు ఆహారం దొరకక ఆరోగ్యం క్షీణిస్తుందని తనను స్వగ్రామం తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కన్నీళ్ళ పర్యంతం అవుతూ ఆవేదనతో వాట్సాఫ్ మేసేజ్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం పంపించాడు. దీంతో ఆ తల్లిదండ్రులు సరెళ్ళ సత్తిరాజు, మరియమ్మ అతని సోదరుడు రవికుమార్‌లు ఆందోళనలకు గురయ్యారు. దీంతో గ్రామ సర్పంచి తరపట్ల మోహన్ సింగ్ బాబురావు, ఎంపిటిసి సభ్యుడు ముత్తాబత్తుల ప్రశాంత్‌లు ఈనెల 19న అమరావతిలోని ఏపి ఎన్ఆర్‌టీఎస్ విభాగం (తెలుగు సొసైటీ ) అధికారులకు వీరేంద్ర కుమార్ గల్ఫ్ దేశంలో పడుతున్న ఇబ్బందులను తెలియజేశారని తెలిపారు. అలాగే అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లి వీరేంద్రకుమార్‌ను స్వదేశం రప్పించేందుకు సహకరించాలని కోరామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు నుండి బయట పడేందుకు పరాయి దేశం వెళ్లిన తమ కుమారుడికి ఇన్ని కష్టాలు రావడంతో ఆ తల్లిదండ్రులు తట్టుకోలేకపోతున్నారు. తమ కుమారుడిని గల్ఫ్ దేశం పంపించేందుకు సుమారు రూ.1.70 లక్షలు ఖర్చు అయ్యిందన్నారు. బంధువులు, స్థానికుల నుండి అప్పులు చేసి పంపించామని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులను ఎలాగైనా తీర్చుకుంటామని, తమ కుమారుడు తమ వద్దకు వస్తే చాలని ఆ తల్లిదండ్రుల రోదన కంటతడి పెట్టిస్తుంది. వీరేంద్రకుమార్ స్నేహితులతో పాటు గ్రామస్థులు ఆ తల్లిదండ్రులకు, సోదరుడికి ధైర్యంగా ఉండాలని చెబుతున్నారు.

సౌదీ అరేబియా ఎడారిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సరెళ్ళ వీరేంద్రకుమార్‌ను సురక్షితంగా స్వదేశానికి తీసుకొస్తామని ఏపీ మంత్రి లోకేష్ చెప్పి నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం జరుగుతోంది.

## హత్యలు చేసే సంస్కృతి జగన్‌రెడ్డిదే

- ఏ ముఖం పెట్టుకుని ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తారు?: మంత్రి 'అనగాని' ఎద్దేవా



**అమరావతి, జులై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** హత్యలు చేసే సంస్కృతి జగన్‌రెడ్డి, ఆయన పార్టీ వైఎస్సార్సీదేనని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. శనివారం సిఎం నివాసం వద్ద మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యలన్నింటినీ 'కూటమి' ప్రభుత్వానికి జగన్‌రెడ్డి అంటగడుతున్నారని మండిపడ్డారు. పార్టీ మారనందుకు తమ నేత తోట చంద్రయ్యను హత్యచేసిన సంస్కృతి వైఎస్సార్సీదే అని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం హత్య రాజకీయాలను అసలు ప్రోత్సహించదని అన్నారు. తోట చంద్రయ్య లాగా ఎంతో మంది టిడిపి నేతలను జగన్‌రెడ్డి హత్యలు చేయించారని, ఏ ముఖం పెట్టుకుని జగన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లి ధర్నాచేస్తారని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లలో టిడిపి అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తే, జగన్‌రెడినడ హేళన చేశారని, నిండు సభలో మాజీ సిఎం అని కూడా చూడకుండా తమ పార్టీ అధినేతను అవమానించారని అన్నారు. తమ దళిత ఎమ్మెల్యేపై దాడిచేశారని పేర్కొన్నారు. దీన్ని గమనించే ప్రజలు 11 సీట్లే గెలిపించారని అన్నారు. అయినా జగన్‌రరెడ్డికి బుద్ధిరాలేదని అన్నారు. జగన్‌రెడ్డి బెదిరింపులకు బెదిరేవారు ఎవరూ లేరన్నారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి శవరాజకీయాలను మానేసి అసెంబ్లీకి వచ్చి ప్రజలకు ఉపయోగపడే చర్చల్లో పాల్గొంటే మంచిదని మంత్రి అనగాని హితవు పలికారు.

## ఉత్తర గోగ్రహాణం: కన్నుల పండువగా ఉత్సవం

**శ్రీకాళహస్తి,జులై 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉత్తర గోగ్రహణం కార్యక్రమాలు జరిగాయి.ఆలయంలో అర్జున తపస్సు తరువాత అలుగు కుంభాగ్రాన నిలుపు పవిత్ర కార్యక్రమాల్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. కుండపై కత్తిని నిలబెట్టడం అనేది అరుదైన కార్యక్రమాలు. రాత్రి పట్టణంలో ఊరేగింపు జరిపిన తరువాత స్థానిక పూజారులు మహిమాన్వితమైన ఈ కార్యక్రమాల్ని చేపట్టారు.రఘు,పురుషోత్తం పూజారుల సారథ్యంలో అలుగు కుంభాగ్రాన నిలబెట్టు ఉత్సవాన్ని జరిపారు. శనివారం ఉదయం ఉత్తర గోగ్రహణం సందర్భంగా అర్జునుడు బృహన్నల వేషంలో పట్టణంలో ఊరేగించారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్స్పెక్టర్ ఉత్సవాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దఫేదార్ వెంటరాగా ఉత్సవం జయరామారావు వీధి, బజారు వీధి,తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధుల మీదుగా సాగింది.పురాతన కాలం నుంచి ఇక్కడి ద్రౌపదీసమేత ధర్మరాజుల ఉత్సవాల సందర్భంగా భారత పఠనంలో ఉత్తర గోగ్రహణం రోజు వైష్ణవ కోనేరు నుంచి నీటిని కలశాల్లో తీసుకొని ఆలయం వద్దకు చేరి అక్కడి మూల విరాట్టులకు అభిషేకం చేయటం ఆనవాయితిగా వస్తుందని పెద్దలు చెబుతారు.

## రాష్ట్రంలో 650 మంది తహసీల్దార్ల పునఃబదలీ

**విజయవాడ.జులై20,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల సమయంలో ట్రాన్స్‌ఫరైన 650మంది తహసీల్దార్లను తిరిగి వారి పూర్వస్థానాలకు బదిలీ చేస్తూ రెవెన్యూశాఖ ప్రధాన కార్యదర్శి సిసోడియా ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్రవ్యాప్తంగా మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 650 మంది మండల తహసీల్దార్లను నిబంధనలు అనుసరించి ఇతర జిల్లాలకు బదిలీ చేసారు. ఎన్నికల నియమావళి జూన్ 6వ తేదితో ముగిసింది.నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 45రోజులు దాటింది.అయినప్పటికి వీరి పునఃబదిలీలు ఒక కొలిక్కిరాలేదు.ఈ క్రమంలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రమేష్‌లు ఇటీవల రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి తహసీల్దార్లును గతంలో పనిచేసిన స్థానాలకు తిరిగి పంపాలని విజ్ఞప్తి చేసారు.ఇందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించారు.ఆ దిశలో తక్షణ చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేసారు.ఈ నేపథ్యంలో బదిలీలైన తహసీల్దార్లును తిరిగి వారి పూర్వస్థానాలకు బదిలీ చేస్తూ రెవెన్యూశాఖ ప్రధాన కార్యదర్శి సిసోడియా ఉత్తర్వులు జారీ చేసారు.వారందరిని తక్షణం రిలీవ్ చేయాలని ఆదేశించారు.పునఃబదిలీ అయిన తహసీల్దార్లు వెంటనే విధుల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

# ఘర్షణల కట్టడికి బంగ్లాదేశ్‌లో కర్ఫ్యూ

### 1000మందికి పైగా భారత్‌కు విద్యార్థులు రాక

### నేపాల్, భూటాన్ విద్యార్థులకూ భారత్ బాసట

### చిట్టగాంగ్, ఢాకా ఎయిర్‌పోర్టులు మీదుగా విద్యార్థుల ప్రయాణం

### అంతర్జాతీయ సరిహద్దు నుంచి కూడా భారత్‌లోకి ప్రవేశించే వెసులుబాటు



**ఢాకా, జులై 20:** యూనివర్సిటీల్లో రిజర్వేషన్లపై జరుగుతున్న ఘర్షణలు తీవ్రస్థాయికి చేరి హింసగా మారడంతో భారత్‌కు చెందిన సుమారు వెయ్యిమంది విద్యార్థులు వెనక్కి వచ్చేస్తున్నారు. మరో 200 మంది విద్యార్థులు ఇప్పటికే విమానసర్వీసుల్లో ఢాకా, చిట్టగాంగ్ ఎయిర్‌పోర్టుల మీదుగా ఢిల్లీకి చేరుకున్నారు. ఢాకాలోని భారత రాయబార కార్యాలయం సుమారు 4వేల మంది విద్యార్థులతో టచ్‌లో ఉంది. అలాగే బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి వచ్చే అంతర్జాతీయ సరిహద్దు మీదుగా విద్యార్థులు వచ్చేందుకు ఇరుదేశాల ప్రభుత్వాలు స్వేఛ్ఛా వసతులు కల్పిస్తున్నాయి. విదేశాంగశాఖ ఇప్పటికే పౌరవిమానయానశాఖ, ఇమ్మిగ్రేషన్, ఓడరేవులు, బిఎస్ఎఫ్ వంటి విభాగాలతో సంప్రదింపులు జరుపుతూ విద్యార్థులు స్వేఛ్ఛగా భారత్‌లోకి వచ్చేందుకు వీలు కల్పిస్తోంది. ఇప్పటివరకూ 778మంది రాగా మరో 200 మంది విమానసర్వీసులద్వారా వచ్చేసారు. మరో 4వేల మంది విద్యార్థులు ఇప్పటికీ బంగ్లాదేశ్‌లోని వివిధ యూనివర్సిటీల్లో చదువుతున్నారు. నేపాల్, భూటాన్ నుంచి వెళ్లిన విద్యార్థులకు కూడా భారత్ సహాయ సహకారాలు అందిస్తోంది. అనేకమంది ముందుగానే ఎయిర్ టికెట్లు బుక్‌చేసుకున్నారు. అయితే కర్ఫ్యూ కారణంగా వారు ఎయిర్‌పోర్టులకు రాలేకపోయారు. అనేక విమానసర్వీసులు కూడా రద్దయ్యాయి. ఇప్పటికీ అనేకమంది విద్యార్థులు హాస్టళ్లకే పరిమితమై ఉన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగలేదని ప్రభుత్వం ప్రకటించింది. ఢాకాలోని భారత హైకమిషన్ అధికారులు కూడా ఆదేశ పౌరవిమానయానశాఖ అధికారులతోను, వాణిజ్య ఎయిర్‌లైన్ సంస్థలతోను సంప్రదింపులు జరుపుతున్నారు. నిరంతరాయంగా విమానసర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. ఢాకా, చిట్టగాంగ్ ఎయిర్‌పోర్టులనుంచి మరిన్ని సర్వీసులు నడిపించాలని విమానసంస్థలకు ఆదేశాలు వెళ్లాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా వ్యవస్థపై విద్యార్థుల్లో ఆందోళన పెరిగింది. ప్రభుత్వ సానుకూల వర్గం వ్యతిరేకవర్గాలు బాహాబాహీకి దిగాయి. రానురాను హింసపేట్రేగిపోయి జాతీయ స్థాయిలో బంద్‌లు ప్రదర్శనలకు దారి తీసింది. యూనివర్సిటీల్లోనే ఈపరిస్థితి అత్యంత ఎక్కువగా ఉంది. అశాంతి కారణంగానే వర్సిటీలన్నింటినీ మూసివేసారు. బంగ్లాదేశ్ విముక్తిపోరాటంలో పాల్గొన్న యోధుల కుటుంబాలకు 30శాతం ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించారు.

అయితే ఈస్కీం కేవలం ప్రధాన మంత్రి షేక్ హసీనా ఆవామి లీగ్‌పార్టీకి మాత్రమే మేలు చేస్తుందని, మెరిట్ ఆధారిత వ్యవస్థను కల్పించాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. రాను రాను పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో చివరకు సైన్యం రంగంలోకి దిగింది. ప్రభుత్వ కర్ఫ్యూను ఉల్లంఘించినవారిపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ వారంలో జరిగిన అల్లర్లలో కనీసం 115 మంది చనిపోయినట్లు తేలింది. ఈ సమస్య ప్రధాని హసీనా ప్రభుత్వానికి సవాలుగా పరిణమించింది. దేశవ్యాప్తంగా సైన్యం రంగంలోకి దిగింది. ఆదివారం ఉదయం పది గంటల వరకూ కర్ఫ్యూ అమలులో ఉంటుందని ఆర్మీ ప్రతినిధి షాదత్ హుస్సేన్ వెల్లడించారు.

# 22న పార్లమెంటులో ఆర్థిక సర్వే



**న్యూఢిల్లీ,జులై 20:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను ఈనెల 22వ తేదీనే లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఆ మరుసటిరోజు 23వ తేదీ కేంద్ర సమగ్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులు, భవిష్యత్ సవాళ్లు వంటివి ఈ సర్వేలో పొందుపరుస్తారు. ప్రధాన ఆర్థికసలహాదారు వి అనంత నాగేశ్వరన్ అధ్యక్షతన ఒక ప్రత్యేక టీమ్ ఈఆర్థికసర్వేను రూపొందిస్తుంది. ఆర్థికసర్వే పూర్తి గణాంక సమాచారం అందుబాటులోకి తెస్తుంది. ఆర్థిక వ్యవస్థలో కీలకంగా ఉన్న అనేక రంగాలకు సంబంధించిన డేటా ఉంటుంది. అలాగే ఉపాధి కల్పన, జిడిపి వృద్ధి, ద్రవ్యోల్బణం, బడ్జెట్‌లోటు కూడా కనిపిస్తాయి. భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోంది. ఐఎంఎఫ్ భారత్ ఆర్థికవృద్ధి అంచనాలను 2025లతో ఏడు శాతానికి పెంచిన తరుణంలో ఆర్థికసర్వే విడుదల వుతోంది. ఆర్థికవృద్ధి అంచనాలు రివైజ్ అయ్యాయి. ఏడుశాతంగా ఉన్నట్లు ఐఎంఎఫ్ వెల్లడించింది. ప్రైవేటు వినియోగం ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా ఉండటంతోనే ఆర్థికవృద్ధి పెరుగుతుందని అంచనావేసారు. జూన్‌లో రిజర్వు బ్యాంకు 7.2 నుంచి ఏడుశాతం వృద్ధి ఉంటుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. క్రమేపీ ఈ వృద్ధి పెరిగి ఎనిమిదిశాతానికి చేరుతుందని అంచనావేసారు. జిఎస్టీ వంటి నిర్మాణాత్మక సంస్కరణలవల్లనే ఆర్థికవృద్ధిపెరుగుతుందని వెల్లడించింది. గడచిన మూడేళ్లుగా సగటు ఆర్థిక వృద్ధిని పరిశీలిస్తే 8.3శాతంగా ఉందని తేలింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 7.2శాతం ఉంటుందని ఆర్బీఐ గవర్నర్‌శక్తికాంతదాస్ పేర్కొన్నారు. గత ఏడాదిలో భారత్ ఆర్థిక వనయవస్థ ప్రపంచ వృద్ధిలో 18.5శాతం వాటాతో ఉందని ఇదొక గొప్ప విజయమని ఆయన అన్నారు.

# రోజుకు రూ.66,903 కోట్ల యుపిఐ లావాదేవీలు

### ఏటికేడాది పెరుగుతున్న యుపిఐ చెల్లింపుల వ్యవస్థ



**న్యూఢిల్లీ,జులై 20:** యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) వచ్చిన తర్వాత దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ ఏటికేడాది పెరుగుతూ వస్తోంది. కొత్తగా ప్రతి నెలా 60 లక్షలమంది యూజర్లు యుపిఐ పరిధిలోకి వస్తున్నారు. రూపే క్రెడిట్‌కార్డుతో యుపిఐ చెల్లింపుల వ్యవస్థ ప్రారంభించడంతో విదేశీ చెల్లింపులు సైతం జరుగుతుండటంతో యూజర్ల సంఖ్య భారీఎత్తున పెరిగింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం యుపిఐ ప్లాట్‌ఫామ్‌పై చెల్లింపులు 49శాతం ఏటికేడాది పెరిగాయి. 13.9 బిలియన్‌లావాదేవీలు జరిగినట్లు తేలింది. లావాదేవీల విలువ కూడా 36 శాతంపెరిగి 20.1 లక్షలకోట్లరూపాయలుగా ఉన్నట్లు ఎన్పీసిఐ వెల్లడించింది. సగటున రోజువారి లావాదేవీలు 463 మిలియన్లుగా ఉన్నాయి. రోజువారి లావాదేవీల సగటు మొత్తం కూడా 66,903 కోట్లుగా ఉంది. ఎన్పీసిఐ చీఫ్ ఆపరేటింగ్ అధికారి ప్రవీణా రాయ్ గణాంకాలను చూస్తే రూపే క్రెడిట్‌కార్డులు పదిశాతం పెరిగాయి. మూడేళ్లక్రితం కేవలం ఒకటిశాతం మాత్రమే ఉంటే ఇపుడు ఆసంఖ్య పదిశాతానికి పెరిగింది. ప్రతినెలలోను యుపిఐ సగటున 3నుంచి ఆరు మిలియన్ల యూజర్లు వచ్చి చేరుతున్నారని రాయ్ వివరించారు. యుఎఇ కేంద్రంగా ఉన్న అల్‌మాయా సూపర్ మార్కెట కూడా యుపిఐ చెల్లింపులు అనుమతిస్తామని ప్రకటించింది. ఎన్పీసీఐ స్వతంత్ర డైరెక్టర్ అజయ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ ఈఫిల్ టవర్ వద్దకూడా ఉందని, ప్యారిస్ ఒలింపిక్స్ జరుగుతున్నందున గలేరీస్ లాఫాయెట్టి ఫ్లాగ్‌షిప్ స్టోర్‌లో కూడాయుపిఐ చెల్లింపులు అనుమతిస్తున్నారని వెల్లడించారు. మధ్యప్రాచ్యంలోని మరికొన్ని దేశాల్లోకూడా యుపిఐ పట్ల మక్కువ చూపిస్తున్నారు. ఆయా దేశాల ప్రభుత్వాలతో భారత్‌సైతం ఒప్పందాలుచేసుకుంటోంది. రానున్న రోజుల్లో సగటున రోజుకు వందకోట్ల యుపిఐ లావాదేవీలు జరుగుతాయనిచౌదరి అంచనా వేసారు. డిజిటల్ ఆర్థికవ్యవస్థవైపు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, యువత, టెక్ రంగ జనాభా కూడా ఇపుడు ఫిన్‌టెక్ డిజిటల్ సెక్టార్‌వైపే అడుగులు వేస్తుండటంతో యుపిఐ చెల్లింపులు భారీ ఎత్తున పెరుగుతున్నాయి.

# డిఎంకే మంత్రులందరూ డిప్యూటీ సీఎంలే!

### ఉదయనిధి స్టాలిన్ జోకులు



**చెన్నై, జులై 20:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కుమారుడు కేబినెట్‌మంత్రి కూడా అయిన యువజన విభాగం కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్ ఉపముఖ్యమంత్రిగా పదోన్నతి పొందుతున్నారన్న ఊహాగానాలపై ఆయన శనివారం విచిత్రంగా స్పందించారు. డిఎంకె ప్రభుత్వంలోని మంత్రులంతా డిప్యూటీ సిఎంలే అనినవ్వుతూ చెప్పారు. గతంలోకూడా తాను ఇదే చెప్పానని పోస్ట్ ఏది ఇచ్చినా తనకు అన్నింటికంటే యువజన విభాగం కార్యదర్శి పదవే చాలా ఇష్టమైన పదవి అని వివరించారు. డిఎంకె ప్రస్తుత టార్గెట్ 2026 ఎన్నికల్లో తిరిగి గెలవడమేనని ఉదయనిధి స్టాలిన్ చెప్పారు. గత ఎన్నికల తరహాలోనే తామంతా ఈ సారి కూడా కష్టపడి పనిచేస్తామని గెలిచి తీరుతామని ధీమా వ్యక్తంచేసారు. ఎవరితో పొత్తులు పెట్టుకున్నా తమ నేతలు గెలుస్తారని తమ ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ తిరిగి తమిళనాడు సీఎం అవుతారని కచ్చితంగా 2026లో గెలుపు డిఎంకేదేనని ఉదయనిధి అన్నారు. సోషల్‌మీడియాలో యువజన కార్యకర్తలు ప్రతిరోజూ ఉదయం సాయంత్రం పదేసి నిమిషాల చొప్పున కేటాయించాలని కోరారు.

# ప్రధాని మోడీకి ఎలాన్ మస్క్ అభినందనలు

### 'ఎక్స్'లో పదికోట్ల ఫాలోవర్ల మార్కు దాటిన ప్రధాని మోడీ



**న్యూయార్క్, జులై 20:** ప్రపంచ వ్యాప్తంగా విశేష ప్రాచుర్యం పొందిన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో అత్యధిక ఫాలోవర్లుకలిగిన ప్రపంచ నేతగా రికార్డు సాధించిన ప్రధానిమోడీకి టెస్లా అధినేత, ఎక్స్ అధినేత ఎలాన్‌మస్క్ శుభాకాంక్షలు తెలిపారు. అత్యధిక ఫాలోవర్లతో ఉన్న ప్రధాని మోడీకి కంగ్రాట్స్ అంటూ ట్వీట్‌చేసారు. ఈనెల 14న ఎక్స్‌లో మోడీ ఫాలోవర్ల సంఖ్య పదికోట్లు దాటింది. ఈ విషయాన్ని ప్రధాని మోడీ స్వయంగా వెల్లడించారు. దీనితో ఎక్స్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన జాబితాల్లో అగ్రస్థానంలో నిలిచారు. గ్లోబల్ సెలబ్రిటీలైన టేలర్ స్విఫ్ట్‌కు 95.3 మిలియన్ ఫాలోవర్లు ఉండగా లేడీ గాగాకు 83.1 మిలియన్లు, కిమ్ కర్దాషియన్‌కు 75.2 మిలియన్లుమంది ఫాలోవర్లు ఉన్నారు. ఇక రాజకీయ నేతల్లో అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు 38.1 మిలియన్లమంది ఫాలోవర్లు ఉండగా దుబాయ్‌కి చెందిన షేక్ మహ్మద్‌కు 11.2 మిలియన్ల మంది ఫాలోవర్లున్నారు. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌కు 18.5మిలియన్ల మంది, క్రికెటర్ విరాట్‌కోహ్లీకి 64.1 మిలియన్లు, బ్రెజిల్ ఫుట్‌బాల్ స్టార్ నేమార్ జూనియర్‌కు 63.6 మిలియన్లు,బాస్కెట్ బాల్ దిగ్గజం లెబ్రాన్ జేమ్స్‌కు 52.9 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఢిల్లీముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు 2.75 కోట్లమంది, కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీకి 2.64 కోట్లమంది చొప్పున ఫాలోవర్లు ఉన్నట్లు ఎక్స్ తన సర్వేలో వెల్లడించింది.

# 'ఉగ్ర' కట్టడికి 500 మంది పారాకమాండోలు



**న్యూఢిల్లీ,జులై 20:** జమ్ముకాశ్మీర్‌లో జవాన్లపై జరుగుతున్న ఉగ్రదాడులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ దాడుల్లో సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారు. జమ్ము, రాజౌరి, పూంఛ్, రియాసి, కథువా జిల్లాలు ఉగ్రవాదులకు కేంద్రాలుగా మారుతుండటంతో భద్రతా దళాలు గాలింపు చర్యలు ముమ్మరంచేసాయి. జమ్ములో శిక్షణపొందిన పాకిస్తానీ ఉగ్రవాదుల చొరబాటు దృష్ట్యా భారత సైన్యం ఆ ప్రాంతంలో భారీగా మొహరించి సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తోంది. ఉగ్రవాదులను వేటాడేందుకు దాదాపు 500 మంది పారా స్పెషల్‌ఫోర్సెస్ కమాండోలను ఆప్రాంతంలో మొహరించినట్లు రక్షణవర్గాలు తెలిపాయి. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు కూడా తమ చర్యలను వేగవంతంచేసాయి. ఉగ్రవాదులకు మద్దతిచ్చేవారిపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లుగా అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్ దురాక్రమణలను ఎదుర్కోవడానికి ఇప్పటికే నాలుగువేలమంది భద్రతా దళాలను మొహరించామని అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా ఉగ్రవ్యతిరేక ఆపరేషన్లలో భాగంగా భద్రతా దళాల సంసిద్ధతను సమీక్షిం చేందుకు ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది జమ్ముకశ్మీర్‌లో పర్యటిస్తున్నారు. జమ్ములో ఇటీవలజరిగిన దాడుల్లో ఉగ్రవాదులు గెరిల్లా యుద్ధ వ్యూహాలు వారివద్ద ఉన్న అత్యాధునిక ఆయుధాలను బట్టి వారు సాధారణ ఉగ్రవాదులు కాదని అధికారులు అన్నారు. వారిలో కచ్చితంగా కొందరు మాజీ పాక్ ఆర్మీ సైనికుల హస్తం ఉండొచ్చని ఇంటెలిజెన్స్ అధికారులు అనుమానిస్తున్నారు. మాజీ డిజిపి డాక్టర్‌ఎస్పీ వైద్‌మాట్లాడుతూ జమ్ములో ప్రస్తుతపరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. ఈ సమ యంలో తక్షణం చర్యలు అవసరమనినకొందరు పాకిస్థాన్ ఆర్మీ మాజీ సైనికులు స్థానిక ఉగ్రవాద గ్రూపులకు మార్గనిర్దేశం చేస్తున్నారని సమా చారం ఉందన్నారు. గతవారంలోనే జమ్ముకాశ్మీం"లోని దోడా జిల్లాలో ఉగ్రవాదులు భద్రతా బల గాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఓ అధికారి సహా నలుగురు ఆర్మీసైనికులు అమరులయ్యారు. మరి కొందరు పోలీసులు గాయపడ్డారు.

# కట్ట తెంచుకున్న పెద్దవాగు, కొట్టుకుపోయిన జీవితాలు

### మూడు రోజుల నుండి అంధకారంతోనే అల్లూరినగర్,కమ్మరిగూడెం కోయమాధవరం గ్రామాలు



ఫొటో కలదు : ఎస్సెస్పీ-పెద్దవాగు,చిదిలమైన రోడ్లు,చిన్నాభిన్నమైన జీవితాలు

**ప్రభాతవార్త జూలై 20: వేలేరుపాడు,ఏలూరు.** కట్ట తెంచుకున్న పెద్దవాగు ప్రజల జీవితాల్లో వెలుగు లేకుండా చేసింది.పూర్తిగా గత మూడు రోజుల నుండి పది గ్రామాలు ప్రజలు కరెంట్,తిండి తిప్పలులేక అంధకారంలోనే ఉంటున్నారు. ఈ వాగు చేసిన ఆస్థి నష్టం కొన్ని వేల ఎకరాల్లో వుంది. అల్లూరినగర్,మేడేపల్లి,కోయమాధవరం గుల్లపై గ్రామాల వాగు పక్క పొలాలు చాలా వరకు నామరూపాలు లేకుండాపోయాయి,కొన్ని ఇసుక మేటలు వేసాయి. ఈ ఇసుకని తీయటానికి ఒక రైతుకి లక్ష రూపాయలు వరకు పడుతుందని అంచనా,కొన్ని చోట్ల ఇల్లు నామరూపాలు లేకుండాపోయాయి. రహదారులు, కరెంట్ స్తంబాలు ఊహించని స్థాయిలో కొట్టుకుపోయాయి. ఒక పక్క అధికారులు కరెంట్‌ని పునరుద్దరణ చేయటానికి నానా తంటాలు పడుతున్నారు. భోజనాలు,మంచినీటి ట్యాంకర్‌లు కూడా ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు. కమ్మరిగూడెం,పూటగుంపుకు రాకపోకలు లేకపోవడంతో తెలంగాణ నుండి సహాయ సహకారాలు అందుతున్నాయి. ఎంత నష్టపరిహారం ఇచ్చినా కూడా తీరని నష్టం జరిగిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం. వరద నీరు తగ్గిన వెంటనే నష్టాలపై గణన చేస్తాం....బాధితులకు నష్టపరిహారం అందిస్తాం-రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి. వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహనిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి చెప్పారు. కుక్కునూరు,వేలేరుపాడు మండలాల్లోని వరద బాధితులను శాసనసభ్యులు చిర్రి బాలరాజు,చింతమనేని ప్రభాకర్,సొంగా రోషన్‌కుమార్,జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి ఇతర జిల్లా అధికారులతో కలిసి శనివారం కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్ధసారధి వేలేరు పాడు మం డలం అల్లూరినగర్, మేడి పల్లిలో వరద కారణంగా దెబ్బతిన్న ప్రతీ ఇంటిని పరిశీలించి, ప్రతీ బాధిత కుటుంబం వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అల్లూరినగర్,మేడిపల్లిలోని వరద బాధితులు వరద కారణంగా తాము సర్వస్వం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందన్నారు.ఇళ్లు కోల్పోయిన వారికి ఇల్లు అందించడంతోపాటు,పంటలు,పాడి పశువుల కోల్పోయిన వారికి తగిన నష్ట పరిహారం అందించడం జరుగుతుందన్నారు. పెద్దవాగుకు వచ్చిన ఆకస్మిక వరదలు కారణంగా ఇటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు.వరద నీరు తగ్గిన వెంటనే వరద ప్రభావిత గ్రామాలలో వరద నష్టాలను ఆయా శాఖల అధికారులు లెక్కించడం జరుగుతుందని, సదరు గణనను అనుసరించి బాధితులకు నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. భారీ వర్షాలు ప్రారంభం అయినప్పటి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గోదావరికి వరద వచ్చే అవకాశం ఉన్న కుక్కునూరు,వేలేరుపాడు,పోలవరం తదితర మండలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారన్నారు. వరదనీరు పెరగడంతో శుక్రవారం నుండి ప్రతీ గంట గంటకు జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు,జిల్లా కలెక్టర్ నుండి సమాచారాన్ని తెలుసుకుంటున్నారని,ఎటువంటి ప్రాణ,ఆస్థి నష్టాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. సహాయ కేంద్రానికి దూరంగా ఉన్న ప్రజలకు వారి ఇంటివద్దకు ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం,రాత్రి భోజనాలను అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.సహాయ కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. బాధిత కుటుంబాలకు బియ్యం,కందిపప్పు,వంటనూనె వంటి నిత్యావసర సరుకులను అందించాలన్నారు. పారిశుధ్యం పూర్తి స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. వరదల కారణంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం మేడిపల్లిలో నిత్యావసర వస్తువుల స్టాక్ పాయింట్‌ను మంత్రి పరిశీలించారు. ముందుగా మంత్రి పెద్దవాగుపై కుమ్మరిగూడెం వద్ద వరద కారణంగా దెబ్బతిన్న వంతెనను పరిశీలించారు.మంత్రి వెంట జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కె.అద్దయ్య,జిల్లా పంచాయితీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్,జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి ఆర్.ఎస్.సత్యనారాయణరాజు,జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మంజుభార్గవి, ఆర్.డబ్ల్యుఎస్ ఎస్ ఈ సత్యనారాయణ ప్రభృద్దులు పాల్గొన్నారు.



# రష్యాతో యుద్ధాన్ని ముగిస్తా

### జెలెన్‌స్కీకి ట్రంప్ హామీ

**వాషింగ్టన్, జులై 20 :** చర్చల ద్వారా రష్యాతో జరు గుతున్న ఘర్షణ ఆగేలా చూస్తానని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి డొనాల్డ్ ట్రంప్ భరోసా ఇచ్చారు. తమ మధ్య మంచి సంభాషణ జరిగిందని వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'జెలెన్‌స్కీ, నేను ఫోన్‌లో మాట్లాడుకున్నాం. రిపబ్లికన్ పార్టీ జాతీయ సదస్సు విజయవంతమైనందుకు ఆయన నాకు అభినందనలు తెలిపారు. అలాగే నాపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు' అని తెలిపారు. నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో గెలిస్తే జనవరిలో అధికారం చేపట్టక ముందే ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని ట్రంప్ వెల్లడించారు. 2022లో తాను అధికారంలో ఉండి ఉంటే, అసలు ఈయుద్ధం జరిగేది కాదన్నారు. చర్చల ద్వారా యుద్ధాలను ముగించి, శాంతిని తీసుకువస్తానని తెలిపారు. జెలెన్‌స్కీ కూడా ఈ ఫోన్‌కాల్ గురించి పోస్టు పెట్టారు. రష్యా ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు అమెరికా అందిస్తోన్న సహకారంపై కృతజ్ఞతతో ఉంటా మన్నారు. అయితే తమ నగరాలపై రష్యా దాడులు కొనసాగుతున్నాయని చెప్పారు. శాంతి చర్చలకు తాము సుముఖంగా ఉన్నామని తెలిపారు.

### చైనాలో ఆకస్మిక వరదలు..

# వంతెన కూలి 11 మంది మృతి

**బీజింగ్, జులై 20:** ఆకస్మిక వరదల కారణంగా హైవేపై ఉన్న వంతెన కూలిన ఘటన చైనాలోని షాంగ్సీ ప్రావిన్స్‌లో చోటుచేసుకుంది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం ఇటీవల కురుస్తున్న ఆకస్మిక వర్షాలు, వరదల కారణంగా షాంగ్లూ నగరంలోని ఝాషుయ్ కౌంటీలోని హైవేపై ఉన్న వంతెన శుక్రవారం కూలిపోయింది. వంతెన పాక్షికంగా కూలిపోవడంతో దానిపై ప్రయాణిస్తున్న 11 మంది మరణిం చినట్లుగా శనివారం అధికారులు పేర్కొన్నారు. కాగా, మరికొంత మందికి తీవ్ర గాయాల య్యాయి. వంతెన కింద ఉన్న నదిలో గల్లంతైన వారిని కనుగొనడానికి 736 మంది రెస్క్యూ సిబ్బంది, 76 వాహనాలు, 18 పడవలు, 32 డ్రోన్‌లను ఏర్పాటు చేసినట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు నదిలో పడిన ఐదు వాహనాలను రెస్క్యూ బృందాలు స్వాధీనం చేసుకున్నాయని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని శనివారం అధికారులు పేర్కొన్నారు.



# నీట్ యుజి ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ, జులై 20:** నీట్ యూజి 2024 పరీక్షలో పేపర్ లీకేజి, అవకతవకల వ్యవహారంపై దుమారం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నగరాలు, పరీక్ష కేంద్రాల వారీగా నీట్ యూసి ఫలితాలు జాతీయ పరీక్షల సంస్థ శనివారం వెల్లడించింది. ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల గుర్తింపు బహిర్గతం కాకుండా జాగ్రత్త పడింది. నీట్‌యూజి పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన 40కిపైగా పిటిషన్లపై ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వైచంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే నగరాలు, పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను శనివారం మధ్యాహ్నం 12 గంటల్లోగా విడుదల చేయాలని ఎన్టీఎను ఆదేశించింది. మిగతా కేంద్రాలతో పోలిస్తే అనుమానిత పరీక్ష కేంద్రాల్లో రాసిన వారికి ఎక్కువ మార్కులు వచ్చాయా లేదా అని తెలుసుకోవడానికే ఈ జాబితాను కోరుతున్నామని తెలిపింది. ఫలితాలను ఎన్టీఎ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, అయితే విద్యార్థుల గుర్తింపు బయటపకుండా చూడాలని సూచించింది. ఈ క్రమంలోనే ఎన్టీఎ నేడు ఫలితాలను విడుదల చేసింది. ఈ వ్యవహారంపై జులై 22న ధర్మాసనం తదుపరి విచారణ చేపట్టనుంది. ఈ యేడాది మే 5న నీట్‌యూజీ పరీక్ష జరిగింది. 571 నగరాల్లోని 4,750 సెంటర్లలో నిర్వహించిన ఈ పరీక్షకు 24లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఇందులో 14 కేంద్రాలు విదేశాల్లో ఉన్నాయి.




# యూపిఎస్సీ ఛైర్మన్ అనూహ్య రాజీనామా!




**న్యూఢిల్లీ, జులై 20:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ మనోజ్ సోని తన పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారి వర్గాలు వెల్లడించాయి. గతేడాది ఏప్రిల్ నెలలోనే బాధ్యతలు చేపట్టిన ఆయన ఇంకా అయిదేళ్ల పదవీ కాలం ఉండగానే అనూహ్యంగా రాజీనామా చేయడం గమనార్హం. ప్రొబెషనరీ ఐఎఎస్ అధికారి పూజాఖేడ్కర్ వివాదం వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ వివాదంతో మనోజ్ సోనీ రాజీనామాకు ఎటువంటి సంబంధం లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాదాపు పదిహేను రోజుల క్రితమే ఆయన తన రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించినట్లు పేర్కొన్నాయి. అయితే దీన్ని ఇంకా ఆమోదించలేదని సదరు వర్గాలు తెలిపాయి. 2017లో యూపిఎస్సీ కమిషన్‌లో సభ్యుడిగా చేరి గతేడాది మే నెలలోఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. 2029 మే 15 వరకు ఆయన పదవీకాలం ఉంది. అయితే ఛైర్మన్ పదవి చేపట్టడానికి ఆయన ముందునుంచి సుముఖంగా లేరని సమాచారం. తనను ఈ బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని గతంలోనే ఓ సారి అభ్యర్థించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇకపై ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించాలని సోనీ కోరుకుంటున్నట్లు తెలిపాయి. యూపిఎస్సీ ఛైర్మన్ పదవికిముందు ఆయన గుజరాత్‌లోని డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఓపెన్ యూని వర్సిటీలో వరుసగా రెండుసార్లు విసిగా సేవ లందించారు. అఖిలభారత సర్వీసులైన ఐఎఎస్, ఐఎఫ్ఎస్, ఐపిఎస్ తదితర ఉద్యోగులను ఎంపిక చేసేందుకు యూపిఎస్సీ ఏటా సివిల్స్ సర్వీసెస్ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ పరీక్షతోనే ఐఎఎస్‌కు ఎంపికైన ప్రొబెషనరీ ఐఎఎస్ అధికారిణి పూజాఖేడ్కర్ ఇటీవల అధికార దుర్వినియోగం, అవకతవకలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టిన యూపిఎస్సీ ఆమెకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.

# 24న ఈమా లైమ్ లైట్స్ అవార్డుల వేడుక

## ఉల్లాసంగా, ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలు



విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త

ఈవెంట్ మేనేజర్ల అసోసియేషన్ ఈమా విశాఖ చాప్టర్ ఆధ్వర్యంలో ఈనెల 24న వైభ వంగా లైమ్ లైట్స్ అవార్డుల ప్రధానోత్సవ వేడుకలు జరగనున్నట్లు ఈమా అధ్యక్ష కార్యదర్శులు సందీప్‌కుమార్, షరీఫ్‌ఖాన్‌లు సంయక్తంగా తెలిపారు. మధురవాడలోని వీ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్న భాగంగా మేనేజర్లుకు కళాకారులకు ఈవెంట్ రంగంలో గల వేరువేరు శాఖలోని ప్రతిభావంతులకు అవార్డుల ప్రధాన కార్యక్రమం జరుగుతుందన్నారు. తమైరా స్కిన్ అండ్ బ్యూటీ క్లినిక్ ప్రధాన స్పాన్సర్‌గా నిర్వహిస్తున్న ఈమెగా అవార్డుల వేడుకల్లో ముంబైకి చెందిన రాక బ్యాండ్ బృందం చేసే ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తాయని వీరు చెప్పారు. ఆసక్తి గలవారు ఎంట్రీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా కోరారు. ఈమా ఆర్గనైజింగ్ సెక్రటరీ జిఎన్ రాజు, జాయింట్ సెక్రటరీ సంతోష్ కమార్, కార్యవర్గ సభ్యుడు జగదీష్ ఆషా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీహెచ్‌లో ప్రిజర్వ్ ది యుటెరస్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు

విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త



అవసరమైన గర్భ సంచి తొలగింపు శస్త్రచికిత్స సమస్యను ఎదుర్కోవడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బేయర్ ఫార్మాస్యూటికల్స్ డివిజన్ ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్ అండ్ గైనకాలజిస్ట్ సొసైటీస్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన ప్రిజర్వ్ ది యుటెరస్ (పిటియు) సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా బేయర్స్ ఫార్మాస్యూటికల్స్ విభాగం కంట్రీ డివిజన్ హెడ్ దక్షిణాసియా మేనేజింగ్ డైరెక్టర్ ఇండియా శ్వేతారాయ్ మాట్లాడుతూ భారతదేశంలో గర్భసంచి తొలగింపు శస్త్రచికిత్స చేయించుకోవడానికి అత్యంత సాధారణ కారణం అధిక బుతురక్తస్రావం ప్రిజర్వ్ ది యుటెరస్ అనేది దేశవ్యాప్తం ప్రచారం అని దీనిని బేయర్ ఫార్మా విభాగం ఎఫ్ఓజీఎస్ఐ సహకారంతో ఏప్రిల్ 2022ప్రారంభించిదన్నారు. భారతదేశంలో అవసరమైన గర్భాశయ శస్త్రచికిత్సల ప్రతికూల ప్రభావంమ గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. వైజాగ్‌లో జరిగిన మొట్టమొదటి దన్నారు. వైజాగ్‌లో జరిగిన మొట్టమొదటి శిక్షణా కార్యక్రమంలో ఎక్కువగా జరుగుతున్న శస్త్రచికిత్స లేని చికిత్సలపై ఆరోగ్య సంరక్షణ నిపుణులకు అవగాహన కల్పిస్తామన్నారు. సూపరిండెంట్ డా.శివానంద మాట్లాడుతూ ఏపీలో అవసరమైన తగ్గించడానికి మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ప్రిజర్వ్ ద యుటెరస్ శిక్షణా సదస్సులు ఒక ముఖ్యమైన కార్యక్రమంగా నిలుస్తుందన్నారు. కకేజీహెచ్ గైనక్ డిపార్ట్‌మెంట్ హెడ్‌ఆఫ్ ది డిపార్ట్మెంట్ డా.సంధ్యాదేవి, గైనకాలజిస్ట్ డా.ప్రియంకురరాయ్, ఆంకో గైనకాలజిస్ట్ డా.సాయిలక్ష్మి, సెషన్లకు నాయకత్వం వహించారు. ఈకార్యక్రమంలో పలువురు వైద్యులు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిప్రదక్షిణ భక్తులకు ఉచితంగా మందుల పంపిణీ




ఆరిలోవ, జూలై 20, ప్రభాతవార్త

సింహాచలం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామి గిరిప్రదక్షిణ సందర్భంగా గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులకు శనివారం ఆరిలోవ మెడికవర్ కేన్సర్ హాస్పటల్స్ వారి సౌజన్యంతో ఉచితంగా మందులు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సోషల్ వర్కర్ ఇజ్జాడ సత్య నారాయణ, మెడికవర్ మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ వై.రామ్‌మనోజ్ చేతుల మీదుగా గిరి ప్రదక్షిణ భక్తులు మందులు అందజేశారు.

# ఆగస్టు 2న హార్రర్ ఎలిమెంట్స్ వుండే సినిమా విరాజి

విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త



విరాజీ సినిమా యూనిట్ శనివారం విశాఖలో సందడి చేసింది ఎం3 బ్యానర్ పై కొత్త బంగారు లోకం ఫేమ్ వరుణ్ సందేశ్ హీరోగా నీలగిరి ఆదిత్యనాథ్ హర్ష దర్శకత్వంలో మహర్షి కొండల సమర్పణలో యూత్ ఫుల్ డిఫరెంట్ కథతో వుస్తున్న సినిమా విరాజి చిత్రం. వినూత్న రీతిలో ప్రమోషన్లో భాగంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ ఈ సినిమా ఆగస్టు 2న విడుదల అవుతుందని తెలిపారు. ఎబై నజీర్‌పాల్ సంగీతం అందరినీ ఆకట్టుకుంటుంది అన్నారు. డైరెక్టర్ ఆదిత్య నాథ్ హర్ష మాట్లాడుతూ యాని పాత్రలో వరుణ్‌నటన చాలా బాగుంది అన్నారు. సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకుట్టుకుంటుంది అన్నారు.హ్యాపీ డేస్ సినిమాలో చందు పాత్రకు ప్రేక్షకులు బాగా కనెక్ట్ అయ్యారు. నిర్మాత మహేంద్ర నాథ్ కొండ్ల మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో టూర్‌లో భాగంగా విశాఖ వచ్చాం అన్నారు. నటి అపరణ కుషాలినీ మాట్లాడుతూ ఈ సినిమా అందరూ తప్పకుండా చూడండి అని కోరారు. తాను విశాఖ అమ్మాయినే అని పేర్కొన్నారు.

# డా.వెంకటరామ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త



గిరిప్రదక్షిణ సందర్భంగా లక్ష్మీగాయిత్రి హాస్పిటల్ అధినేత డాక్టర్ కాండ్రేగుల వెంకటరామ్‌కుమార్ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గిరి ప్రదక్షిణచేసిన భక్తులకు నొప్పులు సంబంధించిన ఆయింట్మెంట్లు, అన్ని రకాల మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడమే కాకుండా ఏమైనా అత్యవసర చికిత్స అందించడానికి ఆక్సిజన్, ఫస్ట్ ఎయిడ్‌కిట్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ స్టాఫ్ కోటి, హాస్పిటల్ ఇంచార్జ్ ఈశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లకు పెరుగుతున్న ఆదరణ

## శాంసంగ్ బిజినెస్ హెడ్‌టిఎం రోహ్

ఆరిలోవ, జూలై 20, ప్రభాతవార్త

ప్రపంచంలోనే అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లలో ఒకటి భారతదేశం మరియు శాంసంగ్‌కు అతి ముఖ్యమైన మార్కెట్‌లలో ఒకటిగా కొనసాగుతోందని దక్షిణ కొరియాలో అగ్రగామి సంస్థ శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అన్నారు. భారతదేశంలో విక్రయించబడే దాదాపు 80% స్మార్ట్‌ఫోన్‌లు రూ.30000 కంటే తక్కువ ధరను కలిగి ఉన్నాయి. అయితే ఎక్కువ మంది వినియోగదారులు ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6 ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్లు భారతదేశంలో అపూర్వ ఆదరణ పొందిందని, కేవలం 24 గంటల్లో మునుపటి తరం ఫోల్డబుల్ ఫోన్లతో పోలిస్తే 40% అధిక ప్రీ-ఆర్డర్‌లను నమోదు చేశాయన్నారు. ఏపంది చివరి నాటికి 200 మిలియన్ల గెలాక్సీ పరికరాల్లో గెలాక్సీ ఏఐని చేర్చాలని యోచిస్తున్నామని టి ఎం రోహ్ వెల్లడించారు. గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6, కొత్త గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 అత్యంత శక్తివంతమైన గెలాక్సీ ఏఐ మెరుగు పరచబడిన ఫోల్డబుల్ డిజైన్‌లు, అప్డేట్ చేయబడిన గెలాక్సీ ఏఐ అని తెలిపారు.

# ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ వ్యవస్థాపక దినోత్సవం

విశాఖపట్నం,జూలై 20 ప్రభాతవార్త



దేశంలోనే 2వ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క 117వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సిరిపురం కూడలిలోని చిల్డ్రన్ ఎరినా ఆడిటోరియం నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ విశాఖ పట్నం రీజనల్ మేనేజర్ పి.ఎం.పదాన్ మాట్లాడుతూ బ్యాంక్ 116 సంవత్సరాలు పూర్తి చేసుకొని 117వ ఏడాదిలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా బ్యాంక్ ఖాతాదారుల ఆదరణ మరువలేనిది దేశంలోనే రెండో అతిపెద్ద బ్యాంక్‌గా నిలిచిందని తెలిపారు. బ్యాంకు అందరి అవసరాలకు తగ్గట్టు అన్ని రకాల ఋణాలను అందిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బ్యాంక్ రీజనల్ కార్యాలయం తోపాటు ఇతర బ్రాంచీలలో బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలు ఇతర సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్ఐసీ రీజనల్ మేనేజర్ శారదా ప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఖాతాదారులకు బహుమతులు ప్రధానం చేశారు. డిజిఎం సతీష్ సాలంకే బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు చీఫ్ మేనేజర్లు నరసింగ బ్రాంచి మేనేజర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పొంగిన కాలువ.. రెండు గ్రామాల రాకపోకలకు అంతరాయం



రాజవొమ్మంగి, జూలై 20, ప్రభాతవార్త

ఎడతెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో వాగులు ఉప్పొంగి ప్రవ హిస్తున్నాయి. శనివారం వట్టిగడ్డ.. ఎర్రంపాడు, తంటికొండ.. గింజర్తిగ్రామాల మధ్య వట్టిగడ్డ రిజర్వాయిర్ కాలువ నీరు తీవ్రంగా ప్రవహించ డంతో రెండు గిరిజన గ్రామాల ప్రజల రాక పోకలకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. రెండు గ్రామాలకు చెందిన సుమారు 250 కుటుంబాల వారికి శనివారం సాయంత్రం వరకూ బాహ్య ప్రపం చంతో సంబందాలు లేవని, అత్యవసర పరిస్థితుల్లో ప్రధాన రహదారికి చేరుకోవడానికి ప్రత్యామ్నాయ రహదారి లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని తంటికొండ పంచాయతీ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి తెలిపారు. ప్రతీ ఏడాది వర్షాకాలం ఇదే సమస్య ఏర్పడుతుందన్నారు. రహదారి సమస్యను తీర్చాలని జిల్లాకలెక్టర్, ఐటిడిప ప్రాజెక్ట అధికారిని సర్పంచ్ సుబ్బలక్ష్మి కోరుతున్నారు. ఇటీవల రంపచోడవరం ఐటిడిఏలో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌కు రహదారి సమస్యపై వినతిపత్రాన్ని ఇచ్చామని సర్పంచ్ సుబ్బలక్ష్మి అన్నారు.

# డ్రైనేజీలు పూడుకుపోయి ఇళ్ళలోకి వస్తున్న వర్షపునీరు : ఉపసర్పంచ్ పండా నరేష్

రాజవొమ్మంగి, జూలై 20, ప్రభాతవార్త



మండలంలో లాగరాయి పంచాయతీ అదే గ్రామంలో గల కోయవీధి, రామాలయం వీధిల్లో డ్రైనేజీల్లో మట్టి కూరుకుపోయి వర్షాలకు కురిసిన నీరు ఇళ్ళల్లోకి వస్తోందని పంచాయతీ ఉపసర్పంచ్ పండా నరేష్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలు వలన వర్షపునీరు ఇళ్ళ చుట్టూ చేరి బురదమయంగా మారి అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. దోమలు కూడా విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈవిషయంపై పంచాయతీ కార్యదర్శి వంశీని ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా వర్షాలు తగ్గిన వెంటనే పూడికతీత పనులను చేయిస్తామన్నారు.

# అప్పలరాజుపేటలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

## అతిసార వ్యాధిపై జాగ్రత్తలను పాటించాలి : ఎం.ఎల్.హెచ్.పి రామారావు



రాజవొమ్మంగి, జూలై 20, ప్రభాతవార్త

అప్పలరాజుపేట గ్రామంలో శనివారం రాజవొమ్మంగి పిహెచ్‌సి వారి ఆద్వర్యంలో నిర్వహించారు. 46 మందికి యం.యల్.హెచ్.పి రామారావు, హెచ్‌విఎల్.లక్ష్మమ్మలు వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. అనంతరం అతిసార వ్యాధి బారినపడకుండా ప్రతీ ఒక్కరూ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యం.యల్.హెచ్.పి.రామారావు అవగాహన కల్పించారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, వంటపాత్రలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చిన్నపిల్లలుల్లో మూడు కంటే ఎక్కువగా విరోచనాలు, వాంతులు అయితే ఓఆర్‌యస్‌ని పట్టించి పిహెచ్‌సికి తీసుకుని రావాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్‌వి లక్ష్మమ్మ, ఎఎన్ఎమ్ భవాని, హెల్త్‌అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, 104 డిఇఒ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు, అంగన్వాడీ వర్కరు పాల్గొన్నారు.

# అడ్డతీగల ఏటిడబ్ల్యుఓగా కృష్ణమోహన్ బాధ్యతలు స్వీకరణ

రాజవొమ్మంగి, జూలై 20, ప్రభాతవార్త



అడ్డతీగల సబ్ డివిజన్ గిరిజన సంక్షేమ సహాయాధికారిగా కె.కృష్ణమోహన్ శనివారం విదుల్లోకి చేరారు. ఇప్పటి వరకూ ఇన్‌ఛార్జిగా విధులను నిర్వహించిన కె.వరప్రసాద్ నుండి బాద్యతలను ఆయన స్వీకరించారు. పశ్చిమగోదావరి జిల్లా జీలుగుమిల్లి నుండి బదిలీపై ఆయన వచ్చారు. రాజవొమ్మంగి, అడ్డతీగల, గంగవరం, వైరామవరం మండలాల్లో గల గిరిజన సంక్షేమ పాఠశాలలు, ఆశ్రమోన్నత పాఠశాలల్లో గిరిజన విద్యాభివృద్ధి వారి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తాను ఈప్రాంతంలో ఇన్‌చార్జి ఏటిడబ్ల్యుఓగా పనిచేయడం జరిగిందన్నారు.

# వర్షాల రీత్యా విద్యుత్ పట్ల జాగ్రత్తలను పాటించండి

## ఏఇ చిన్నబాబు, సబ్ ఇంజనీర్ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, జూలై 20, ప్రభాతవార్త

తీవ్రంగా వర్షాలు కురుస్తున్న రీత్యా ప్రతీ ఒక్కరూ విద్యుత్ ద్వారా ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలను పాటించాలని రాజవొమ్మంగి ఎలక్ట్రికల్‌ఏఇ చిన్నబాబు, సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్ తెలియజేస్తున్నారు. వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ స్థంబాలను తాకరాదన్నారు. ఇంటి సర్వీసు వైరు తెగినా, జాయింట్ కట్ అయినా వెంటనే తెలుపాలన్నారు. ఇంటి పరిసరాల్లో విద్యుత్ స్థంబాలు పడిపోయినా, వైర్లు తెగినా సమాచారాన్ని విద్యుత్ సిబ్బంది తెలుపాలన్నారు. నీటి మోటార్లకు ఉన్న జాయింట్లను తాకరాదన్నారు. గాలి వాన సమయంలో విద్యుత్ వైర్ల క్రింద కూర్చోరాదన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినట్లు గుర్తిస్తే ఆవ్యక్తిని గాని, పరికరాలను గాని ముట్టుకోరాదన్నారు. విద్యుత్ అంతరాయం, సమస్యలపై నేరుగా తమకు తెలుపవచ్చునని ఏఇ చిన్నబాబు, సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్‌లు అన్నారు.

# కుండపోతగా వర్షం.. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు

## రెండు గ్రామాల రాకపోకలకు అంతరాయం



రాజవొమ్మంగి, జూలై 20, ప్రభాతవార్త

కుండపోతగా కురుస్తున్న వర్షాలకు మండలంలో వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. జెడ్డంగి మడేరు ఆనకట్ట, వట్టిగడ్డ రిజర్వాయిర్లల్లోకి భారీగా వర్షపు నీరు చేరి నిండుకుండలా ఉన్నాయి. నెల్లిమెట్ల, శాంతినగర్, ఎర్రంపాడు, పెదగర్రంగి, జి.కొత్తపల్లి గ్రామాల సమీప వాగులు పొంగటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది, ఎర్రంపాడు గ్రామం వద్ద గల వట్టిగడ్డ కాలువ పొంగటంతో ఎర్రంపాడు, గింజర్తిగ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈగ్రామాలకు వెళ్ళేందుకు ఉన్న రెండు ప్రాంతాల వద్ద వాగు ప్రవహించడంతో ప్రత్యామ్నాయ రహదారులు లేక ఇబ్బందులు ప్రతీ ఏడాది పడుతున్నామని తంటికొండ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి అన్నారు. ఈసమస్యపై జిల్లాకలెక్టర్ దినేష్ కుమార్‌కు రంపచోడవరం ఐటిడిఏలో అర్జీని ఇచ్చామన్నారు. రాజవొమ్మంగి శాంతినగర్ వద్ద వాగు పొంగటంతో రాజవొమ్మంగికి చెందిన పెదిరెడ్ల సత్యనారాయణ పాడిగేదె వాగు ప్రవాహానికి కొట్టుకు పోయిచనిపోయిందని మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. ఈగేదె విలువ రూ.80 వేలు ఉంటుందన్నారు. ఈఏడాదిలో భారీఎత్తులో మడేరువాగు పొంగి ప్రవహించడం ఇదే మొదటసారి కావడంతో ప్రజలు వాగుపై వంతెన నుండి ప్రవాహాన్ని వీక్షించారు. మహిళలు పసుపు, కుంకుమతో గంగమ్మకు పూజలను చూసారు.

# అగ్నిబాధిత కుటుంబానికి జికె ట్రస్టు వితరణ




చింతూరు జూలై 20 ప్రభాతవార్త

చింతూరు మండలం రత్నపురం గ్రామానికి చెందిన వీరమ్మ పూరిగుడెసె ఇటీవల అగ్నికి ఆహుతి అయ్యింది. ఇంట్లో సామాగ్రి మొత్తం బుగ్గిపాలు అయ్యింది. భారీ వర్షానికి భాధితురాలు కాలు జారి క్రిందపడింది. ఈ ఘటనలో ఆమె కాలువిరిగింది. దాంతో విషయం తెలుసుకున్న చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ శనివారం రత్నపురం చేరుకోని బాధితురాలుని పరమర్శించి నిత్యవసర సరుకులు, రూ.2వేలు నగదు అందజేశారు.గృహనిర్మాణానికి అవసరమైన రేకులు అందజేస్తామని హామి ఇచ్చారు.అపదలోఉన్నవారికి ఆపన్నహస్తం అందజేస్తున్న ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ ముంపు మండలాల్లో పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు పిలిస్తె పలికె భగవంతుడి వలె ఆదుకుంటు వారి కన్నీటిని తుడుస్తూ మన్ననలు పొందుతున్నాడు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టండి

## ముంపు ప్రాంతాల ప్రజలకు అండగా ఉంటాం : రంపచోడవరం ఎమ్మెల్యే మిరియా శిరీష

చింతూరు జూలై 20 ప్రభాతవార్త



వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని రంపచోడవరం యంయల్ఎ మిరియాల శిరిష అధికారులను కోరారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గోదావరి, శబరి పరివాహక ప్రాంతాల ప్రజలు పడుతున్న అవస్థలు తన దృష్టికి వచ్చాయని, ఐటిడిఎ పివో, డిప్యూటి డియంఅండ్‌హెచ్‌ఓ, నాలుగు మండలాల తహశీల్దార్‌లు తదితర అధికారులతో మాట్లాడిన యంయల్ఎ మూడు నెలలుకు సరిపడ నిత్యవసర సరకులతో పాటు మందులు అందుబాటులో ఉండేలా చూడాలని కోరినట్టు తెలిపారు.ప్రజలు అధైర్య పడవద్దని, అండగా ఉంటామని, ఇప్పుడు పరిస్థితి గతంకు భిన్నంగా ఉంటుందని, వరద ఉధృతి తగ్గిన వెంటనే దెబ్బతిన్న రోడ్లకు మరమత్తులు చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, నాలుగు మండలాల్లోని పార్టీ, నాయకులు కార్యకర్తలు ప్రజలు అండగా ఉండి ప్రజలకు సహాయ సహకా రాలు అందించాలని, వాగులు, కాలువల వద్దకు ప్రజలు వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యమంత్రి వర్యులు వరదలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటిస్తారని,ప్రజలందరికి తాము అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామని ఆమె ఒక ప్రకటనలో కోరారు.

# ఐటిడిఎపివో సిసిపై ప్రశంసల జల్లు



చింతూరు జూలై 20 ప్రభాతవార్త

చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య వద్ద సిసిగా పనిచేస్తున్న పవన్ వర్మపై శనివారం ప్రసంసల జల్లు కురిసింది. భారీ వర్షాలతో వాగులు ఉప్పొంగి రహదారులు నీటమునిగాయి. భారీ వర్షం కురుస్తుంది. కొండపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు కె.సీత, శ్యామల సమ్మక్క అనే ఇద్దరు గర్బవతులు చింతూరు ఆసుపత్రికి వచ్చే ప్రయత్నంలో వాగు ఉప్పొంగి నిలిచిపోయారు. దాంతో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి సమాచారం అందించారు. పివో ఆదేశాలతో క్షణాల్లో స్పందించిన సిసి అంబులెన్స్ తీసుకోని సోకిలేరు వద్దకు చేరుకొని, వారిని పడవ ద్వారా చింతూరు వైపు తరలించి,అక్కడ నుండి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.చిన్న పని అయినా మానవత్వంతో సకాలంలో పవన్ స్పందించిన తీరు పలువురి మన్ననలు పొందింది.దాంతో ఆయనపై పలువురు ప్రశంసలు కురిపించారు.ఈ వీడిలో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గర్భిణులను ఆసుపత్రికి తరలింపు



## వరదల భయంతో ముందస్తు చర్యలు

చింతూరు జూలై 20 ప్రభాతవార్త

వరదల భయంతో ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముంపు ప్రాంతాల్లోల ఉన్న గర్భిణి స్త్రీలను ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు డిప్యూటిడి డియం అండ్‌హెచ్‌ఓ పుల్లయ్య తెలిపారు. నాలుగు మండలాల్లో దాదాపు 227 మంది గర్భిణిలను గుర్తించామని వారిలో కోతుల గుట్ట ఆసుపత్రికి 15మందిని,చింతూరు ఏరియా ఆసుపత్రికి 28 మంది తరలించాలమని వరదల తీవ్రతను బట్టి మండల స్దాయి అధికారులత సహకారంతో ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రజలు కూడా వైద్యాధికారులకు సహకరించి ముందస్తుగా గర్భిణిలు ఆసుపత్రులకు తరలిరావాలని ఆయన కోరారు.

# భారీ వర్షాలకు కొట్టుకు పోయిన జాతీయ రహదారి 326

## ఎపి-ఒరిస్సాల మధ్య నిలిచిపోయిన రాకపోకలు -అధికారుల అవగాహన లోపం -గుత్తేదారు సంస్థ ఇష్టారాజ్యం -వరద నీటితో నిండిపోయిన ఆశ్రమ పాఠశాల -ప్రజలకు శాపంగా మారే ప్రమాదం!



చింతూరు జూలై 20 ప్రభాతవార్త

భారీ వర్షాలకు చింతూరు మండలం కల్లేరు వద్ద జాతీయ రహదారి యన్.హెచ్. 326 కొట్టుకోని పోయింది. దాంతో ఎపి-ఒరిస్సా-తెలంగాణా మధ్య రహదారి సౌకర్యం లేకుండా పోయింది. శుక్రవారం అర్ధరాత్రి రోడ్డు కొట్టుకోని పోవటంతో వందలాది వాహనాలు నిలిచిపోయాయి.రహదారి నిర్మాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యల్లో అధికారుల అవగాహన లోపం కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. అధికారులకు అవగాహన లేకపోవటంతో గుత్తేదారు సంస్ద ఇష్టా రాజ్యంగా పనులను చేపడుతుంది. దాంతో కొద్దిపాటి వర్షాలకే జాతీయ రహదారి కొట్టుకోని పోగా, కల్లేరు ఆశ్రమ పాఠశాల మొత్తం వరదనీటితో నిండిపోయి చెరువును తలపించింది. ఈ ఘటన శనివారం చోటుచేసుకుంది. దీనికి ప్రధాన కారణం రహదారి నిర్మాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ముందస్తు చేపట్టిన సర్వేలపై దృష్టిసారించకుండానే సంబంధిత శాఖ అధికారులు డిపిఆర్‌లు తయారుచేయటంతో కొండనాలుకకు మందెస్తె ఉన్న నాలుక ఊడినట్టు ఉంది పరిస్దితి. చింతూరు నుంచి కుయుగూరు కల్లేరు మీదుగా ఒరిస్సా వరకు దాదాపు 8.5కిలోమీటర్ల డబుల్ రోడ్డు ఉంది. ఈ రహదారిని దాదాపు 2006లో నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఎపిలో రాష్ట్ర విభజన తరువాత అప్పటి టిడిపి ప్రభుత్వం ఎర్పడిన తరువాత సీలేరు నదిపై వంతెన నిర్మాణాన్ని పూర్తి చేసి ఎపి-ఒరిస్సా మధ్య రహదారి సౌకర్యాన్ని కల్పించారు. దాంతో వందలాది కిలోమీటర్ల దూరం తగ్గటంతో ఈ మార్గంపై నిత్యం రద్దీ పెరుగుతూనే ఉంది. ఈ రహదారి నిర్మాణ సమయంలో కుయుగూరు వంతెనపై అప్పట్లో ఉన్న పాత వంతెన ప్రక్కన మరో వంతెన నిర్మించారు. ఈ వంతెన 2006లో వచ్చిన వరదల్లో మునిగిపోయింది. కాని రోడ్డు మాత్రం ఎక్కడా దెబ్బతినలేదు. గత 2022 వరదలను దృష్టిలో పెట్టుకోని యన్.హెచ్ 236పేరుతో మళ్ళీ కొత్త రోడ్డుతో పాటు కుయుగూరు వాగుపై మరో వంతెన నిర్మించేలా దాదాపు రూ.83కోట్లతో అంచనాలు రూపొందించారు. పనులను దక్కించుకున్న ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన గుత్తేదారు సంస్ద రహదారి నిర్మాణ పనులను మొదలుపెట్టింది. అయితె సంబంధి ఇంజనీరింగ్ అధికారులు డిపిఆర్‌లు తయారు చేసేటప్పుడు పూర్తి స్దాయిలో సర్వేలు చేయకుండా, అవగాహన లోపంతో డిపిఆర్‌లు తయారుచేసినట్టు పరిస్దితి కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. మరో ట్విస్టు ఎంటి అంటె కొత్తరోడ్డు పోలవరం లెవల్స్, వరద ముంపును దృష్టిలో పెట్టుకొని మలుపులు లేకుండా నిర్మించాల్సి ఉండగా కుయుగూరు గ్రామ సమీపంలో పాత రోడ్డు నుండి కూడివైపుకు రోడ్డు మరలుతున్న ప్రదేశంలో కొత్తరోడ్డు, పాత రోడ్డుకు దిగువన ఉంది.కాస్త భారీ వర్షాలు వస్తె రోడ్డు మునగటం ఖాయం. దీనిపై స్దానికులు పెదవి విరుస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి స్దానికులు, వాటిపై అవగాహన ఉన్న వారితో మాట్లాడి తమ ఇంజనీరింగ్ ఆలోచలను జోడిస్తె కోట్లు వెచ్చించి నిర్మిస్తున్న రోడ్డు పది కాలాలపాటు పదిమందికి ఉపయోగ పడుతుంది, లేదంటె కోట్ల రూయాల సోమ్ము బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. మరి సంబంధిత అధికారులు దానిపై దృష్టి పెట్టాలని కోరుతూ ప్రభాతవార్త ఈ ప్రత్యేక కధనం.



# మన్యంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రమాదకరంగా మారిన గెడ్డలు, వాగులు, వంకలు

## వరిపంట పొలాలన్నీ నిండిన వర్షపునీరు -ఉధృతంగా ప్రవహిస్తున్న మత్స్యగెడ్డ, రాయిగెడ్డ, రాళ్లగెడ్డ -లోతట్టు గిరిజన గ్రామాలకు తెలిన రాకపోకలు

పాడేరు, జూలై 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో గతవారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గెడ్డలు, వాగులు, వంకలు వరదనీటితో ఉధృతంగా ప్రవహిస్తూ లోతట్టు గిరిజనగ్రామాలకు రాకపోకలు స్థంబించుకుపోయాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మన్యంలో ఉన్న వరిపంట పొలాలన్నీ వర్షపునీటతో నిండి కళకళాడుతున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రాళ్లగెడ్డ ఉధృతంగా ప్రవహిస్తూ ఉండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో గ్రామాల మధ్య సంబందాలు తెగి పోయా యి. ఇరడాపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న పలు గ్రామాలకు రవాణా సదుపాయాలు స్తంభించుకుపోయాయి. రాయిగెడ్డ వంతెనపై నుంచి ఉధృతంగా వరదనీరు పొంగిపొర్లుతూ ప్రమాదకరంగా ఉంది.దీంతో గత రెండు రోజులగా గ్రామాలకు రాకపోకలు స్థంబించుకుపోయాయి. రాయిగెడ్డ ప్రవాహంకు ఆను కొన ఇఉన్న గ్రామాల గిరిజనులు అప్రమత్తంగా ఉండాల్సి ఉంది, లేదంటే గెడ్డదాటేందుకు ఎవరైనా సాహసిస్తే వరదనీటి ప్రవాహానికి కొట్టుకుపోయే ప్రమాదం ఉంది.అలాగే ఏజెన్సీలో ముఖ్య ప్రధాన మత్స్యగెడ్డ తీవ్ర ఉధృతంగా ప్రవహిస్తూ ఉంది.దీంతో మత్యగెడ్డ మత్స్యగెడ్డ ప్రవహిస్తున్న వాగు దారంతా ప్రమాదకరంగా వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తూ మత్స్యగెడ్డ ఉరకలేస్తూ ఉంది.అలాగే పాడేరు- జి.మాడుగుల రహదారికి మధ్యలో ఉన్న మత్స్యగెడ్డ వంతెనపై నుంచి వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరంగా ఉండటంతో వాహన రాకపోకలు స్థంబిం చుకుపోయాయి. మన్యంలో ఎన్నక ఏ గెడ్డను,,వాగును,వంకలను చూసినా వరదనీటి ఉధృత ప్రవాహంతో ప్రమాదంగా ప్రవహిస్తూ ఉన్నాయి.కొన్ని గ్రామాలు సైతం వరదనీటితో రహదారులు, వీధులు నిండి పోయి రోడ్లపై నుంచి వరదనీరు ప్రవమిస్తూ ఉన్నాయి.జి.మాడుగుల, చింతపల్లి,సీలేరు, పాడేరు,హుకుంపేట తదితర రహదారులన్నీ వర్షపునీటితో నిండి ఉన్నాయి.పాడేరు ఏజెన్సీలో కొత్తగా జాతీయరహదారి నిర్మాణ పనులు జరుగుతుండటంతో వర్షం కారణంగా ఆయా ప్రాంతాల రోడ్లన్నీ మట్టితో నిండి ప్రమాదకరంగా మారాయి.గడిచిన వారం రోజుల కురుస్తున్న భారీ వర్షాలతో మన్యంలో జనజీవనం స్థంభించుకుపోయింది.

### అల్లూరి జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు...

అల్లూరిసీతారామరాజు జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు ఈవిధంగా ఉన్నాయి.జిల్లా వ్యాప్తంగా ఉన్న 22 మండలాల్లో1565.8 మిల్లీమీటర్లు వర్షపాతంనమోదుకాగా జిల్లాలో 71.17 శాతం మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు అయి ంది.వీటి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.చింతూరు 206.2 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కాగా, మారేడిమిల్లి 132.6 మిల్లీమీటర్లు,ముంచంగిపుట్టు మండలంలో 106.4 మిల్లీమీటర్లు,పెదబయిలు 94.4మిల్లీమీటర్లు,వై.రామవరం90.6,రంపచోడవరం83.6,గంగవరం78.4,పాడేరు 77.8,అరకువేలీ 76.4,అడ్డతీగల 74.2,ఎటపాక 68.2,రాజవొమ్మంగి66.8,కూనవరం 66.4,జి.మాడుగుల 65.2, దేవీపట్నం 58.4,వరరామచంద్రపురం52.2,కొయ్యూరు 52,అనంతగిరి48.6,గూడెంకొత్తవీధి 40.2,దుంబ్రి గుడ 11.2,చింతపల్లి9.6,హుకుంపేట6.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు అయినట్టు అధికారులు పేర్కోన్నారు.

# నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ నుండి పడి వ్యక్తి మృతి

ఆరిలోవ, జూలై 20, ప్రభాతవార్త



నిర్మాణం జరుగుతున్న ఓ బిల్డింగ్‌లో పని చేస్తూ పాపారావు (42) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మూడో అంతస్తూ నుండి పడి శనివారం మృతిచెందిన ఘటన 9వ వార్డు విశాలాక్షినగర్ వెటన్నరీకాలనీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రౌతు పాపారావు అనే వ్యక్తి బిల్డింగ్ కాంట్రాక్టర్‌గా జీవనం సాగించేవాడు. వెటన్నరీ కాలనీలో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌లో మెటీరియల్స్ తరలించే లిఫ్ట్ మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు మూడో అంతస్తు నుండి కిందకి పడడంతో పాపారావు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఆరిలోవ సీఐ గోవిందరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

emtpy file:Layout 1 1/1/02 7:08 AM Page 1



## పక్కా భవనాలు మంజూరు చేయాలి : యుటిఎఫ్



ముంచంగిపుట్టు, జూలై 20, (ప్రభాతవార్త): అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం వనబసింగి పంచాయతీకి చెందిన టోంగికోట ఎంపీపీఎస్ పాఠశాల భవనం భారీ వర్షాలకు చెట్టు కూలి నేలమట్టమైన విషయం విధితమే. ఈ పాఠశాలను స్థానిక ముంచంగిపుట్ మండల యుటిఎఫ్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ అల్లూరి జిల్లా కార్యదర్శి మెశ్యా. ధర్మారావు మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా పక్కా భవనాలు లేని ప్రాథమిక పాఠశాలకు పక్కా భవనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాలను కూల్చివేసి తాత్కాలికంగా రేకుల షెడ్లలో బడులను ఏర్పాటు చేసి ఉన్నారని నాడు-నేడు ద్వారా పక్కా భవనాలు ఉన్న పాఠశాలలకు మాత్రమే మరమ్మతులు చేపట్టారని కాబట్టి పూర్తిగా భవనాలు లేని రేకుల షెడ్లలో నిర్వహిస్తున్న పాఠశాలలను గుర్తించి భవన సదుపాయం కల్పించాలని కోరారు. రేకులు షెడ్లలో నిర్వహిస్తున్న డి.కుమడ, పనస, లబడపుట్, అరబీరు, తర్లగూడ, జర్రెలపాదొర్, బుడపనస, జోడిగుమ్మ, కులబీరు, శిరగంపుట్, మినుములు పుట్, కిముడుపుట్, ముక్కిపుట్, డముకులడి, మొండిగుమ్మ, గొబ్బిరిపడ, కర్లపాదొర్, సుత్తిగూడ, కోడాపుట్ (ఎల్), లక్ష్మీపురం, దొరగుడ, గర్రం, డెంగ మజ్జిగుడ తదితర పాఠశాలలకు నూతన పాఠశాల భవనాలు నిర్మించి గిరిజన ప్రాంత విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండలం యుటిఎఫ్ ప్రెసిడెంట్ ఎస్ రాజు, ప్రధాన కార్యదర్శి ఎస్ గోపి, కోశాధికారి కే శ్రీనివాసమూర్తి, జిల్లా కార్యదర్శి కే సూర్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.



## నీట మునిగిన గండి పోచమ్మ ఆలయం

దేవీపట్నం,జూలై20, ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది.నీటి ప్రవాహము పెరగడంతో గండి పోచమ్మ ఆలయం పూర్తిగా నీట మునిగింది.అమ్మవారి ఆలయ గోపురాన్ని వరద తాకింది ఆలయంతో పాటు సమీపంలోని ఇల్లు నీట మునిగాయి. గోదావరికి వరద పెరగడంతో ఆలయ పరిసరాల ప్రాంతాల్లో అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తం చర్యలు తీసుకుంటున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ముందస్తుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే మత్స్యకారులు ఎవరు చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేసారు.

## అరచేతిలో ప్రాణం... తప్పదు ఈ ప్రయాణం



కొయ్యూరు, జులై 20, ప్రభాతవార్త: అరచేతిలో ప్రాణం పెట్టుకునే అయినా సరే ఆ గ్రామ గిరిజనులకు కొండ వాగు దాటి ప్రయాణం చేయాల్సిందే. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని శరబన్నపాలెం దరి కాలవ అవతల గల కంప రేగుల గ్రామ గిరిజనులకు ఏ చిన్న అవసరం వచ్చిన నిత్యవసర సరుకులకు కావాల్సి వచ్చిన దగ్గరలోని శరబన్నపాలెం రావాల్సిందే అయితే గతవారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు శరబన్నపాలెం గడ్డ పొంగి ప్రవహిస్తుంది. అయితేకంప రేగుల గ్రామానికి చెందిన రత్నం అనే మహిళ అత్యవసర పరిస్థితుల్లో నిత్యావసరకులకై శరబన్న పాలెం వచ్చి తిరుగు ప్రయాణంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడ్డ దాటడం సూపర్‌లను భయకంపితులకు గురిచేస్తుంది.



## నీట మునిగిన వరి పంట పొలాలు

ఆదుకోవాలని వేడుకుంటున్న వంతాడపల్లి రైతులు

గూడెం కొత్తవీధి, జులై 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయితీలోని వంతడాపల్లి గ్రామంలో వరి నాట్లు వేసిన పొలాలు వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. వంతడాపల్లి గ్రామానికి చెందిన రైతు కొంతులొంగి బొంజి బాబు తన పొలాన్ని శుక్రవారం ఉడిపించారు.రాత్రి కురిసిన భారీ వర్షానికి ఉడిచిన వరి నారు సైతం వరద ఉధృతికి కొట్టుకుపోయింది.పంట పొలాల గట్లు కొట్టుకుపోయాయి. దీంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి నారు మొత్తం కొట్టుకుపోయిందని,మళ్లీ కొత్తగా నాట్లు వేయటానికి నారు లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ విత్తనాలు కొత్తగా తెచ్చి మళ్లీ నారువేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వరి నారు కోల్పోయిన రైతులకు మళ్లీ విత్తనాలు మంజూరు చేయాలని రైతులు కోరారు.

## గాలివాన బీభత్సంతో ఇంటి పైకప్పు ధ్వంసం



ముంచంగి పుట్టు, జూలై 20(ప్రభాతవార్త): అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం జర్జుల పంచాయితీ పెద్దతమింగుల గ్రామం గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చాలావరకు ఆస్తి నష్టం జరిగింది. శనివారం తెల్లవారుజామున పెద్దతమింగుల గ్రామం లిగజ్జంగి నీనిగురు లి కు చెందిన ఇల్లు గాలివాన బీభత్సానికి ఇంటి పైకప్పు రేకులు గాలికి ఎగిరి కింద పడిపోవడంతో అవి పూర్తిగా ధ్వంసం అయింది ఇల్లు పూర్తిగా శిథిల వ్యవస్థకు చేరుకుంది. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ భర్త వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు లిశ్రీ పాంగి పద్మారావు ఆ గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.జరిగిన నష్టాన్ని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులతో పాటు గ్రామ సచివాల య కన్వీనర్ త్రినాథ్, రాంబాబు, జి ముకుందు, జి సుబ్బారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎం సాహసం.. నిలిచిన నిండు గర్భిణీ ప్రాణం

ప్రాణాలకు తెగించి గమ్యానికి చేర్చిన వైనం



గూడెం కొత్త వీధి, జూలై 20, ప్రభాతవార్త : మండలంలోని సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర దుప్పులవాడ సచివాలయం పరిధి లో గల సంఘం గూడ (చిన్న ఆహగ్రహరం)గ్రామము లో కొర్ర.లక్ష్మి (35) నిండు గర్భిణీ పురిటి నొప్పుల మొదలు కావడం తో సీలేరు వైద్యాధికారులు డా. ఎస్.కె.ఖాదర్ మస్తాన్ వలి, డా. కె.సౌమ్య, హెల్త్ సూపర్ వైజార్ యన్.త్రినాథ్ సూచనలు మేరకు ఏఎన్ఎం ముక్కలి.అరుణకుమారి ఆశా కార్యకర్త కిముడు.సుబ్బమ్మ కలసి కొర్ర. లక్ష్మి నీ డి.అగ్రహారం వేగం గా ప్రవహిస్తున్న గెడ్డ దాటించి సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నకు తరలించడానికి అప్పటికే ఐస్ గెడ్డ వద్ద రెండు చెట్లు రహదారికి అడ్డం గా పడిపోగా దారకొండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు తరలించడం జరిగినది. దీనితో ఏఎన్ఎం, ఆశా వర్కర్ ల సాహసాన్ని పలువురు కొనియాడుతున్నారు.

## వెలవెలబోయిన వారపు సంత



ముంచంగిపుట్టు ,జూలై 20: గడిచిన వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మారుమూల ప్రాంతాల్లో గడ్డలు వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామాలకు మండల కేంద్రాలతో సంబంధాలు తెగిపోవడంతో శనివారం మండల కేంద్రంలో జరిగిన వారపు సంత వెలవల పోయింది అటు కొనుగోలుదారులు వ్యాపారులు రాక సంత అంతా బోసిపోయింది. వర్షాలు దాటికి జనజీవనం అస్తవ్యస్తంగా మారడంతో వారపు సంతకు ఆశించిన స్థాయిలో కొనుగోలుదారులు అమ్మకం దారులు రాకపోవడంతో సంత అంతా వెలవల పోయింది. దోడి పుట్టు నర్సి పుట్టు వనబసింగి పేట మాలి పుట్టు తదితర గ్రామాల నుంచి వచ్చిన కూరగాయల వ్యాపారులు ఎటువంటి వ్యాపారం జరగకపోవడంతో నిరాశగా వెనుతిరిగారు. క్షణం కూడా విరామం లేకుండా ఏకధాటిగా వర్షం కురుస్తుండడంతో వారపు సంత మధ్యాహ్నం ఒంటి గంటకి ముగిసిపోయింది. మైదాన ప్రాంతాల నుండి వ్యాపారుల సైతం రాకపోవడంతో ఆశించిన స్థాయిలో వారపు సంతలో వ్యాపారం జరగకపోవడంతో సంతకు వచ్చిన కొంతమంది వ్యాపారులు వారు తెచ్చిన కిరాణా మరియు కూరగాయలు వంటి సరుకులను తిరిగి ఇంటికి తీసుకువెళ్లిపోయారు. తాము తెచ్చిన సరుకులకు కనీసం చార్జీలు కూడా రాకపోవడంతో వారంతా నిరాశతో వెనుతిరిగారు.

## ఇంటి గోడ కూలింది.. గుండె చెదిరింది



గూడెం కొత్తవీధి, జూలై 20, ప్రభాతవార్త : మండలంలోని వంచుల పంచాయితీ కొత్తపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అరడ తెల్లన్న దొర,అరడ రాములమ్మ దంపతుల రేకుల ఇల్లు గోడ కూలిపోయింది.వర్షానికి ఇటుకలు తడిసి గోడ శిథిలమైనట్లు తెలిపారు.గోడ కూలే సమ యంలో ఆ గదిలో ఎవరు నిద్రించకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తమకు సహాయం చేయాలని అరడా తెల్లన్నదొర,రాములమ్మ దంపతులు కోరుతున్నారు.



## రెండూ బోద కాళ్లు.. తుడవరా కన్నీళ్లు

పింఛన్ కై గిరి మహిళ ఎదురుచూపు

గూడెం కొత్తవీధి, జులై 20, ప్రభాతవార్త

మండలంలోని టంగుళ్ల గొంది గ్రామానికి చెందిన సిందేరి కొత్తే(65)తన రెండు కాళ్లుకు బోదకాలు రావడంతో నడవడానికి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పింఛన్ మంజూరు చేయాలని సచివాలయం సిబ్బందికి, వాలంటీర్లకు పలుమార్లు విజ్ఞాపనలు చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని ఆమె వాపోయింది.వృద్ధాప్యంతో ఉన్న నాకు వికలాంగ పెన్షన్ కాకపోయినా కనీసం వృద్ధాప్య పింఛన్ అయినా మంజూరు చేయాలని వేడుకున్నామని అధికారులు పింఛన్ మంజూరు చేయటంలో నిర్లక్ష్యం వహించారని వాపోయారు. నూతన ప్రభుత్వంలోనైనా తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని ఆమె దీనంగా వేడుకుంటున్నారు.

## డ్రైనేజీ కాలువలో మట్టి పూడిక తీత



డుంబ్రిగుడ రూరల్ , జూలై 20 ప్రభత వార్త : వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి శు క్రవారం రాత్రి నుంచి భారీ వర్షం రావడంతో డ్రైనేజీ కాలువలు నిండిపోయి, గ్రామంలో వరుసపు నీరు చొరబడి ఇళ్లల్లో నీరు చేరిపోయి ఇబ్బందుల పడుతున్నా మని గ్రామస్తులు పంచా యతీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన పంచాయతీ అధికారులు శనివారం ఉదయం డ్రైనేజీ కాలువలను మట్టి కొడుకు పై ఉండటంతో వాటిని తొలగించి వర్షపు నీరు గ్రామంలో చేరకుండా జాగ్రత్తలు పాటించి వాటిని శుభ్రం చేశారు. వీటిని పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ దుకాణదారులందరూ చెత్తబుట్టలను పెట్టుకొని వాటిలో చెత్తను ఉంచుకుని పంచాయతీ వాహనం వచ్చిన వెంటనే చెత్తను వాటిలో వేయాలని సూచించారు.



## వర్షానికి కూలిన ఇల్లు

డుంబ్రిగుడ , జూలై ప్రభాతవార్త : మండలంలోని శుభ పంచాయితీ దేవుడివలస గ్రామంలో వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి శుక్రవారం రాత్రి కుర్ర నారాయణ కానీ గిరిజనుడు ఇల్లు వర్షానికి కూలిపోయింది. దీంతో ఇంటి లోపల ఉన్న తిండి గింజలు ధాన్యం, జోడి, ఇతర సామాన్లు తడిసి ముద్దయింది అధికారులు స్పందించి తమకు నష్టపరిహారం చెల్లించాలని బాధిత గిరిజనుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కూలిన చెట్టు: మండలంలోని తూ ట0గి గ్రామ సమీపంలో గేదల బంధ రోడ్డు మార్గంలో భారీ వర్షానికి చెట్టు పడిపోయింది దీంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర అంతారం ఏర్పడింది. గమనించిన గ్రామస్తులు చెట్టును తొలగించడంతో రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకపోవడం తో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. దోమంగి గడ్డ పొంగి ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతారాయం ఏర్పడింది.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

అల్లూరి కలెక్టర్ దినేష్ కుమార్



డుంబ్రిగుడ రూరల్ జూలై20 ప్రభుత వార్త : విధి నిర్వహణలో ఉద్యోగస్తులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హెచ్చరించారు. శనివారం డుంబ్రిగూడ మండలంలో ఆకస్మితుగా పర్యటించిన నూతనంగా నిర్మాణం చేస్తున్న ఏకలవ్య పాఠశాలను సందర్శించి పరిశీలించారు. రెండు నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి గిరిజనులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. మందుల గదులను పరిసలించి రక్త నమూనాలను సేకరించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు కేటాయించిన బర్త్ హోమ్ హాలు వినియోగించుకోవాలని గర్భిణీలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత మీపై ఉందని అన్నారు. వైద్య సిబ్బంది అందరు. టు డైరీలు రాసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టు డైరీలు రాసి తమకు సమాచారం ఇచ్చేవరకు జీతలను నిలుపుదల చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ నంది వలస ఆశ్రమ పాఠశాల ను సందర్శించారు విద్యార్థుల చదువుపై హారతీశారు. పాఠశాల గదిలో వెళ్లి ఉపాధ్యాయుల అవతారం ఎత్తి విద్యార్థులకు విద్యాబోధన అందించారు. పుస్తకాలు చదివిస్తే ఏ విద్యార్థి కూడా సక్రమంగా పుస్తకాలు చదవకపోవడంతో విద్యాబోధన సక్రమంగా నిర్వహించడం లేదని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు పాఠశాలలో ఉండడం లేదని విద్యార్థులు చెప్పడంతో ఉపాధ్యాయుల పద్ధతి మార్చుకొని సక్రమంగా విద్యార్థులకు విద్యాబోధన అందించాలని ఆదేశించారు.విద్యార్థులకు సినిమాలు బాగా చూపిస్తున్నారు తప్ప విద్యాబోధన సక్రమంగా జరగడంలేదని ఆయన అన్నారు.



## బ్రిడ్జిలను త్వరితగతిన పూర్తి చేయాలి

ముంచంగిపుట్టు, జూలై 20 (ప్రభాతవార్త): అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయితీలో కొత్తగా నిర్మిస్తున్న బ్రిడ్జిలను వెంటనే పూర్తి చేయాలని,వర్షపు నీరు పోవడానికి డైవర్షన్ చేయాలని పీఎం జన్ మన్ స్కీమ్ ద్వారా బిడ్జీలు,రోడ్లు,మంజూరు చేసి నిర్మాణం చేయాలని సీపీఎం పార్టీ లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాధ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ లక్ష్మీపురం గ్రామ పంచాయితీ పరిధిలో 19 గ్రామలు ఉంటే 17 గ్రామాల్లో పీవిటిజీ గిరిజనులు జీవనం సాగిస్తున్నారని11 గ్రామాలకు బ్రిడ్జిలు అవసరం ఉందని వర్షాలు పడేతే రాకపోకలు స్తంభించి పోతాయని వారాల తరబడి మండల కేంద్రాన్నితో సంబంధాలు తెగిపోతాయని దీంతో ప్రజలు ఎటువంటి అవసరాలు వచ్చిన వాగులు దాటి మండల కేంద్రానికి చేరుకోవాలని పరిస్థితి ఏర్పడు తుందని ఆయన తెలిపారు,వ్యవసాయ పనులకు,అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వేళలన చాలా కష్టంగా ఉంటుందని గత ప్రభుత్వానికి స్పందనలో కలెక్టర్కుప్రాజెక్ట్ అధికారి వారికి, ప్రజాప్రతినిధులకు అనేక సార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోయిందని, కొత్త ప్రభుత్వం అయిన ప్రజల కష్టం గుర్తించి అవసరమైన ప్రాంతాల్లో రోడ్లు బిడ్జీలు మంజూరు చేసి నిర్మాణం చేయాలని త్రినాథ్ అధికారులను ప్రజాప్రతినిధులను కోరారు.

## కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం రావణ కాష్టం



మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,జూలై20,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన తర్వాత ఆంధ్రరాష్ట్రం రావణ కాష్టం గా మారిందని పాడేరు తాజా మాజీ ఎమ్మెల్యే,అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో ఆరోపించారు.శనివారం ఆమె వీడియో ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయం,అరాచకాలు, దాడులు, అఘాయిత్యాలు,విధ్వంసాలు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి కొనసాగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో చిన్నారులపై,మహిళలపై,అసహఇలు లపై జరుగుతున్న దాడులు చాలాదుర్మార్గం అని భాగ్యలక్ష్మి విమర్శించారు.రాష్ట్రం లి జరుగుతున్న సంఘటనలపై దాడులపై కూటమి ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం లో పాడేరు లో అమావారి ఉత్సవాల్లో తల్లిదండ్రులలో వచ్చిన ఆరేళ్ల చిన్నారిపై యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని,అలాగే గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో దళి యువతిపై అనుచిత వ్యాఖ్యలు చేసి వారిపై అతి డ్రైవర్ దాడి చేయడం అలాగే చేబ్రోలు లో 13 ఏళ్ల దళిత బాలికపై అఘాయిత్యానికి పాల్పడటం, అంతేకాకుండా ఆ బాలిక అనుమాన స్పద%శీ%గా మృతి చెందటం,అలాగే విజయవాడ నడిబొడ్డులో ఒక ఉన్మాది ఒక యువతిపై ప్రేమిస్తు వెంట పడుతూ ఉండగా తన అడ్డు పడగా తండ్రిపై దాడి చేసి చంపిన ఘటన చూశామన్నారు.

## ఘాట్ రోడ్లలో వాహనాలు నిషేధం

పాడేరు,జూలై20,ప్రభాతవార్త: జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు ఐదు ఘాట్ రోడ్లలో శనివారం నుండి భారీ వాహనాలు, బస్సులు, ప్రైవేటు జీపులు రవాణాను సాయంత్రం 07.00 నుండి ఉదయం 06.00 గంటల వరకు నిషేదిస్తూ జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ నిషేద ఉత్తర్వులు జారీ చేసారు. అందులో భాగంగా వడ్డాది, పాడేరు ఘాట్ రోడ్, పాడేరు, చింతపల్లి కొక్కరాపల్లి ఘాట్ రోడ్, డౌనూరు,లంబసింగి ఘాట్ రోడ్, రంపచోడవరం, చింతూరు, మారేడుమిల్లి ఘాట్ రోడ్, ఎస్.కోట, అరకు అనంతగిరి రోడ్ మొదలగు ఐదు ఘాట్ రోడ్లలో ఈ నిషేద ఉత్తర్వులు పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## విద్యుత్ సమస్యలుంటే వాట్సాప్ చేయండి



నర్సీపట్నం , జూలై 20:ప్రభాతవార్త: మీ ప్రాంతంలో విద్యుత్ సమస్య ఉంటే వెంటనే సంబంధిత సమస్యపై వాట్సాప్ కు సమాచారం ఇవ్వాలని ఏపీఇ పీడీసీఎల్ నర్సీపట్నం డివిజనల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యానందం తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ అధికారులు ఇందుకోసం వాట్సాప్ నెంబర్ కేటాయించారన్నారు. విద్యుత్ సమస్యలపై ఈ నెంబర్ కు వాట్సాప్ ద్వారా తెలియజేస్తే తక్షణం స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యుత్ సమస్యలపై వాట్సాప్ నెంబర్ 7382249881 ఎస్ఈ (ఆపరేషన్స్) తెలియజేయాలని కోరారు. భారీవర్షాల నేపథ్యంలో విద్యుత్ శాఖ కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సీపట్నం డివిజన్ కంట్రోల్ రూమ్ లో ఉన్న ఫోన్ నెంబర్ 9491030714కు సమాచారం తెలియచేయాలని వెల్లడించారు.



## నారుమడుల సంరక్షణ పై శ్రద్ధ

నర్సీపట్నం, జూలై 20:ప్రభాతవార్త : నర్సీపట్నం నుండలం గబ్బాదలో రైతు సేవా కేంద్రం పరిధిలో గల వరి నారుమడులను శనివారం నర్సీపట్నం వ్యవసాయ సహాయ సంచాలకులు టి.శ్రీదేవి పరిశీలించారు. గత వారం నుంచి కురుస్తున్న వర్షాలకు నారుమడులలో నీరు చేరుతున్నాయని, వీలైనంత త్వరగా నీరు బయటికి పోయేలా కాలువలు తీసుకోవాలని రైతులకు సూచించారు. రెండు మూడు రోజుల కన్నా ఎక్కువగా నీటిలో మునిగి ఉంటే నారు దెబ్బతినే అవకాశం ఉందని, ఆ పరిస్థితి రాకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. నీరు పూర్తిగా తీసి వర్షం తగ్గిన తరువాత 5 సెంట్లు నారుమడికి 2 కిలోల యూరియా, 1 కిలో పొటాష్ వేసుకోవాలని సూచించారు. ప్రధాన పొలంలో నాటడానికి వారం రోజులు ముందు సెంటు నారుమడికి 150 గ్రాములు కార్బోఫ్యూరాన్ గుళికలు వేసుకోవాలని సూచించారు. సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్ మందును విత్తనశుద్ధికి మరియు గెత్తంలో కలుపుకుని ప్రధాన పొలంలో వేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి. అప్పారావు, ఏఈఓ శ్రీహరి, గబ్బాడ వ్యవసాయ సహాయకులు వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

## రామారావు ఆధ్వర్యంలో భక్తులకు మిఠాయిలు పంపిణీ



గాజువాక,జులై 20,ప్రభాతవార్త : గురు పౌర్ణమి సందర్భంగా గాజువాక టీడీపీ సీనియర్ నాయకులు,ప్రముఖ గుత్తెదారుడు సాలాపు రామారావు ఆధ్వర్యంలో గిరి ప్రదర్శన లో పాల్గొన్న భక్తులకు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం సింహాచ లంలోని వరాహ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద భక్తులకు మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సాలాపు రామారావు మాట్లాడుతూ గత 12 సం నుంచి గురు పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదర్శనలో పాల్గొన్న భక్తులకు సేవకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గిరి ప్రదర్శనలో పాల్గొన్న భక్తులకు అనుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తులకు ప్రగాఢ విశ్వాసమన్నారు. డి వి సత్యారావు,వెంకటేశ్వరరావు,వెంకట రమణ,అప్పలనాయుడు,అడవివరం మాజీ సర్పంచి లండ వెంకట రమణ పాల్గొన్నారు.

## ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించండి



- సంయుక్త జిల్లా కలెక్టర్ భావన వశిష్ట్

పాడేరు,జూలై20, ప్రభాతవార్త: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు, గోదావరి, శభరి నదులకు రానున్న వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగమంతా సిద్ధంగా ఉండాలని సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట ఆదేశించారు. శనివారం తన చాంబర్‌లో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జేసి మాట్లాడుతూ, వరదలకు సంబంధించి మొదటి హెచ్చరిక రాగానే లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అందుకు గ్రామ స్థాయిలో సర్పంచ్, ఎంపిటిసి, పంచాయత్ కార్యదర్శి, విఆర్ఓ, స్థానిక పెద్దలతో కమిటీగా ఏర్పడి భాదితులను తరలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధ0గా మొబైల్ బృందాలు ఏర్పాటు చేసి సమాచార వ్యవస్థను మెరుగుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒక మొబైల్ అధికారి, జిసిసి నుండి, వైద్యారోగ్యశాఖ నుండి ఒక్కొక్కరు, ఇద్దరు, ముగ్గురు పోలీస్ సిబ్బందితో బృందం ఏర్పాటు చేయాలన్నారు. విహెచ్ఎఫ్, వైర్లెస్, రేడియో సెట్లు సిద్ధం చేయాలని, ట్రాక్టర్లు, బోట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. నాలుగు ముంపు మండలాలలో ఏడు గోదాములను గుర్తించడం జరిగిందని, ఆయా మండలాల ప్రజలకు ముందస్తు రేషన్ పంపిణీ చేయాలన్నారు. పశు మేత సిద్ధం చేయాలని, పంటలకు సంబంధిచిన సమాచారం సిద్ధం చేయాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణకు అవసరమైన సామగ్రిని సిద్ధం చేసుకోవాలన్నారు. ఇసుక మూతలు, స్టోన్ బెల్లీస్ రంపాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొనారు.

## ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలి



గాజువాక,జులై 20,ప్రభాతవార్త : అరిస్టాటిల్ ప్రకారం స్నేహం మూడు రకాలనీ ,అందులో మొదటిది - అవసరం కోసం చేసే స్నేహం అని, రెండవది- పరస్పర ఆధారితమైన స్నేహమని, మూడవది - విశాల సమాజ ప్రయోజనాల కోసం వ్యక్తులు కలసి మెలసి చేసే స్నేహం అని, ఇందులో మూడవ స్నేహాన్ని అంతా ఆచరించాలని మల్కాపురం సెయింట్ జోసెఫ్ చర్చి ఫాదర్ ప్రదీప్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం సెయింట్ ఆన్స్ ఫీస్ట్ సందర్భంగా ఆయన ముఖ్యవక్త గా ప్రసంగిస్తూ- ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ సామాజిక సేవకు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ కేస్లీన్, ఇతర సిస్టర్స్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## 22న పాడేరు శ్రీరాజరాజేశ్వరి శాకాంబరీ ఉత్సవం

పాడేరు,జూలై20,ప్రభాతవార్త: ఈనెల 22 వ తేదీ సోమవారం శ్రీ ఉమానీల కంటేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి శాకాంబరీ ఉత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు పేర్కొన్నారు.భక్తులకు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు భక్తులకు శాకాంబరీ అమ్మవారుగా దర్శనం ఇవ్వ నున్నారని కావునా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని అలాగే తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు కోరారు. ఆధ్యాత్మిక సభ్యులు ఉప్పల వెంకటరత్నం,కొట్టగుల్లి రామారావు,బాలన్న మాష్టర్,బాబురావు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద స్థాయికి డుడుమ జలాశయ నీటిమట్టం



ముంచంగిపుట్టు, జూలై 20 , ప్రభాతవార్త : ఆంధ్రా, ఒడిశా ఉమ్మడిగా నిర్వహిస్తున్న మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రానికి నీరు అందించే డుడుమ జలాశయం నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరుకుంది. గత కొద్దిరోజు లుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు సరిహద్దు గ్రామాల్లో ఉన్న వాగులు వంకలు పొంగి ప్రవహిస్తూ ఉండడంతో ఆయా ప్రాంతాల నుండి అధిక స్థాయిలో నీరు డుడుమ జలాశయానికి వచ్చి చేరడంతో నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరుకుంది. డుడుమ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం2590 అడుగులు కాగా శనివారం నాటికి 2589.5 అడుగులుగా నమోదయింది. దీంతో అప్రమత్తమైన జలాశయ సిబ్బంది ప్రాజెక్టు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి డుడుమ జలాశయం 7 నెంబర్ గేటును ఒక అడుగు పైకెత్తి వెయ్యి క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న బలిమెల జలాశయానికి నీటిని విడుదల చేస్తున్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం, 21 జూలై, 2024




## శ్రీవరహా లక్ష్మీనరసింహ స్వామివారి గిరిప్రదక్షిణ


9లో
సీఎంఆర్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ

ఏపీలో వర్షాలపై విపత్తుల నిర్వహణ శాఖ

## మంత్రి వంగలపూడి అనిత సమీక్ష


9లో

వందే భారత్ రైలులో

## తొలిసారి ప్రయాణిస్తున్న విశాఖ ఎంపీ శ్రీభరత్


9లో

శాస్త్రోక్తంగా

# గిరి ప్రదక్షిణ ప్రారంభం


9లో

అడుగులో అడుగేస్తూ... ఓం నమో నారసింహాయ అంటూ నామస్మరణ చేస్తూ తెల్లవారు జామున నుంచే ప్రారంభం -కిక్కిరిసిన రహదారులు, అడుగడుగునా సౌకర్యాలు.. -జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఆదేశాల మేరకు సేవలు భేష్

## విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి

టెలీ కాన్ఫరెన్స్‌లో మంత్రి గొట్టిపాటి రవికుమార్



విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త

వర్షాల ప్రభావంతో కలిగే విద్యుత్ ప్రమాదాలు విద్యుత్ అంతరాయాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని విద్యుత్ శాఖ సిబ్బందిని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. విద్యుత్ పునరుద్ధరణ చర్యలపై విద్యుత్ సిబ్బందికి అవసరమైన సూచనలిచ్చేందుకు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజ ఇమ్మడి సంస్థ డైరెక్టర్లు ఎస్ఈలు, ఈఈలతో టెలీ కాన్ఫరెన్స్‌లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ వర్షాల కారణంగా ఏర్పడిన విద్యుత్ అంతరాయాలను త్వరితగతిన పునరుద్ధరించాలని ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలకు విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండి సకాలంలో సేవలందించాలని మిగతా 9లో

## మాధవ్ సదన్‌లో బీజేపీ కార్యకర్తల సమావేశం

కార్యకర్తలకు అండగా ఉంటా : ఎంపీ సీఎం రమేష్


9లో

34, 35, 39 వార్డుల్లో

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పర్యటన

లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను కలిసి వారి సమస్యలపై ఆరా


9లో

పప్పల చలపతిరావుని పరామర్శించిన

## ఎంపీ రమేష్, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్


9లో

## గిరిప్రదక్షిణలో ఎమ్మెల్యే గంటా


9లో

గిరిప్రదక్షిణ భక్తులకు

## మజ్జిగ పంపిణీ చేసిన క్రెడాయ్


9లో

అధికారానికి 40రోజుల దూరమైతేనే

## తట్టుకోలేకపోతున్నారా జగన్మోహన్‌రెడ్డి..?

### ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా ఫైర్



విశాఖపట్నం జూలై 20, ప్రభాతవార్త

మీ దోపిడి పాలనకు విసుగు చెంది కదా ఆంధ్రప్రదేశ్ ప్రజలు చరిత్ర ఎరుగని తీర్పునిచ్చి మీకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు. ఆ ఘోర పరాభవాన్ని గుర్తు చేసుకుని కుమిలిపోతు న్నారా...? కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇంకా రెండు నెలలైనా కాలేదు ప్రజా తీర్పునకు కలత చెంది మొన్నటివరకూ హిమాలయాలకువెళ్లిపోతానన్న మీరేమో ఇప్పుడు రాష్ట్రపతి పాలన పెట్టాలని అడుగుతున్నారు. ఈ ఆత్మగా ఉన్న ఎంపీ మధ్యంతర ఎన్నికలు పెడితే మళ్ళీ మీ పార్టీ అధికారంలోకి వస్తుందని అంటున్నారు. మీ మానసిక పరిస్థితిని ఏ రకంగా మిగతా 9లో

## రాష్ట్రంలో శవరాజకీయాలు చేస్తున్న జగన్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్



విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త

రాష్ట్రంలో హత్యారాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ జగన్‌రెడ్డి అని రౌడీలను గుండాలను ప్రోత్సహించి వారి ద్వారా రాజకీయ పబ్బంనకు అలవాటు పడిన జగన్ రెడ్డి శవం ఎక్కడ దొరుకుతుందా ఎప్పుడూ రాజకీయం చేద్దామా అని ఆలోచన తప్ప ఏరోజు ప్రజా సమస్యలు పట్టించుకున్న పాపానా పోలేదని మాజీ శాసనసభ్యులు రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పార్లమెంట్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో జగన్‌రెడ్డి తీరును తూర్పార బెట్టారు. రషీద్ జిలాని వైసీపీ పార్టీ వారని రషీద్ హత్యకు జిలాని కారణమని వారి మిగతా 9లో



సింహాచలం గిరి ప్రదక్షిణ సందర్భంగా అప్పుఘర్, సింహాచలం వద్ద మెడికల్ క్యాంపులను నిర్వహించిన గీతం ఆసుపత్రి -విశాఖపట్నం, ప్రభాతవార్త

భారీ వర్షాలకు కొట్టుకు పోయిన

## జాతీయ రహదారి 326


5లో

### జీవీఎంసీ కమిషనర్‌గా సంపత్‌కుమార్

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

విశాఖ డీసీపీ-1గా

## అజితా వేజెండ్ల బాధ్యతల స్వీకరణ



విశాఖ క్రైం- ప్రభాతవార్త)

విశాఖ నగర శాంతిభద్రతల డీసీపీ-1గా అజితా వేజెండ్ల శనివారం బాధ్యతలు స్వీకరించారు. 2015 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన అజితా వేజెండ్ల పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీగా బాధ్యతలను నిర్వర్తించి, నగరానికి బదిలీపై వచ్చారు. గతంలో నగర ఎస్ఈబి ఎడిసిపిగా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడంతో పాటుగా పలు ముఖ్య బందోబస్తులకు నగరానికి విచ్చేసి విధులు నిర్వర్తించారు.

## ముగ్గురు మిలీషియా సభ్యుల అరెస్ట్


8లో

emtpy file:Layout 1 1/1/02 6:51 AM Page 1



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పాడేరు,జూలై20,(ప్రభాతవార్త:

రాష్ట్రంలో తుఫాను హెచ్చరికలు ఉన్న కారణంగా అధిక వర్షపాతం నమోదవుతున్న తరుణంలో మన గిరిజన ప్రాంతానికి గెడ్డలు, వాగులు పొంగి ప్రవహిస్తుందని అత్యవసర పరిస్థితులలో రాకపోకలు జరిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.భారీ వర్షాల వల్ల పంట నష్టం ఆస్తి నష్టం జరిగినచో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఈ విషయం పట్ల అధికారులు రైతులకు అండగా నిలబడాలని అయన కోరారు. వర్షాకాలంలో దోమల ప్రభావం గ్రామాలలో ఎక్కువగా ఉంటుందని దోమల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దోమ కాటు వల్ల వచ్చే డెంగ్యూ మలేరియా వంటి పలు వ్యాధులకు చికిత్స అందించడంలో ఎటువంటి ఆలస్యం చేయకుండా ఆశ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ మండల వైద్యాధికారులు తగు సలహాలు సూచనలు ఇస్తూ తగిన మందులు పంపిణీ చేయాలని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ ఆదేశించారు.

## వరి నారుమళ్ళలో సస్యరక్షణ యాజమాన్యం చేపట్టాలి



నక్కపల్లి, (ప్రభాత వార్త, జూలై 20 :

వరి నారుమళ్లలో సస్యరక్షణ యాజమాన్యం చేపట్టాలని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ అన్నారు. మండలంలో సుమారు 4400 ఎకరాలు వరి సాధారణ సాగు, దీనికి అనుగుణంగా విత్తనాలు వేసారు .మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి నారు మడుల క్షేత్ర పర్యటన మనబాలవానిపాలెం, దేవవరం. దొంకాడ ,గుల్లిపాడు గ్రామాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా పడుతున్న వర్షాలు ప్రస్తుత వరి నారుమడులకి ప్రాణం పోసిందని అన్నారు . ఇప్పటికే 10 నుంచి 20 రోజుల వయసులో చాలా చోట్ల నారుమడులు ఎదిగి ఉన్నాయని, కొన్ని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవ వుంటే బయటకి తీసేయాలన్నారు. ఈ క్షేత్ర పర్యటన లో ఏ ఈ ఓ సత్యనారాయణ, ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు రాజు, నాయుడు, రాకేష్, సాయి కుమారి, రజిత, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కన్యకాపరమేశ్వరి శతజయంతి ఉత్సవాలు



అనకాపల్లి, (ప్రభాత వార్త, జూలై 20 :

పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహంతో నగర సంకీర్తన, అమ్మవారి నామ సంకీర్తనలతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. రేజేటి రామాచార్యులు ఆధ్వర్యంలో గోపూజ, ప్రదక్షిణలు, అమ్మవారికి మూల విరాట్ కు పంచామృత అభిషేకం, నవకలశ స్నపనము, కార్యక్రమము, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాదములు ఘనంగా జరిగాయి. రేజేటి రామానాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ మండపంలో అమ్మవారికి 49 కలశములతో స్నపనము, అమ్మవారికి పంచామృత అభిషేకాలు శాంతి హోమం, వరంగల్ నిర్వహించారు. కాకినాడ వాస్తువులు నారాయణీ యం,అంత్యాక్షరిలో గిన్నిస్ బుక్ ఆఫ్ అవార్డు గ్రహీత గ్రంధి తాయారు నారాయణీయము ప్రవచనాలు భక్తులు ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో. ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి



ఆనందపురం, జులై 20, (ప్రభాతవార్త :

మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పీవివి ప్రసాదరావు పట్నాయిక్ కోరారు. శనివారం మండలంలోని లొడగలవానిపాలెం పంచాయితీ నేలతేరు పొలాల్లో బిజెపి నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు పట్నాయిక్ మాట్లాడుతూ చేతికి అందే దశలో నువ్వు పంట పూర్తిగా దెబ్బతిన్నదని, ఆ పంటతో పాటు మిరప, చిక్కుడు, ఆకుకూరల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు మీసాల రామునాయుడు మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు వెంటనే పంట నష్టాలను అంచనా వేసి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకుని వెళ్తే ప్రభుత్వం నుంచి పరిహారం అందడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూచిక బోర్డు వద్ద ముళ్ళ కంపలు తొలగింపు

వార్త కథనానికి స్పందన



ఆనందపురం జూలై 20, (ప్రభాతవార్త :

ఆనందపురం జంక్షన్ వద్ద పెందుర్తి వెళ్లే రూట్లో సూచిక బోర్డుని కప్పేసిన ముళ్ళకంపలను అధికారు లు తొలగించారు. శనివారం వార్త దినపత్రికలో ' రోడ్డు మార్గం సూచిక బోర్డును కప్పేసిన ముళ్ళకం పలు 'అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఈ మేరకు కంపల చెట్లను తొలగించడంతో సూచిక బోర్డు వాహన చోధకులకు స్పష్టంగా కనిపిస్తుంది. దీంతో వివరాలను వాహన చోధకులు తెలుసుకోగలుగుతున్నారు.

యానాద్రమ్మ అమ్మవారి పండుగకి ఏర్పాట్లు పూర్తి...

ఎలమంచిలి (ప్రభాత్ వార్త20:ఎలమంచిలి పట్టణంలో ఏఎస్ఆర్ కాలనీలో వేంచేసి ఉన్న యానాద్రమ్మ అమ్మవారి పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు తెల్లవారుజామునుండే భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నను న్నారు ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకమైన ఏర్పాట్లు నిర్వహించారు ఆలయం వద్ద విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు.

## యానాద్రమ్మ అమ్మవారి పండుగకి ఏర్పాట్లు పూర్తి



ఎలమంచిలి, (ప్రభాత వార్త 20:

ఎలమంచిలి పట్టణంలో ఏఎస్ఆర్ కాలనీలో వేంచేసి ఉన్న యానాద్రమ్మ అమ్మవారి పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు తెల్లవారుజామునుండే భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నను న్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకమైన ఏర్పాట్లు నిర్వహించారు ఆలయం వద్ద విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు.

## ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పుట్టినరోజు వేడుకలు



దేవీపట్నం,జూలై20,(ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూ రుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ మరిసెట్ల వెంకటేశ్వరరావు (బుజ్జి) ఆధ్వర్యంలో రంపచోడవరం నియోజవర్గం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి జన్మదినం పురస్కరించుకుని కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరి చెట్ల వెంకటేశ్వరరావు (బుజ్జి) మాట్లాడుతూ అతి చిన్న వయసులో రంపచోడవరం శాసనసభ్యులుగా బాధ్యతలను స్వీకరించిన తరువాత తొలి పుట్టిన రోజుని ఘనంగా జరుపుకోవడం జరిగిందని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోళ్ళ చంటిబాబు, రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శి మాగపు బాబురావు, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కేసవరపు చంద్రకుమార్(మీ పండు), పల్లపాటి నాగేశ్వరరావు, పిరుగాని ఏసు, కీర్తి గంగరాజు, ముచ్చు వీర వెంకట సత్యనారాయణ,గణిశెట్టి వీరబాబు, పూడిపల్లి శివ, పుట్టపల్లి మల్లేష్, అడబాల వెంకన్న, జనసేన నాయకులు కట్టుమూరు వీరబాబు, దివిటి ఆంజనేయులు,పోతుల గాంధీ, క్రరీ నాని, అయినవిల్లి భద్రం, బీజేపీ నాయకులు ఎరమళ్ళ లక్ష్మణరావు. మరియు కూటమి కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు..

## ఘనంగా ఎమ్మెల్యే శిరీషా దేవి జన్మదిన వేడుకలు



అడ్డతీగల,జులై 20,(ప్రభాతవార్త:

రంపచోడవరం నియోజవర్గం శాసనసభ్యురాలు ఎమ్మెల్యే శిరీషా దేవి జన్మదిన వేడుకలను ఎన్డిఏ కూటమి సభ్యుల ఆధ్వర్యంలో అడ్డతీగల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా అడ్డతీగల సీతపల్లి కూడలిలో ఎన్డీఏ కూటమి సభ్యులు కేక్ కట్ చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇటువంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. అనంతరం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పండా సతీష్,టిడిపి మండల మాజీ ప్రచార కార్యదర్శి నడిగట్ల రమేష్ బాబు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కింతాడ నాని బాబు, ఎస్ రాజా, పార్లమెంట్ యువజన విభాగం కార్యదర్శి తొట్టా ప్రసాద్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బేలెం సత్యనారాయణ, బి వీరారెడ్డి, ఎన్డీఏ కూటమి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. టిడిపి పార్టీ మండల నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిరీష దేవి పుట్టినరోజు వేడుకలను కృపా అనాధాశ్రమంలో వృద్ధుల చేతుల మీదగా కేక్ కటింగ్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అడ్డతీగల మండల టిడిపి మాజీ అధ్యక్షులు యడ్ల శ్రీనివాస్, అక్కపల్లి పండు, వీరలక్ష్మి, సత్యవతి, బోండ్ల ప్రభాకర్, మిర్తివాడ సూర్యారావు, గోపి, అడ్డతీగల మండల జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, బాబి ,కట్టా ప్రసాద్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వరదలను ఎదుర్కొటానికి సంసిద్ధంగా ఉండండి

– జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు,జూలై20,(ప్రభాతవార్త:

రుతు పవనాల ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, దానికి తోడు నదీ పరివాహక ప్రాంతాలలో ఎగువ నుండి నీరు వస్తున్నందున చింతూరు డివిజన్ పరిధిలో వరదలు వచ్చే అవకాసం ఉందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన సహాయ పునరావాస చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు, వరద ప్రభావిత మండలాల తహసిల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మొదటి హెచ్చరిక రాగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించటానికి బృందాలు రంగంలోకి దిగాలని, వారందరికీ అవగాహన కల్పించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. వసతి గృహాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వంటలకు అవసరమైన అన్ని సరుకులు సిద్ధం చేసుకోవాలన్నారు. చౌక ధరల దుకాణాలు కొన్ని ప్రాంతాలలో మునిగిపోయే అవకాశమున్నందున అటువంటి వాటిని గుర్తించి సరుకులు సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఇప్పటికే ఆమోదించిన 16 బోట్లను వెంటనే వినియోగంలోకి తీసుకు రావాలని, మంచి నీటి ప్యాకెట్లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చూడాలని ఎస్పి ని ఆదేశించారు. సెల్ టవర్ల సిగ్నల్స్ సరిగా వచ్చేలా చూడాలని జియో, ఎయిర్టెల్, బిఎస్ఎన్ఎల్ ప్రతినిధులకు సూచించారు. అదేవిధంగా ఎపి ఫైబర్ నుండి వైఫై అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాలికాయుతంగా విధులు నిర్వర్తించి అటువంటి, ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఘాట్ రోడ్లలో వాహనాలు నిషేధం

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు ఐదు ఘాట్ రోడ్లలో శనివారం నుండి భారీ వాహనాలు, బస్సులు, ప్రైవేటు జీపులు రవాణాను సాయంత్రం 07.00 నుండి ఉదయం 06.00 గంటల వరకు నిషేదిస్తూ జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ నిషేద ఉత్తర్వులు జారీ చేసారు. అందులో భాగంగా వడ్డాది ,పాడేరు ఘాట్ రోడ్, పాడేరు , చింతపల్లి కొక్కరాపల్లి ఘాట్ రోడ్, డౌనూరు ,లంబసింగి ఘాట్ రోడ్, రంపచోడవరం, చింతూరు , మారేడుమిల్లి ఘాట్ రోడ్, ఎస్.కోట, అరకు అనంతగిరి రోడ్ మొదలగు ఐదు ఘాట్ రోడ్లలో ఈ నిషేద ఉత్తర్వులు పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి జన్మదిన వేడుకలు



వి.ఆర్.పురం,జూలై 20,(ప్రభాతవార్త:

మండల కేంద్రం వి.ఆర్.పురంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ నివాస గృహంలో శనివారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా టిడిపి నాయకులు కేక్ కట్ చేసి ఒకరి కొకరు పంచుకున్నారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడారు. విద్యావంతురాలు శిరీషదేవి మన ఎమ్మెల్యేగా గెలవటం మన అదృష్టం అన్నారు. ఎమ్మెల్యే శిరీషదేవి ముంపు మండలాల సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. మన ఎమ్మెల్యే చొరవతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో నియోజక వర్గమంతా అభివృద్ధి దిశలో పాయనించబోతుందని రంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, బొర్రా నరసింహారావు, ముత్యాల చంద్రశేఖర్ రావు, ముత్యాల సిద్దు (సిద్దార్థ), జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




లక్ష్మీపురంలో ..

ఎటపాక, జూలై 20 ((ప్రభాత వార్త):

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు లక్ష్మీపురం పంచాయతీ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పళ్ళు మిఠాయిలు పంచుకున్నారు. పుట్టి రమేష్ కణితి మధు ఉండేటి రమేష్. మాట్లాడుతూ. 15 సంవత్సరాల తర్వాత ఎమ్మెల్యేగా రంపచోడవరం గడ్డపై తెలుగుదేశం జెండా ఎగరవేసిన గౌరవ ఎమ్మెల్యే శిరీష దేవి భాస్కర్ గారు. అని రంపచోడవరం నియోజవర్గ ప్రజలందరి మన్నలను పొందాలని. రాజకీయంగా భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని. నియోజకవర్గ ప్రజలందరి చల్లని దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా దైవాన్ని కోరుకున్నారు. కార్యక్రమంలో. జనసేన సతీష్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పణితి భూపతిరావు. కందుల కోటయ్య. తోటమల్ల వెంకటేష్ వాసంశెట్టి రామకృష్ణ. బొప్పని నరేష్, పెద్ద నాగయ్య, చిలుకూరు వెంకటేశ్వరరావు. కదులూరి రాము. సాగర్ భార్గవ్ కరీం మున్నా, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించండి

జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్



పాడేరు,జూలై20,(ప్రభాతవార్త:

దగ్గుతో బాధపడే వారిని గుర్తించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించా రు. క్షయ నివారణ పరీక్షలు పక్కాగా నిర్వహించాలని స్పష్టం చేశారు. క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. శనివారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది విస్తృతంగా గ్రామాల్లో పర్యటిం చాలని సూచించారు. అనారోగ్యంతో ఎవరైనా బాధపడితే వారికి అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ల్యాబ్ టెక్నీషియన్లు క్షయ నిర్ధారణ పరీక్షలను తప్పనిసరిగా నిర్వ హించాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్షయ నిర్ధారణ పరీక్షలు చేయాలని స్పష్టం చేశారు. క్షయ నిర్ధారణ జరిగితే తక్షణమే వైద్య సహాయం అందించాలన్నారు. డిఎంహెచ్ఓ డా. జమాల్ బాషా, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హేమలత, సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డా. విశ్వామిత్ర, పిహెచ్ సిల వైద్య ధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ మెగా డ్రైవ్‌ను వినియోగించుకోవాలి

ఆనందపురం, జూలై20, (ప్రభాత వార్త :

ఆధార్ మెగా డ్రైవ్ ను ప్రజలు వినియోగించు కోవాలని ఎంపీడీవో అప్పల నాయుడు కోరారు. మండలంలోని లొడగలవానిపాలెం సచివాలయంలో ప్రత్యేక క్యాంపుని ఏర్పాటు చేశామని, అక్కడ ఈ నెల 23 నుండి 27 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఐదు సంవత్సరాలు నిండిన వారు ఆధార్ బయోమెట్రిక్ చేయించుకోవాలని, అలాంటి వారు 10వ తరగతి పూర్తి అయిన వెంటనే ఒక సారి,18 సంవత్సరాలు దాటిన వెంటనే మరొక సారి బయోమెట్రిక్ చేయించు కోవాలని చెప్పారు. ఆ నిబంధనలు పాటించని వారి ఆధారాలు ఇన్ యాక్టివ్ అవుతాయని అప్పుడు హైదరాబాద్ లోని ప్రధాన కేంద్రానికి వెళ్ళ వలసి ఉంటుందని చెప్పారు. 25 ఏళ్లు దాటిన వారు ఇంతవరకు ఎటువంటి డాక్యుమెంట్లు అప్డేట్ చేయకపోతే ఓటరు కార్డు, బ్యాంకు పాస్ బుక్ తో ఆధార్ క్యాంప్ కు హాజరైతే డాక్యుమెంట్ అప్డేట్ చేయడం జరుగుతుందని చెప్పారు.

## అన్నవరం చప్టాకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు

వి.ఆర్.పురం, జూలై 20, (ప్రభాతవార్త:



కుంభ వృష్టి వర్షలకు కోతకు గురై కూలెందుకు సిద్ధంగా ఉన్న అన్నవరం లోలెవల్ చప్టకు శనివారం యుద్ధప్రాతిపదికన అధికారులు మరమత్తులు చేశారు.శుక్రవారం సంభందిత చప్టను పరిశీలించిన చింతూరు ఐటిడిఎ పిఒ కావూరి చైతన్య, తక్షణమే చప్టకు మరమత్తులు చేయాలని, సంభందిత అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. పిఒ ఆదేశాలతో చప్ట కోతకు గురైన ప్రదేశంలో జెసిబి సహాయంతో, రాళ్ళు, గ్రావెల్ తో కోతకు గురైన ప్రాంతాన్ని తహసీల్దార్ మౌలానా ఫాజిల్ పర్యవేక్షణలో పూడ్చి రాకపోకలను పునరుద్దరిం చారు. గత రెండేళ్ళ క్రితం నిర్మించిన సంభందిత చప్ట, నిర్మాణ దశలోనే అస్తవ్యస్తంగా నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. అధికారులు చేపించిన మరమత్తులతో నైనా, రానున్న రెండు నెలల్లో కురిసే భారీ వర్షాలకు, వరదలకు వరదలకు చప్ట నిలుస్తుందా అంటే, అది గ్యారంటీ లేదు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్.అండ్.బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లకు మరమ్మతులు



(నక్కపల్లి, (ప్రభాతవార్త):

తుపాను కారణంగా వీచిన గాలులకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి పలుచోట్ల ట్రాన్స్ఫార్మర్లు పాడవుగా విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి మండలంలోని చిన్న దొడ్డుగల్లు గ్రామంలో 100 కేవి ట్రాన్స్ఫార్మర్, చిన్న తీనార్ల గ్రామంలో 60 కే.వి ట్రాన్స్ఫార్మర్లు పాడయ్యాయి. ఇదే కాకుండా గునుపూడి గ్రామంలో గట్లపై ఉన్న విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి ఈ విషయాన్ని తెలుసుకున్న ఏఈ కృష్ణ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టేందుకు లైన్స్మెక్టర్ లను విద్యుత్ సిబ్బందిని సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన వాటి స్థానంలో హుటాహుటిన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడమే కాకుండా విద్యుత్తుకు ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టారు. విద్యుత్ సిబ్బంది స్పందించిన తీరును గ్రామస్తులు అభినందించారు. డి ఈ ఆదేశాల మేరకు ఏఈ కృష్ణ హుటాహుటిన పనులను చేపట్టారు.

## "రేవళ్లు"లో తుఫాన్‌కు కూలిన పెంకుటిల్లు



కొయ్యూరు, జులై 20, (ప్రభాతవార్త :

రెండు రోజులుగా ఎడతెరుపులేకుండా కురిసిన తుఫాన్ వర్షాలకు రేవళ్లు లో ఒక పెంకుటిల్లు నెలమట్టం అయ్యింది. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.కొయ్యూరు మండలం రేవళు లో జన్ని వరహాలమ్మ కు చెందిన పెంకుటిల్లు రెండు రోజుల వర్షానికి కూలీపోయినట్టు తహసీల్దార్ రాజేశ్వరరావు తెలిపారు. విఆర్ ఓ కూలిన ఇంటిని తనిఖీ చేసి వివరాలను నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.ఇంటి నష్టాన్ని అంచనా వేసి కలెక్టర్‌కు నివేదించునున్నట్టు తహసీల్దార్ తెలిపారు.

## రెండురోజులుగా పొంగిపోర్లుతున్న గెడ్డలు...!



వాగులతో స్తంభించిన .50గ్రామాలకు జనజీవనం..!

శరభన్నపాలెం, చింతపల్లి రూట్లలో నిలిచిన రాకపోకలు...

ఎటుపక్క వాహనాలు.. అటువైపే నిలిచిన వైనం..

కొయ్యూరు,జులై 20, (ప్రభాతవార్త :

అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా భారీ వర్షాలు కురవటంతో గెడ్డలు, వాగులు పొంగి పలు ప్రధాన రహదారుల రోడ్లు, వంతెనల పక్క డైవర్షన్లు కొట్టుకుపోయి పూర్తిగా జనజీవనం స్తంభించి దాదాపు 50గ్రామాలకు పైగా రాకపోకలు నిలిచిపోయాయి. ఈ భారీ వర్షాల ప్రభావంతో నడింపాలెం, మాకవరం-రామరాజుపాలెం ల మధ్య కొత్తగా నిర్మించే (బ్రిటీష్ కాలం నాటి వంతెనల పైన ) భారీ వంతెనల పక్క రోడ్డు డైవర్షన్లు పూర్తిగా కొట్టుకుపోవటంతో జనజీవనం స్తంభించింది. దింతో నర్సీపట్నం, పాడేరు డిపోల్లో నుండి నడిచే బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు ఎటు వైపు ఉన్నవి అటే నిలిచిపోయిన పరిస్థితి ఏర్పడింది.ఇదే పరిస్థితి లో కొయ్యూరు -కాకరపాడు వద్ద గెడ్డ వంతెన పై నుండి తుఫాన్ గెడ్డనీటి ప్రవాహం తో గెడ్డ ఉధృతికి వంతెన దాటివెళ్లే పరిస్థితి లేక పూర్తిగా రాకపోకలు నిలిచి ఎటు వైపు బస్సులుఅటే నిలిచిన పరిస్థితి నెలకొంది. దింతో మండల కేంద్రమైన కొయ్యూరు లో పనిచేసే ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర జనజీవనం ఎక్కడ వారక్కడే ఉండవల్సి వచ్చింది. శుక్రవారం తుఫాన్ ప్రభావం పెరిగి శనివారం సాయింత్రం వరకు ఆ పరిస్థితి ఉండటంతో గెడ్డల ఉధృతి తగ్గక రాకపోకలు నిలిచిపోయాయి. గెడ్డల ప్రవాహం వల్ల ఎటువంటి ప్రాణహాని లేదని, భారీ వర్షాలకు భారీగా వాణిజ్య పంటలకు నీటి నిల్వతో పంట దెబ్బతిన్నట్టు రెవిన్యూ అధికార్లు తెలిపారు.

అంతాడ -దేకురాయి రోడ్డు లో విరిగి పడిన కొండచరియాలు.

రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు విరిగిపడి పడటంతో నిత్యం రద్దీగా ఉండే అంతాడ - దేకురాయి మధ్య రోడ్డులో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ఇటీవలే ఆ గ్రామ సర్పంచ్ సుర్ల చంద్రరావు ప్రత్యేక చొరవ తీసుకొని జెసిబి సహాయంతో గోతులదేరిన ఆయా రోడ్డుమరమ్మత్తు చేయించగా, మరలా ఇదే రోడ్డుపై ఈ తుఫాన్ వర్షలకు ఇరుపక్కల కొండచరియలు విరిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.10గ్రామాల ప్రజలకు ఈ తుఫాన్‌తో ఇబ్బంది కలిగినట్టు ఆయా గ్రామాల ప్రజలు తెలియజేసారు. చిట్టింపాడు, మూలపేట, బుధరాళ్ల, చింతలపూడి తదితర రహదారులు ఈ వర్షాలకు బాగా శిథిలావస్థకు చేరినట్టు తెలిపారు.

## భక్తులకు ప్రసాదం పంపిణీ



(విశాఖపట్నం - (ప్రభాత వార్త):

గిరి ప్రదక్షిణ చేసిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. నరసింహ నగర్ వద్ద పి వి ఆర్ ప్రాజెక్ట్స్, శ్రీ శ్రావణి డేవలపర్స్ లకు చెందిన ప్రతినిధులు పి వి సి గుప్తా, రాజం నాయుడు పాల్గొని ప్రసాదం పంపిణీ చేశారు. సుమారు ఎనిమిది వేల మందికి అవసరమైన ప్రసాదం సిద్ధం చేశారు.

## విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు



కొయ్యూరు, జులై 20, (ప్రభాతవార్త :

విధులకు డుమ్మా కొట్టే ఎంతటి వారైనా సహించేది లేదని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్ కుమార్ అన్నారు. విధులకు గైరాహాజరైన సచివాలయ సెక్రటరీ, వేటనరీ అసిస్టెంట్ల ను డిఎల్పి ఓ పి ఎస్ కుమార్ షాకాజ్ నోటీసులు జారీ చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంతో ఉన్న సెక్రటరీ రెష్మ, వేటనరీ అసిస్టెంట్ దైవ రత్నంలకు జీతభత్యాలు నిలిపివేయాలని ఎంపీడీఓ సీతయ్య కు డిఎల్పిఓ ఆదేశించారు. కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ సచివాలయాన్ని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పి ఎస్ కుమార్ శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేసిన ఆయన విధులకు రాని సెక్రటరీ, వేటనరీ అసిస్టెంట్ లేని పరిస్థితి పై గైరహాజరైనట్టు గుర్తించారు. దింతో వారిపై తగు చర్యకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సిబ్బందితో సమీక్షా నిర్వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ, తాగునీటి వనరుల సక్రమ నిర్వహణ పై సమీక్షించారు. గ్రామ సచివాలయ స్థాయిలో మీ కోసం కార్యక్రమం నిర్వహణ, రికార్డుల నిర్వహణ కార్యాలయం లో చేపట్టే పలు పనులపై తగు సూచనలు జారీ చేశారు. రహదారి సౌకర్యం సరిగ్గాలేని పొర్లుబంద, ముల్లమెట్ట, తదితర గ్రామాలలో గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో వారిని బర్త్ వేయింటింగ్ హాల్స్ కు తరలించాలని ఏఎన్ఎం కు ఆదేశించారు. పంచాయతీ పరిధిలో శివారు గ్రామాలలో తరచుగా పర్యటించాలని, గ్రామస్తుల సమస్యలకు క్షత్రస్థాయిలో వారికీ సకాలంలో పరిష్కారం చూపాలని డిఎల్పిఓ పి ఎస్ కుమార్ ఆదేశించారు.

## ముగ్గురు మిలీషియా సభ్యులు అరెస్ట్



చింతూరు, జులై 20 (ప్రభాత వార్త: సిపిఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన ముగ్గురు మిలీషియా సభ్యులను చింతూరు పోలీసులు శనివారం అరెస్ట్ చెసినారు. రాహుల్ మీనా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కూంబింగ్ చేస్తున్న సీఫ్, స్పెషల్ పార్టీ పోలీసులకు అడవిలో తరస పడ్డారని, అదుపులోకి తీసుకొని విచారించగా మిలిషియా సభ్యులుగా తెలిసిందని, వరివద్ద నుండి కుక్కర్, గ్రానాడే, డిటోనేటర్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్ట్ చేసి కోర్టుకి తరలిస్తామని తెలులిపారు. సమావేశంలో సిఐ గజేందర, ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా..

సింహాచలం, జూలై 20 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహలక్ష్మీనృసింహస్వామివారి పుణ్యక్షేత్రం లో ఏటా ఆషాడ పౌర్ణమి నాడు గిరి ప్రదక్షిణ (గురుపున్నమి) ఉత్సవం నిర్వహిస్తారు. దీన్నే గిరి పౌర్ణమి అని కూడా అంటారు.వాయుగుండంతో వాతావరణం హెచ్చరిస్తున్న ,వర్షంతో తడిసి ముద్ద చేస్తున్న గిరి పౌర్ణమికి భక్తులు తగ్గలేదు. అప్పన్న పై విశ్వాసం ఉంటే అంతా స్వామివారే చూసుకుంటారు అని నమ్మకంతో గిరి ప్రదక్షిణకు భక్తులు సిద్ధపడ్డారు. పౌర్ణమికి ముందు రోజు చతుర్దశి రోజు మధ్యహ్నాం భక్తులంతా సింహచలంలోని తొలిపావంచా వద్ద కొబ్బరి కాయ కోటి గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తారు. ఈ ఉత్సవంలో భాగంగా పూల రథం ఊరేగింపు మరింత ఆకర్షణీయంగా భక్తులను ఆకట్టుకుంది. శనివారము మధ్యహ్నాం 3 గంటలకు స్వామి నిజనిత్య రూపాలతో కూడిన పుష్పరథంను అనువంశిక ధర్మకర్తల పి.అశోక్‌గజపతిరాజు, భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు, కార్యనిర్వహణధికారి శ్రీనివాసమూర్తి ఇఇ శ్రీనివాసరాజు, దేవస్థానం అధికారలు, సిబ్బంది కోబ్బరికాయ కోట్టి ప్రత్యేకపూజలు అనంతరం జెండా ఊపి ప్రారంభించారు.

### చల్లబడిన వాతావరణం..

మొన్నా, నిన్న వర్షం భారిగా కురిసినప్పటకి, ఆ సింహద్రినాధుని కరుణ కటాక్షం వలన వరుణుడు భక్తులపై కరుణ కురిపించి వలన భక్తుల ఉపశమనం పోందారు. కాళ్లకు చెప్పులు లేకుండా నడిచే భక్తులకు ఎండవల్ల బోబ్బలు ఎక్కే అవకాశాలు అధికం. అయితే ఉదయం యాత్ర ప్రారంభించిన భక్తులు మధ్యహ్నాం సగం యాత్ర పూర్తి చేసే సమయానికి వాతావరణం చల్లగా మారిపోవడంతో యాత్ర సులభతరం అయింది.

### అడుగడుగునా సౌకర్యాలు..

భక్తుకలు దారిపోడవునా తాగునీరు సరఫరా చేసేందుకు సింహచలం దేవస్థానం. జివిఎంసి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశాయి. ఇంకా అడవివరం, గోశాల, పాలు ప్రదేశాలలో పలు సేవ సంస్థలు లక్షమందికి బిస్కెట్లు, చాక్‌లెట్లు, టీ, వాటర్ ప్యాకెట్లను అందజేశారు. ప్రసాదాల ప్యాకెట్లు అందజేశారు. భారీస్థాయిలో భక్తులకు ప్రసాదాలను మంచినీటి అందజేశారు. సింహచలం గోశాల వద్ద ఎస్‌విఎల్ఎన్ వాకర్స్ క్లబ్, ఎస్ఎన్ఆర్ కల్యాణ మండపంలో యాజమాన్యం, సత్యసాయి భజన మండలి సభ్యలు తాగునీరు సరఫరా చేశారు.

## రాష్ట్రంలో శవరాజకీయాలు చేస్తున్న జగన్‌రెడ్డి

7వ పేజీ తరువాయి..

మధ్య సంవత్సరం నుంచి గొడవలు ఉన్న విషయం అక్కడ వారందరికీ తెలుసుకుని జగదీష్ అన్నారు. ఏడాది కిందట అప్పటి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వద్ద వాళ్ళు పంచాయితీ జరిగిందని వాళ్ళతో తేలక పోవడంతోనే ఈ హత్య జరిగిందని జగదీష్ స్పష్టం చేశారు. టిడిపి ఎప్పుడు ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉందని జగన్‌రెడ్డి ఉనికిని కాపాడుకోవడానికి శవరాజకీయాలు చేస్తున్నారని జగదీష్ వ్యక్తపరిచారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని 2019 నుంచి 2024 వరకు జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో జరిగిన హింస హత్యలు మానభంగాలు దోపిడీలు తెలుగుదేశం కార్యకర్తలను వెంటాడి చంపిన రోజులు ఉక్కేకు ఉన్నో టీడీపీ సానుభూతిపరులను వెంటాడి తరిమివేసిన విషయం గురించి క్వొరోజైనా జగన్ మాట్లాడారా..? శాంతిభద్రతల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌రెడ్డికి లేదని అన్నారు. సొంత చిన్నాన్న వివేకానంద రెడ్డి హత్యకు గురైనప్పుడు సుమారు 3వందలమంది తెలుగుదేశం పార్టీ శ్రేణులు హత్య గావించబడినప్పుడు జగన్‌రెడ్డికి రాష్ట్రపతి పాలన గురించి ఆలోచన రాలేదా..? ఇప్పుడు రాష్ట్రంలో 40రోజులు కూటమి ప్రభుత్వంలో సజావుగా పాలన జరుతుండటే శవరాజకీయాలు చేస్తూరాష్ట్రంలో హింసను ప్రేరేపించి జగన్‌రెడ్డి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వేగి వెంకటావు బోడ్డేడ మురళి మళ్ళ గణేష్ శిరం వెంకటలక్ష్మి, పెదపాటి కళ్యాణి కాండ్రేగుల సత్యనారాయణ మల్ల శివన్నారాయణ కుక్కల సత్యవేణి, సారిపల్లి శ్రీనివాసరావు పెంటకోట రమణదాసి వేణు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి..

7వ పేజీ తరువాయి..

ఆదేశించారు. వరద ప్రవాహానికి గురైన కుక్కునూరు, వేలేరుపాడు ప్రాంతాల పరిస్థితిపై ప్రత్యేకంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు వర్షాల కారణంగా తెగిపడిన విద్యుత్ వైర్లను, విద్యుత్ స్తంభాలను ట్రాన్స్‌ఫార్మర్లను సరిచేయడానికి అవసరమైన యంత్రాంగాన్ని పరికరాలను అందుబాటులో ఉంచుకొని సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని అధికారులను సూచించారు. విద్యుత్ సిబ్బంది సెలవులు తీసుకోకుండా సేవలందించాలన్నారు ఆదేవిధంగా ట్రాన్స్‌ఫార్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మ వలన కలిగేప్రమాదాలను నివారించేందుకు వాటి క్రింద ఏర్పాటు చేసిన సిమ్మెంటు దిమ్మల ఎత్తున పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ వైర్ల కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు అంతరాయాలకు సంబంధించి సమాచారాన్ని ప్రజల నుంచి తీసుకొనేందుకు కంట్రోల్ రూములను 24గంటు 7 అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కంట్రోల్ రూములు ఏర్పాటు ఏపీఈపీడీసీఎల్ సీయండి పృధ్వీతేజ్ ఇమ్మడి వినియోగదారుల నుంచి వచ్చే విద్యుత్ అంతరాయాల ఫిర్యాదులను సమస్యలను నమోదు చేసుకునేందుకు ఐదు సర్కిళ్లలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసామని ఏపీఈపీడీసీఎల్ సీయండి పృధ్వీతేజ్ తెలిపారు. తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు స్తంభాలపైన లైన్లపైన పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని వాటి సమాచారాన్ని టోల్ ఫ్రీ నం.8500001912 కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని సియండి విజ్ఞప్తి చేశారు.

### కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబరు...

టోల్‌ఫ్రీ నెంబర్ 1912, కార్పోరేట్ ఆఫీసు 9440816373, శ్రీకాకుళం 9490612633, విజయనగరం 9490610102, విశాఖపట్నం 7382299975, రాజమండ్రి 7382299960, ఏలూరు 9440902926

## మాధవ్ సదన్‌లో బీజేపీ కార్యకర్తల సమావేశం

అనకాపల్లి, జూలై 20, ప్రభాతవార్త

అనకాపల్లి మాధవ్ సదన్‌లో జరిగిన భారతీయజనతా పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో నా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. భాజాపాలో చేరి 5సంవత్సరాలు అయినప్పటికి భారత దేశంలో ఉన్న ప్రతి భారతీయ జనతా పార్టీ నాయకులు తెలిసే విధంగా పార్టీలో పని చేస్తున్నాను. సొంత గ్రామంలో కూడా పార్టీ ప్రతిష్టకు కృషి చేయడం జరిగిందన్నారు. విశాఖపటంలో ఎంపీ గా పోటీ చేయాలని కున్నప్పటికి భారతీయ జనతాపార్టీ ఆదేశాలకు మేరకు అనకాపల్లిలో పోటీ చేసానన్నారు. పార్టీ శ్రేణులు చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ప్రతి కార్యకర్త మన మన ప్రాంతంలో నాయకునిగా ఎదగడానికి కావలసిన పరిస్థితులను తెలుసుకుని ఎదగడానికి ప్రయత్నం చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ మార్క్ ను చూపించాలని గెలిపించే విధంగా ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర పెద్దలు సూచన మేరకుమన అందరూ పని చేయవలసి ఉంటున్నారు. పార్టీ గౌరవ ప్రధమైన స్థానంలో ఉండే టట్లు ప్రయత్నం చేస్తానన్నారు కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. భాజపా రాష్ట్ర సంఘటనా కార్యదర్శి నూకల మధుకర్ జీ మాట్లాడుతూ జాతీయ నాయకులు ఇచ్చిన ప్రతి కార్యక్రమాలు ముద్దంలో పోరాడిన పైనకులు గౌరవార్థం ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్‌దివస్ జరుపుకోవాలని కార్యకర్తలను సూచించారు. ప్రధాని మోదీ సూచన మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని కార్య కర్తలకు మధుకర్ జీ సూచించారు. ఏ సమస్యలు ఉన్న జిల్లా అధ్యక్షులు ద్వారా ఎంపీ సీఎం రమేష్ సహాయంతో పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రధాని సూచన మేరకు అమ్మ పేరుతో మొక్కను సీఎం రమేష్ నాటారు. ఈకార్యక్రమంలో పరమేశ్వరావు శ్రీరామమూర్తి, సురేంద్రమోహన్ పుట్టాగంగయ్య పొన్నగంటి అప్పారావు వర్మ కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## పప్పల చలపతిరావుని పరామర్శించిన..

యలమంచిలి, జూలై 20, ప్రభాతవార్త

మాజీ ఎంపీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు అనారోగ్య కారణంగా హాస్పిటల్లో చేరిన విషయం తెలుసుకొన్న అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ లు కేర్ హాస్పిటల్‌లో పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో మాట్లాడి ఇంకా మెరుగైన వైద్యం అందించవలసిన వైద్యులకు సూచించారు. పప్పల చలపతిరావు త్వరగా కోలుకోవాలి అని వరహాలక్ష్మినరసింహస్వామి వారిని వేడుకున్నారు అని తెలియజేశారు.

## 34, 35, 39 వార్డులో..

విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వలన దక్షిణ నియోజకవర్గం లో ప్రజలు అనేక సమస్యలను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కి విన్నవించారు. 34, 35, 39వార్డుల్లో ఆకస్మికంగా స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ పర్యటించారు. డ్రైనేజ్ సమస్యలు మంచి నీటిలో డ్రైనేజ్ కలుషితం వలు పోట్ల గుమికూడే స్థానికులను జబ్బుచులను గురియేయడం స్పీడ్ బ్రేకర్స్ త్రుంతాలేని కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని రైతు బజార్ ఆధునీకరించాలని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, కాలువలపై పలకలు ఏర్పాటు చేయాలని కోరుతూస్థానిక ప్రజలు అనేక సమస్యలను ఎమ్మెల్యే వంశీకృష్ణ పలు సమస్యలను వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అప్పటికప్పుడు పరిష్కారం కాని సమస్యలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో ఆయా వార్డుల టీడీపీ బీజేపీ జనసేన పార్టీ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీవరహ లక్ష్మీనరసింహ స్వామివారి గిరిప్రదక్షిణ

విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త

గురు పౌర్ణమి పురస్కరించుకుని ఆషాడ పౌర్ణమిసందర్భంగా సింహాచలం శ్రీవరహాలక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణకు ప్రతి సంవత్సరం లక్షలసంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షిణకు విచ్చేయుచుంటారు భక్తుల సౌకర్యార్థం సింహాచలం శ్రీవరహాలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం వద్ద సాయంత్రం 3గంటలనుంచి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని సింహాచలం ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ ఆధ్వర్యంలో ఫైన్ యాపిల్ కేసరి చక్కెర పొంగలి, బిస్కెట్ ప్యాకెట్లు టీ, బాదం పాలు, ప్రసాదాలు తయారు చేయించి పంపిణీ చేస్తున్నారు. ఈకార్యక్రమంలో సింహాచలం ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ డైరెక్టర్లు మావూరి పద్మావతి, మావూరి హారిక తదితరులు ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం లాగే శ్రీ వరహా నరసింహస్వామి వారి నమూనా ప్రతిమను ఏర్పాటు చేసి భక్తుల చందనం కూడా ఏర్పాటు చేశారు. ఈసమూనా ప్రతిమకు భక్తుల ఆదర్శణ నిలిచింది. భక్తులు అనేకమంది దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించి ఆనందోత్సాహాలతో గిరి ప్రదక్షిణ కొనసాగించు మన్నారు. ఈకార్యక్రమంలో సింహాచలం జనరల్ మేనేజర్ నాలు లింగమూర్తి పాల్గొన్నారు. ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో వరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.

## గిరిప్రదక్షిణలో ఎమ్మెల్యే గంటా..

సింహాచలం, జూలై 20, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం సింహాచలం గిరిప్రదక్షిణలో కుటుంబ సమేతంగా పొల్గొన్నారు. కొత్త ఘాట్ రోడ్డు వద్ద స్వామి వారి రథాన్నికొబ్బరికాయ కొట్టి ప్రారంబించారు. ప్రధాన అర్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి గంటా శ్రీనివాసరావు దంపతులను ఆశీర్వదించారు.ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని సింహాద్రి అప్పన్నను కోరుకున్నారు. గిరి ప్రదక్షిణ తిరిగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. దేవస్దానం ఇతర ప్రభుత్వ శాఖలు చేసి ఏర్పాట్ల గురించి ఇఓ ఎస్ శ్రీనివాసమూర్తి గంటాకు వివరించారు. గంటా సతీమణి శారద, కుమారుడు రవితేజ, టిడిపి నాయకుడు కోరాడ రాజబాబు, వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గిరిప్రదక్షిణ భక్తులకు..

విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త

క్రెడాయ్ విశాఖపట్నం మహిళా, యువజన విభాగం గిరిప్రదక్షిణ భక్తులకు మజ్జిగ పంపిణిచేసేందుకు ఆలోచనాత్మక కార్యక్రమాన్నినిర్వహించింది. సింహాచలం గిరిప్రదక్షిణ చేపట్టడం కొండ పుణ్యక్షేత్రం దయతో కూడిన ఈ చర్యవారికి చాలా అవసరమైన రిఫ్రెష్‌మెంట్‌ను అందించింది ఫెయిర్‌ఫీల్డ్‌మారియట్ హోటల్ దగ్గర భక్తులు.ఈ సమయంలో సింహాచలం దేవస్థానం భక్తులకు సేవచేయడం గౌరవగా భావిస్తున్నా మన్నారు. ఇది పవిత్రమైన పండుగ అని క్రెడాయ్ ఉమెన్స్ కో ఆర్డినేటర్ నీరజా జామీ అన్నారు. వింగ్.'మజ్జిగ అందించడం అనేది వారికిప్రశంసలను చూపించే మార్గం సంఘం'. వారి చొరవ విజయవంతంకావడంపట్ల క్రెడాయ్ సభ్యులు సంతోషించారు. 'ది గిరిప్రదక్షిణ' అనేది భక్తి, ఐక్యతకు సంబంధించినది. మా లక్ష్యం సహాయం మరియు మజ్జిగ అందించి భక్తులను ఆధ్యాత్మికయాత్రలో ప్రోత్సహిచండి' క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ గౌరవ కార్యదర్శి వి.శ్రీను అన్నారు. 'భక్తుల సంతోషకరమైన ముఖాలను చూడటం మా గొప్ప బహుమతి, మేము ఈ సంప్రదాయాన్ని కొనసాగించి, మన సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని ఆశిస్తున్నాను రాబోయే సంవత్సరాల్లో అన్నారాయన. యాత్రికులు దయతోఊడిన సంజ్ఞకు చాలా కృతజ్ఞతలు తెలిపారు. మజ్జిగ వారి తీర్థయాత్రను పూర్తిచేయడానికి వారికిసహాయపడిందన్నారు. ఇది నిజంగా హృదయపూర్వకంగా ఉంది. క్రెడాయ్ వంటి సంస్థలు మాకు సహాయం చేయడం చూడండి' అని ఒక భక్తుడు చెప్పాడు.వార దయ, మరియు సేవగణనీయమైన మార్పును తెచ్చిపెట్టింది.మహిళా విభాగం కార్యదర్శి కె.కిరణ్మయి క్రెడాయ్ విశాఖపట్నం, చాప్టర్ జాయింట్ సెక్రటరీలు,కంచేటి శ్రీనివాస్, పి.నరసింహారావు ఈకార్యక్రమంలో పాల్గొన్నారని క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ గౌరవ కార్యదర్శి వి.శ్రీను తెలిపారు.

## అధికారానికి 40రోజుల దూరమైతేనే ..

7వ పేజీ తరువాయి..

అర్థం చేసుకోవాలి...? రాష్ట్రంలో అరాచకాలు పెరిగిపోతున్నాయని 24న ఢీల్లీలో ధర్నా చేస్తానన్నా మీ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టున్నాయని అనిపించడం లేదా..? అరాచకానికికేరాఫ్ అడ్రస్‌గా అయిదేళ్ళు పాలించింది. మీరుసొంత రాజ్యాంగంతో స్వైర విహారం చేసి వందల సంఖ్యలో ప్రతిపక్ష నాయకులను కార్యకర్తల సహా అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్న చరిత్ర మీదే కరోనా సమయంలో మాస్కు అడిగిన పాపానికి విశాఖ దళిత డాక్టర్ సుధాకర్‌ను చనిపోయేంత వరకు వేధించారు. తూర్పు గోదావరి జిల్లాలో మీ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ ను చంపి డోర్ డెలివరి చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే మీరు చేసిన పాపాలు, పాతకాలకు అంతే లేదు. ప్రతపక్షనాయకుడిగా చంద్రబాబు నాయుడుకి ఇచ్చిన సఫారీ వాహనమే కదా మీకూ ఇచ్చింది. విజయనగరం నుంచి తాడేపల్లి వరకు 9గంటలు నిరాటంకంగా ప్రయాణించిన వాహనానికి ఎలాంటి సమస్య లేకపోయినా ఎక్కిన 10నిమిషాల్లో మీ సొంత ఫార్చ్యూనర్‌లోకి మారిపోయి ప్రభుత్వం పై బురద జల్లడాన్ని ప్రజలు గమనిస్తున్నారు ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం ప్రజా సమస్యలపై పోరాడండి ప్రజలు హర్షిస్తారు. అంతేగాని ఓటమిని జీర్ణించుకోలేక కుట్ర రాజకీయాలకు తెరలేపితే డబుల్ 11ఇచ్చిన ప్రజలు వచ్చేసారి మిమ్మల్ని సింగిల్ డిజిట్ 1కే పరిమితం చేస్తారు గుర్తుపెట్టుకోండి.

## ఏపీలో వర్షాలపై విపత్తుల నిర్వహణ శాఖ..

విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త

ఏపీలో వర్షాలపై విపత్తుల నిర్వాహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. గురువారం శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల కలెక్టర్లుతో వీడియో కన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఆయా జిల్లాలో వర్షాల ప్రభావం తాజా పరిస్థితిపై ఆమె ఆరా తీసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి అని వివరించారు. చెరువులు వాగులలో వరద ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు ఆదేశించారు.

## వందే భారత్ రైలులో..

విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త

వందే భరత్ రైలు సౌకర్యాలు పరిశీలించేందుకు ఎంపి అయిన తరువాత విజయవాడ నుంచి విశాఖ వందే భారత్ రైలులో తొలిసారి ప్రయాణిస్తున్న శ్రీభరత్ ఎమ్మెల్యే గాజువాక పల్లా శ్రీనివాస్ కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో టీడీపీ అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం చంద్రబాబుతో సమావేశంలో పాల్గొని విశాఖ వస్తున్న ఎంపీ శ్రీభరత్ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ఈసందర్భంగా ప్రయాణీకులు రైల్వే సిబ్బందితో వందే భారత్‌లో సౌకర్యాలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

## పెరుగుతున్న గోదావరి, శబరి నదుల ఉధృతి

### ఎడతెరుపులేని వర్షాలు -కొండ్రాజుపేట కాజ్‌వేపై వరదనీరు


కూనవరం, జూలై 20, ప్రభాతవార్త



గోదావరి, శబరి నదులు ఉధృతి పెరుగుతూనే ఉంది. నాలుగు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురవడంతో అల్లూరి జిల్లా విలీన మండలాల వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. శనివారం సాయంత్రానికి ఎగువ ప్రాంతమైన భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 35.5 అడుగుల వద్ద ప్రవహిస్తుంది. భారీ వర్షాల కారణంగా కూనవరం మండలంలోని అనేక వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొండ్రాజుపేట కాజ్‌వేపై వరదనీరు ప్రవహిస్తుండటంతో గిరిజన గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.ఒక వైపు వరద ఉధృతి వేరొక వైపు ఎడతెరిపిలేని వర్షాలతో ప్రజలు భీతిల్లుతున్నారు. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించింది. ఒకవైపు పెరుగుతున్న గోదావరి వరదలతో సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు ముందుగానే విలువైన వస్తువులను ట్రాక్టర్ల ద్వారా తరలించుకుంటున్నారు. మండలంలోని లోతట్టు గ్రామాల్లో నున్న వారు మెరకైన గ్రామాల్లో వేలాది రూపాయలతో ఇండ్లను అద్దెకు తీసుకుని వారి సామాగ్రిని ట్రాక్టర్ల ద్వారా తరలించుకుంటున్నారు. వరదల పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలు తెలుసుకుంటున్నారు. ఇంకా కొంత వరద పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తుండటంతో ప్రజలు భీతిల్లుతున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

## ఉత్తరాంధ్ర రెల్లి సభలో రెల్లీల పౌరుషాగ్నిని రగిలించాలి

జగదాంబ, జూలై 20, ప్రభాతవార్త



స్థానిక అల్లూరి విజ్ఞానకేంద్రంలో విశాఖ రెల్లికుల పెద్దలు, యువతీ, యువకులు ఆత్మీయ సభ జరిగింది. ఈ సభలో ప్రధానవర్త జాతీయ అధ్యక్షులు జాతీయ రెల్లికులాల సంక్షేమ సంఘం, సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులు జాతీయ సఫాయకర్మచారి ఆంధ్ర ఉమ్మడి (ఎన్ఎస్ఎల్ఆర్ఎస్) మాజీ సభ్యులు భూపతిఅప్పారావు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లా డుతూ ప్రస్తుతం మన రెల్లిజాతి గ్రూపు కులాల విషయంలో ప్రభుత్వవర్గాల్లో మన రెల్లిజనాభాను శూన్యంగా పరిగణించడం మనజాతికి ఎంతైనా భాధాకరమన్నారు. రాబోయే రెండు నెలల్లో మన ఉత్తరాంధ్రలో భారీ సమ్మేళనం ఏర్పాటు చేసి ప్రభుత్వానికి తెలియచేయాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సఫాయి కర్మచారి ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెల్సి విశాఖజిల్లాలో గల సఫాయికర్మాచారి అధ్యక్షులుగా బంగారి సింహాచలం (అప్పర్ రెల్లి వీధికి చెందిన) నియమాక పత్రాన్ని భూపతి అప్పారావు అందచేసారు. అలాగే సంధానకర్త ప్రముఖ న్యాయవాది శెట్టిశ్రీనివాసరావు మాట్లాడుతూ త్వరలో జరిగే ఉత్తరాంధ్ర సభకు అన్ని రెల్లివీధుల కులపెద్దలు, యువతీ,యువకులు తరలిరావాలని రెల్లీల పౌరుషాగ్నిని రగిలించి మన ఉనికిని కాపాడుకోవడానికి విశాఖ ఉత్తరాంధ్రరెల్లీలంతా హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వడ్డాది అప్పలరాజు ఐఆర్ఎస్ అడిషనల్ కమిషన్ ఆఫ్ ఇన్‌కంటాక్స్ (రిటైర్డ్), కస్తూరి వెంకట్రావు, మాడుగుల సత్యనారాయణ, చొక్కాకుల రాంబాబు, గౌరీశంకర్,న్యాయవాది టి.రవికుమార్, బండిశివ పాల్గొన్నారు.

## గిరిప్రదక్షిణ భక్తులకు ప్రసాద వితరణ



జగదాంబ, జూలై 20, ప్రభాతవార్త

జాతీయరహదారికి అనుకుని ఉన్న జివిఆర్ షెడ్ ముందు విశ్వాస్, భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ, ఝాన్సీ లక్ష్మీబాయి మహిళా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వందల దిగా తరలివస్తున్న గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులకు చక్కెర పొంగలి, పులిహోర, గోధుమ నూక ప్రసాదం, కొమ్ముసెనగలు, శక్తినిచ్చే పానీయం, మజ్జిగ, ఒళ్ళునొప్పులు రాకుండా మాత్రలు అందచేసారు.విశ్వాస్ సంస్థ వ్యవస్థాపకులు ఎంవిరావు, భారత్‌వికాస్‌ఫరిషత్ ప్రాంత అధ్యక్షులు వి.సన్యాసిరాజు ఇరుసంస్థల కమిటి సభ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందచేసిన దాతలకు శ్రీవరాహలక్ష్మి నరసింహ స్వామి వారి నిజరూప దర్శన చిత్రపటాన్ని అందచేసి ఎంవిరావు కృతజ్ఞతలు తెలిపారు.

## పిహెచ్‌సిలో రోగులకు రొట్టెలను పంపిణీ చేసిన టిడిపి నేతలు

రాజవొమ్మంగి, జూలై 20, ప్రభాతవార్త



రంపచోడవరం ఎమ్మెల్యే మిరి యాల శిరీషాదేవి పుట్టినరోజు సందర్భంగా శనివారం జెడ్డంగి పిహెచ్‌సిలో రోగులకు రొట్టెలు, పండ్లును పంపిణీ చేసారు. జెడ్డంగి పంచాయతీ రేవటి పాలెంలో కేక్‌ను కట్ చేసి బట్టలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అద్యక్షులు గణజాల తాతారావు, మాజీ పిహెచ్‌సి చైర్మన్ వాశంశెట్టి గంగాధర్, తెలుగు యువత మండల అద్యక్షులు బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, మాజీ సర్పంచ్ కోపూరి రత్నం, జడ్డంగి గ్రామ టిడిపి పార్టీ అద్యక్షులు పులిమెట్ల వెంకటరమణ, సీనియర్ నాయకులు ఎలిశెట్టి అప్పలరాజు (అప్పన్న), యువ నాయకులు తెడ్ల రాంబాబు, సాగిన చిన్నమ్ములు, కంటపురెడ్డి వీరబాబు (శ్రీను), గణజాల మల్లిఖార్జున్, మార్నిడి రామచక్రి, లాయర్ తెడ్ల శ్రీకాంత్, మంత్రిప్రగడ రాజారావు, గణజాల బాలగంగాధర్, మైలబోయిన గంగాభవాని, జనసేన మండల నాయకులు పోకల మల్లికాసులు, కాకర చినబాబు, బంగారు సత్యనారాయణ పాల్గొన్నారు. రాజవొమ్మంగి సచివాలయం వద్ధ మండల టిడిపి పార్టీ అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అద్యక్షతన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, బాస్కర్‌ల పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులతో కలిపి నిర్వ హించారు. కేక్‌ను కట్ చేసి పంపిణీ చేసారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, గొల్లపూడి పెద్దిరాజు, మాజీ సర్పంచ్ చీడిపల్లి అప్పారావు, ముప్పన కేశవ్, జెట్టి మధు, ముప్పన మోహన్, అనుదీప్, అంకం రవి, నోరి దత్తాత్రేయ, మరిచర్ల శ్రీను, అయినవల్లి యోహాన్, వెచ్చం లోవరాజు, పెద్దాడ నూకరాజు, బొర్రా రాజు, భారీ ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులపై కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలి

మాకవరపాలెం జూలై 20 ప్రభాతవార్త



మండల కేంద్రం మాకవరపాలెంలో జరుగుతున్న పారిశుధ్యం పనులను నర్సీపట్నం డిఎల్‌పిఓ మూర్తి పరిశీలించారు. ఈమేరకు శనివారం ప్రస్తుతం ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా మురికి కాలువలు సైతం చెత్తాచెదారంతో నిండిపోయాయి. దీంతో మాకవరపాలెం పంచాయితీ కార్యదర్శి బాలదొర పారిశుధ్యకార్మికులతో డ్రైనేజీల్లో పూడిక తీత పనులు చేపట్టారు. మండలంలో పలు గ్రామాల్లో జరుగుతున్న పరిశుధ్య పనులపై పంచాయితీ డివిజనల్ అధికారి నేరుగా పరిశీలించారు. దీనిలో భాగంగా మాకవరపాలె ంలో వారపుసంత(చేపలసంత)లో మురికి కాలువ పూడికతీత పనులు డిఎల్‌పిఓ పరిశీలించారు. ఈసందర్భంగా కార్యదర్శి పలు అధేశాలు జారీచేసారు. ప్రస్తుత వర్షాలు కారణ ంగా పారిశుధ్యం సరగాలేకుంటే దోమలు విపరీతంగా పెరిగి రోగాలు ప్రభలే అవకాసం ఉందన్నారు.అందువలన ప్రతీ పంచాయితీ పరిదిలో కార్యధర్శులు తప్పని సరిగా ప్రత్యేక శ్రద్దకనబరిచి పారిశుధ్య పనులు చేపట్టాలని అధేశించారు. కార్యక్రమంలో పంచాయితీ విస్తరణాధికారి సీతామహలక్ష్మి పాల్గొన్నారు.

## గ్రామాల్లో కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో అప్రమత్తంగా ఉండాలి

మాకవరపాలెం జూలై 20 ప్రభాతవార్త



పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటు లోనే ఉంటూ వర్షాలు పడుతున్న తరుణంలో అప్ర మత్తంగా ఉండాలని ఎంపిడిఓ చంద్రరావు అధేశిం చారు. ఈమేరకు శనివారం మండలపరిషత్ సమావేశ మందిరంలో ఇఓపి అర్‌డితో కలిసి పంచాయితీ కార్యదర్శులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా ప్రస్తుతం విస్తారంగా పడుతున్న వర్షాలు దృష్యా గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో చెరువులు, వాగులు పొంగిపొర్లినా వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతీ కార్యధర్శి గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నది జిల్లా కలెక్టర్ అదేశాలు ఉన్నట్లు తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం విష యంలో ఎప్పటికప్పుడు పనులు చేపట్టాలని ఎంపిడిఓ అధేశించారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ముందస్తు చర్యలు నిమిత్తం ఏర్పాచేసిన అత్యవసర సమావేశానికి 31పంచాయితీ కార్యధర్శులకు సుమారు 12మంది హాజరవడం కొసమెరుపు. పంచాయితీ విస్తరణాధికారి సీతామహలక్ష్మి పాల్గొన్నారు.

## ఉర్రూతలూగించిన భూషణ్‌బ్రదర్స్ సినీ సంగీత విభావరి

జగదాంబ, జూలై 20, ప్రభాతవార్త



అల్లూరి విజ్ఞానకేంద్రంలో భూషణ్ బ్రదర్స్ 32వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరి అందరిని ఉర్రూతలూగించింది. బంకపల్లి కుటుంబం రాజ్వేరివారి సంతానం ఫణి శశి ఉమా ముగ్గురు అన్నదమ్ములు భూపతి, ఫణి తనయులు, యుమునా గిరిజా, ఉమాతనయ, ఈటివి మహాసం గ్రామం ఫేమ్ హర్షిణి, జ్యోతి ఎంవిఆర్,కృష్ణంరాజు, బాబ్జి, ఆంజనేయ రెడ్డి సుబ్రహ్మణ్యం, సుజాత మంచి పాటలతో అందరిని అలరించారు. ముఖ్యఅతిధి లీడర్ సంపాదకుడు వివిరమణమూర్తి కుటుంబం అంతా గాయనీ, గాయకులు కావడం ఎంతో ఆనందంగా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నంది అవార్డుగ్రహీత కె.వెంకటేశ్వరరావు, సరస్వతి విద్యార్థి తన తండ్రి ఐవిఎల్ శాస్త్రిని గుర్తుచేసుకుంటునన్ను అతిధిగా పిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సరస్వతి విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఎంవిఆర్ స్వాగతం పలకగా, గాయకుడు భూపతిరావు వందనసమర్పణ చేసారు.

## గిరిప్రదక్షిణ భక్తులకు భోజన సదుపాయం

ఆరిలోవ, జూలై 20, ప్రభాతవార్త



జీవీయంసీ 12వ వార్డు పెదగదిలి ప్రాంతంలో ఉన్న శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో శనివారం ఆలయ, గ్రామ అధ్యక్షులు కోల బంగారయ్య ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ భక్తులకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. సుమారు 5వేల మందికి పైగా గిరి ప్రదక్షిణ భక్తులు స్వామివారి ప్రసాదం స్వీకరించారు.

## గిరిప్రదక్షిణ భక్తులకు ఆర్యవైశ్యుల ఫలహారం పంపిణి

జగదాంబ, జూలై 20, ప్రభాతవార్త

నగరంలో శనివారం జరిగిన సింహాచలం వరాహ నరసింహస్వామి గిరి ప్రదక్షిణ సందర్భంగా ఆర్యవైశ్య యువజనసంఘం విశాఖపట్నం ఆధ్వర్యంలో సీతమ్మధార మెయిన్‌రోడ్డు, హెచ్‌బికాలనీ లాస్ట్ బస్‌స్టాప్ వద్ద గల బాలాజీ ఫంక్షన్ హాల్ ఎదురుగా గిరిప్రదక్షన చేస్తున్న భక్తులు ఇడ్లీ, టామాటాబాత్, తీపి బూంది తదితర ఫలహారాలు అందించారు. శనివారం సాయంత్రం 5గంటల నుండి నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వ్యాపారవేత్త ఎఎస్ స్టీల్స్ అధినేత అనుమొలుశెట్టి మహేష్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సుమారు 150 కేజీల మినపప్పు సరిపడ ఇడ్లీరవ్వతో తయారుచేసిన సుమారు 50 వేల ఇడ్లీలు, 25 కేజీల బొంబాయిరవ్వతో తయారుచేఇసన టమాటాబాత్ భక్తులకు ఫలహారం వితరణ చేసారు. యువజన సంఘం అద్యక్షులు నల్లూరి నూకరాజు, కార్యదర్శిపూసర్ల సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## నాన్ షెడ్యూలు ఏరియా ఆదివాసీల కోసం ప్రత్యేక ఐటిడిఎ ఏర్పాటు చేయండి


### జాతీయ ఎస్టీ కమిషన్‌కు విదసం విజ్ఞప్తి

జగదాంబ, జూలై 20, ప్రభాతవార్త



రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ఆదివాసీల సంక్షేమం అభివృద్ధికోసం ఏర్పాటు చేసిన ఐటిడిఎ పథకాలునాన్ షెడ్యూలు ఏరియా ఆదివాసీలకు అందడం లేదని వారికోసం ప్రత్యేకంగా ఒక ఐటిడిఎ ఏర్పాటు చేయాలని విదసం నేతలు జాతీయ ఎస్టీకమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్‌ను కలిసి విజ్ఞప్తి చేసారు.విశాఖ పర్యటనలో ఉన్న హుస్సేన్ నాయక్‌ను శనివారం ఉదయం పోర్టు గెస్ట్‌హౌస్‌లోకలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా వెంకటరావు పలు ఆదివాసీ సమస్యలను కమిషన్‌కు వివరించారు. ఆదివాసీల జనాభా 50 శాతానికి కైగా ఉన్న గ్రామాలను ప్రత్యేక కేటగిరిగా గుర్తించి షెడ్యూల్ ఏరియా పంచాయతీకి వర్తించే హక్కులు కల్పించా ఆదివాసీల భూములకు రక్షణ కలిప ంచాలని తదితర సమస్యలతో కూడిన మెమోరాండం అందచేసారు. ఈ కార్యక్రమంలో ఈతలపాక సుజాత, జాజిఓంకార్, గుడివాడ ప్రసాద్, బూలభాస్కరరావు, రవిశేఖర్, మంగరాజు, మందశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పదివేల గుడ్డ సంచులు పంపిణి చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



జగదాంబ, జూలై 20, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా గుడ్డసంచులను, గుడ్డసంచులతోపాటు కాయగూరలను పంపిణీచేసారు. మహాఅన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు.జనప్రియఅధినేత వేణుగోపాల్ హాస్పిటల్‌లో భోజనాల పంపిణినిమిత్తం నెలలో ఏడురోజులపాటు భోజనాల పంపిణీకి సహకారాన్ని అందిస్తామన్నారు. లీడర్ పత్రికాధిపతి వివిరమణమూర్తి, 39వ కార్పొరేటర్ సాధిక్, టిడిపి, బిజెపి, జనసేనవార్డు ప్రెసిడెంట్లు,సంస్థ అద్యక్షుడు సూరాడ అప్పారావు, పాల్గొన్నారు.

## ప్రజా తీర్పు చూసైనా వైకాపాలో మార్పు రాలేదు

### - కిమిడి నాగార్జున



విజయనగరం, జూలై 20 ప్రభాతవార్త ప్రతినిధి : గత ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో విధ్వంసాలు, అరాచకాలు, పోలీసులను అడ్డం పెట్టుకుని కక్ష సాధింపు చర్యలతో అటవిక పాలన సాగిందని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ఎంతో మంది దళితులు, ముస్లింలు, బలహీన వర్గాల వారిపై దాడులు, హత్యలు జరిగినా కనీసం పట్టించుకోలేదని ఆక్షేపించారు. అలాంటిది ఇప్పుడు తగుదునమ్మా అంటూ ప్రజాస్వామ్య పద్దతిలో పాలన సాగిస్తున్న తెలుగుదేశం హయాంలో హింస రాజ్యమేలుతోందని జడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడటం విడ్డూరంగా ఉందని నాగార్జున ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పోలవరం, అమరావతి, భోగాపురం ఎయిర్పోర్ట్, వివిధ కంపెనీలను రాష్ట్రానికి రప్పించి పెట్టుబడులు పెట్టించే ప్రయత్నాలు, కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదింపులు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. ఇలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే వైకాపా లాంటి విధ్వంసకర పార్టీకి మనుగడ ఉండదనే భయంతో వైకాపా నాయకులు ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అందుకే వినుకొండలో జరిగిన ఇద్దరు వైకాపా కార్యకర్తల గొడవను తెలుగుదేశం పార్టీపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైకాపా నాయకులలో ఇప్పటికీ మార్పు రాకపోవడం శోచనీయమని ఈ సందర్భంగా నాగార్జున అన్నారు.

## సామాజిక తనిఖీ సమర్ధవంతంగా నిర్వహించండి



కురుపాం, జూలై 20 ప్రభాతవార్త : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన అభివృద్ధి పనులపై 17వ సామాజిక తనిఖీ మండలంలోని 23 పంచాయతీలలో సమర్ధవంతంగా నిర్వహించాలని ఎంపిడివో ఎస్.అప్పారావు కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ ఎపిఒ పి.బాలాజీ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందం, ఉపాధి హామీ సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిదులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, ఐటిడిఎ, పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఉపాధిహామీ పథకం వేతనదారులకు పనులు కల్పించినందుకు 16 కోట్ల 96లక్షల 59, 739 రూపాయలు మెటిరియల్ వర్క్స్ నిమిత్తం 19కోట్ల 95లక్షల 20,956 రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. దీనికి సంబందించిన సామాజిక తనిఖీ కోసం పంచాయతీ పరిధిలోనికి వచ్చే తనిఖీ బృందాలకు సమాచారం అందించేందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎపిడి సురేష్‌నాయుడు, ఎస్ఆర్పీలు దాసు, మాధవరావు, పంచాయతీరాజ్‌శాఖ ఏఈ నాగేశ్వరరావు, గిరిజన సంక్షేమశాఖ అధికారి రవికుమార్, ఈసీ మూర్తి, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా విద్యార్థులకు పోటీలు



లక్కవరపుకోట, జూలై 20 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయి బాబా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సుపథ నిర్వహణలో భారతీయ సంస్కార ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీలలో ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో వేదపఠనం పురుషసూక్తం విభాగంలో 11 మంది హనుమాన్ చాలీస్ పోటీలలో 58 మంది శ్రీమంద్రా మయణంలో 1 నుంచి ఐదోతరగతులకు బాలకాండల 27 మంది మిగిలి తరగతుల విద్యార్థులు బాల అయోధ్య అరణ్య కాండ 9,10 తరగతుల విద్యార్థులకు ప్రశ్నోత్తర రామాయణం శ్రీకృష్ణ చరితామృతంపై పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు గురుపౌర్ణమి రోజు అందజేస్తారని సుపద ఆశ్రమ నిర్వాహకులు అక్కాజోష్యుల శ్రీహరిశర్మ తెలిపారు. బారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా విద్యార్థి దశ నుంచి ఉన్నత విలువలు నేర్చే ఉద్దేశ్యంతో శ్రీషిరిడీ సాయిబాబా ఆలయ కమిటీ సహకారంతో సుపద కమిటీ సభ్యులు ఈ పోటీలు నిర్వహించారు.

## రసాయన ఎరువులు వాడితే భూసారం క్షీణిస్తుంది



పాచిపెంట, జూలై 20 ప్రభాతవార్త : మితిమీరిన రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం క్షీణించి పోతుందని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. భూమిలో జీవ వైవిద్యం నశించి వానపాములు ఆరుద్ర పురుగులు వంటి రైతుకు ఉపయోగపడే ఎన్నో రకాల జీవులు నశించి పోతున్నాయన్నారు. ఇలాంటి తరుణంలో నేలను సారవంతం చేయాలంటే ఏకైక మార్గం నవ ధాన్యాలు, పచ్చిరొట్ట విత్తనాలను సుమారు 15 చల్లుకుని పూతదశలో కలియ దున్నటం వల్ల నేలలో సేంద్రీయ కర్బనం పెరిగి పంట భూములు సారవంతమవుతాయన్నారు. పంటకు కావాల్సిన పోషకాలు లభించే ఆరోగ్యవంతమైన అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య ప్రతినిధులు శారద, యశోదమ్మ, శ్రీనివాస్, తిరుపతినాయుడు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పరిరక్షణ సేవా సమితి సభ్యులు 6వేలు వితరణ



గుర్ల, జూలై 20 ప్రభాతవార్త : భూపాలపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడు శీర కృష్ణకు దివ్యాంగుల పరిరక్షణ సమితి తరపున మెడికల్ ఖర్చుల నిమిత్తం ఆరు వేల రూపాయలు చెక్ రూపంలో సహాయం అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పరిరక్షణ సేవా సమితి వ్యవసాపకులు ఎన్.జేసుదాసు మాట్లాడుతూ సహాయం పొందిన దివ్యాంగుడు శీర కృష్ణకు 2012లో ఫైర్ యాక్సిడెంట్ కారణంగా అతని ఎడమ కాలు విరిగిపోవడం జరిగిందని తెలిపారు. విశాఖపట్నం కెజిహెచ్‌లో చికిత్స పొంది స్వల్పంగా బాగుపడింది. గుర్ల మండలం కమిటీ సభ్యుడిగా సంఘంతో కలిసి పని చేసి దివ్యాంగులకు సేవలు అందిస్తున్నాడు గత ఆరు నెలల కిందట అదే కాలు ఇన్ఫెక్షన్ కావటంతో విశాఖపట్నం కెజిహెచ్‌లో చికిత్స పొంది ఇంటి వద్దనే కదలకుండా నిస్సహాయ స్థితిలో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో మెడిసిన్ ఖర్చులు నిమిత్తం సంఘం కమిటీ సభ్యులందరూ చందాలు ఏర్పాటు చేసుకుని ఆరు వేల రూపాయల చెక్కురూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాండ్రంగి గోపాలరావు, కార్యనిర్వాహక కార్యదర్శి జె.రామారావు, అంధుల కన్వీనర్ కె.శ్యామలప్పడు పాల్గొన్నారు.

## 843 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం



గజపతినగరం, జూలై 20 ప్రభాతవార్త : మండలంలోని 843 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం రైతులు సాగు చేస్తున్నటు ఏడిఎ కె.మహరాజన తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా శనివారం గజపతినగరం సబ్‌డివిజన్ ఏడిఎ కె.మహరాజన్, వ్యవసాయ అధికారిణి సి.హెచ్ ధనలక్ష్మి పిడిశీల గ్రామం సందర్శించారు. భూసారం కోసం రైతుల పొలాల్లో వేసిన పచ్చిరొట్ట విత్తనాలు, పిఎండిఎస్ విత్తనాలు ముందుగా పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతుల సమక్షంలో 200 లీటర్ల దశపర్ని కసాయం తయారు చేసి విధానంపై అవగాహన కల్పించి, వాడే విధానం కూడా వివరించారు. ఒక ఎకరానికి లీటర్ల దశపర్ణి కసాయంకు వందల లీటర్ల నీటిని కలుపుకుని స్ప్రే చేయాలన్నారు. అన్ని రకాల పంటలలో రసం పీల్చు పురుగులు, దోమలు, చిన్న పురుగులు పెద్ద పురుగులు నివారణకి ద్రావణం బాగా ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మహరాజన్, ఏవో దనలక్ష్మి, సత్యవతి, సాయి, సుధా, సత్తిరాజు, పాండ్రంకి ప్రకాష్ రైతులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి



చీపురుపల్లి, జూలై 20 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించారు. త్వరలో జరగనున్న శాసనసభ సమావేశాల్లో పాల్గొనేందుకు అమరావతి బయలుదేరిన కిమిడి కళా వెంకట్రావు అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం చీపురుపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను చర్చించారు. ప్రదానంగా చీపురుపల్లిలో ఉన్నటువంటి సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వంద పండకల ఆసుపత్రి అవశ్యకతను ముఖ్యమంత్రికి వివరించారు. చీపురుపల్లి ఆర్ఇసిఎస్ సంస్థను కొనసాగించేదుకు సాధ్యసాధ్యాలను, ఈ ప్రాంతంలో ఆర్ఇసిఎస్ సంస్థ అవశ్యకతను అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడిన చీపురుపల్లిని ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఆర్ఇసిఎస్ కొనసాగించాల్సిన అవస్యకతను, గరివిడి, గుర్ల, మెరకముడిదాంలో సాగు,తాగునీటి సమస్యలకు శాశ్వత పూర్తి పరిష్కారం చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరినట్లు సమాచారం. తోటపల్లి కాలువలో పూడుకుపోయిన వ్యర్థాలను తొలగించుట కోసం పూర్తిస్థాయి సహకారం అందించాలన్నారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్లకు మంత్రి సంధ్యారాణి ఆదేశం



సాలూరు, జులై 20 ప్రభాతవార్త: వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి సంధ్యారాణి కలెక్టర్లను ఆదేశించారు. ప్రస్తుత వర్షాలు, పరిస్థితుల పట్ల ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్న ఆమె పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లా కలెక్టర్లతో మాట్లా డారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉంటూ అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చెయ్యాలని ఆమె సూచించారు. ప్రజలెవరూ గెడ్డలు, వాగులు దాటకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలు బయటకు వెళ్ళకుండా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని, మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శిధిల భవనాల్లో ఎవరూ ఉండకుండా చూడాలని, అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని సంధ్యారాణి ఆదేశించారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు




విజయనగరం, జులై 20 ప్రభాతవార్త ప్రతినిధి : సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వైద్యాధికారులు ఈ వ్యాధులు, విష జ్వరాలపై సంబంధిత సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. శనివారం జిల్లాలోని మెరకముడిదాం మండలంలో జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యాధుల నేపథ్యంలో ప్రజలకు కావాల్సిన సౌకర్యాలన్నింటినీ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సభ్యులు లేవనెత్తిన పలు సమస్యలకు సంబంధించి స్పందిస్తూ అధికారులకు తగిన సూచనలు చేశారు. మండలంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అధికారులంతా పనిచెయ్యాలని, ముఖ్యంగా గిరిజనులకు ఎలాంటి కష్టం, నష్టం రాకూడదని ఆయన ఆదేశించారు. ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి, ఎమ్పీటీసీలు, సర్పంచులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## దస్తావేజు రుసుము చెల్లించాలి



రామభద్రపురం, జూలై 20 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీలకు గత కొన్నేళ్ల నుంచి దస్తావేజు రుసుము చెలించకపోవడంతో గ్రామ పంచాయతీ ఆర్థికంగా గురవుతున్నాయని జిల్లా జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మజ్జి రాంబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకుని ఆ నిధులు తక్షణమే పంచాయతీలు జమ చేయాలని కోరారు. అలాగే గత ప్రభుత్వం మళ్ళించిన ఆర్థిక సంఘం నిధులు కూడా గ్రామ పంచాయతీ కార్యకర్తలకు జమ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డప్పలపూడి సర్పంచ్ వైకుంఠం విజయబాస్కరావు కూడా పాల్గొన్నారు.

## 200 మంది విద్యార్థులకు దంత పరీక్షలు



గరివిడి, జూలై 20 ప్రభాతవార్త : స్థానిక పశువైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 200 మంది విద్యార్థులు కళాశాల బోధన, బోదనేతర సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. దంత వైద్య నిపుణులు డాక్టర్ పి.నవీన్ వైద పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. జాతీయ సేవా పథకంలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని కళాశాల అసోసియేషన్ డీన్ డాక్టర్ మక్కేనశ్రీను పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.పి.వోలు డాక్టర్ షేక్ మస్తాన్ బి.డాక్టర్ కె.ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దంత వైద్యునికి కళాశాల యాజమాన్యం తరపున దుశ్శాలువతో సత్కరించారు.

## సీజనల్ వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండాలి

### - నగర పంచాయితీ కమిషనర్ బాలాజీ ప్రసాద్



నెల్లిమర్ల, జూలై 20 ప్రభాతవార్త : వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు సీజనల్ వ్యాధులు సోకకుండా నగర పంచాయితీ పారిశుద్య సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని నగర పంచాయతీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో ఆయన పారిశుద్య ఉద్యోగులు, సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమీషనర్ బాలాజీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు డెంగ్యూ, సీజనల్ వ్యాధులు సోకకుండా కాల్వల్లో ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేయడం, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని అన్నారు. నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్‌ను విడుదల చేయాలని అన్నారు. కాలువల్లో పేరుకు పోయిన మురుగును తొలగించేటప్పుడు పారిశుద్య కార్మికులు వ్యక్తిగత భద్రతా సామాగ్రి ధరించి విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి సచివాలయ పరిధిలో ఐదు బ్లాక్ స్పాట్స్ గుర్తించి సదరు వివరాలను శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ యాప్‌లో నమోదు చేయాలని అలాగే ఆ బ్లాక్ స్పాట్ల్‌ల నందు ప్రతి రోజు చెత్త తీయక ముందు, తీసిన తర్వాత ఫోటోలను తీసి అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనస్పెక్టర్ డి.ఉమాభాస్కర్, శానిటరీ సెక్రటరీలు, పారిశుద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి జనసైనికుడు సభ్యత్వం నమోదు చేసుకోవాలి



మక్కువ, జులై 20 ప్రభాతవార్త : సాలూరు నియోజకవర్గ జన సేన పార్టీ సమన్వయకర్త గేదెల రిషివర్ధన్ శనివారం మక్కువ మండల కేంద్రంలో జనసేన నాయకులకు కార్యకర్తలకు క్రియా శీలక సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్మమంలో రిషివర్ధన్ మాట్లాడుతూ జనసేన అదినేత పవన్ కల్యాన్ శ్రీకారం చుట్టిన ఈ అఆద్భుతమైన ప్రమాద బీమా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్ళాలనే అవగాహన కల్పించారు. గత ఏడాది ఆరు లక్షల మంది ఈ సభ్యత్వన్ని నమోదు చేయించుకున్నారని ఇప్పుడు సభ్యత్వ నమోదు సుమారు పది లక్షల అవుతాయని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధక్షుడు వెంపడాపు సుగుణేశ్వరరావు, బీసీ సెల్ కోఆర్డినేటర్ బోను పాపారావు, అల్లు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## అతిథి నిఘా..!



విజయనగరం, జులై 20 ప్రభాతవార్త ప్రతినిధి : విజయనగరం శాసనసభా నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులపై ఎమ్మెల్యే అదితి గజపతి రాజు ప్రత్యేక దృష్టి సారించారు. హంగూ, ఆర్భాటాలకు పోకుండా నియోజకవర్గాన్ని ఒక గాడిలో పెట్టాలని ఆమె యోచిస్తున్నారు. ఇందులో భాగంగానే గడచిన ఐదేళ్ళలో విజయనగరం శాసనసభా నియోజకవర్గంలో అసలేం జరిగిందనే దానిపై ఆమె నిఘా పెట్టారు. ఈ క్రమంలోనే ఆమె సంబంధిత వివరాలన్నింటినీ సేకరించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇప్పటికే కొంత సమాచారం సేకరించారు కూడా. నిజానికి గత ఐదేళ్ళలో నియోజకవర్గంలో జరిగిన వ్యవహారాలపై వివరాలు సేకరించిన ఆమె ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ప్రత్యేకించి అప్పటి అధికారుల్లో కొంత మంది వ్యవహరించిన తీరుపై ఆమె తీవ్ర అసంతృప్తి, అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేవలం అధికారులే కాదు. కొంత మంది నాయకులు, వారి అనుయాయులపై కూడా అదితి కన్నెర్ర చేస్తున్నారు. నియోజకవర్గంలో అదీ ఇదీ అనే తేడా లేకుండా కొంత మంది భూ కబ్జాలకు పాల్పడిన వైనంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ భూ కబ్జాల విషయంలో విపక్షమైనా, స్వపక్షమైనా ఊరుకునేది లేదని ఆమె కరాఖండీగా చెబుతున్నారు కూడా. ఎవరినైనా వదిలే ప్రసక్తే లేదని, ఇందులో తమ పార్టీకి చెందిన నాయకులు, కారకర్తలున్నా సహించేది లేదని ఆమె బాహాటంగానే చెబుతున్నారు. ఈ భూ కబ్జాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని రాబట్టే పనిలో ఉన్న ఆమె ఇప్పటికే సగానికి పైగా వివరాలను రాబట్టారు. అయితే, ఇలాంటి విషయాల్లో తొందరపడడం కంటే ఆచి తూచి వ్యవహరించి ఇలాంటి నిర్వాకాలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆమె ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. అంతేకాకుండా అప్పటి నుంచి ఇప్పటి వరకూ విజయనగరం జిల్లా కేంద్రంలోనే పని చేస్తున్న కొంత మంది అధికారుల పనితీరు పట్ల కూడా ఆమె అసహనంగా ఉన్నారు. ప్రత్యేకించి నగర పాలక సంస్థ, విద్యుత్ శాఖకు చెందిన కొందరు అధికారులు ఇంకా పాత మూసలోనే ఉన్నారని ఆమె భావిస్తున్నారు. ప్రభుత్వం మారినా సదరు అధికారులు ఇంకా వైసీపీకి, ఆ పార్టీకి చెందిన కొందరు నాయకుల కనుసన్నల్లోనే పనిచేస్తున్నారని ఆమె విశ్వసిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ళు, ప్రధాన రహదారుల మధ్యలో విద్యుత్ స్తంభాల చుట్టూ ఇప్పటికీ వైసీపీ జెండా రంగులను గుర్తుకు తెచ్చే విధంగా లైట్లతో వేలాడుతున్న వైర్ల విషయంలో సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదు, ఎందుకు తీసుకోవడం లేదనే అంశాన్ని ఆమె చాలా సీరియస్‌గా పరిగణిస్తున్నారు. నగర పాలక సంస్థకు అనవసరపు ఖర్చు చేకూర్చే ఇలాంటి అంశాలపై చాలా క్లారిటీగా ఉన్న ఆమె వీటికి సంబంధించి త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం లేకపోలేదు...!.

## టోల్‌గేట్‌ను తరలించాలి

### - కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి కొండపల్లి లేఖ



విజయనగరం, జూలై 20 ప్రభాతవార్త ప్రతినిధి : జొన్నాడ సమీపంలోని బొడమెట్టపాలెం వద్ద ఏర్పాటు చేసిన టోల్ గేట్‌ను బైపాస్ రోడ్డులోకి మార్చాలని కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరికి, రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ., సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లేఖ రాశారు. ఈ టోల్‌గేట్ వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వాహనదారులకు పెను భారంగా మారిందని లేఖలో పేర్కొన్నారు. టోల్‌గేట్ ఏర్పాటు చేసే ముందు తీసుకోవాల్సిన చర్యలను చేపట్టలేదని, నిబంధనలను పాటించలేదని పేర్కొన్నారు. రాయపూర్-విశాఖపట్నం 26వ జాతీయ రహదారి మోదవలస నుంచి గొట్లాం వరకు రోడ్డును విస్తరించి నాలుగు లైన్ల రహదారిగా నిర్మాణం పూర్తి చేసి, దాదాపు ఐదేళ్ళ క్రితమే వినియోగంలోకి తెచ్చారని మంత్రి కొండపల్లి తన లేఖలో వివరించారు. ఇప్పుడు ఈ రోడ్డుపై కొత్తగా టోల్‌ప్లాజాను ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. వాస్తవానికి వినియోగంలోకి వచ్చిన 45 రోజుల్లోనే టోల్‌ప్లాజాను ఏర్పాటు చేసి రుసుం వసూలు చేయాల్సి ఉందని, కానీ వినియోగంలోకి వచ్చిన ఐదేళ్ల తరువాత ఇక్కడ టోల్‌ప్లాజాను ఏర్పాటు చేసి ఈనెల 2వ తేదీ నుంచి వసూళ్ళు మొదలు పెట్టారని వివరించారు. సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ఈ టోల్‌ప్లాజాను, కొత్తగా నిర్మించిన విజయనగరం బైపాస్ రోడ్డులోకి తరలించాలని మంత్రి కొండపల్లి కోరారు.

## సీజనల్ వ్యాధులతో ఏ ఒక్కరూ మరణించకూడదు

### - జిల్లా కలెక్టర్ అంబేద్కర్



విజయనగరం, జులై 20 ప్రభాతవార్త ప్రతినిధి : సీజనల్ వ్యాధులతో జిల్లాలో ఏ ఒక్కరూ మరణించకూడదని, ఈదిశగా అవసరమైన చర్యలన్నీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్య పరిస్థితులపై ఆయన శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఎమ్పీడీవోలు, వైద్యాధికారులు, ఈవోపీఆర్‌డీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యాధులపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. వచ్చే గ్రామ సందర్శన కార్యక్రమం నాటికి పారిశుధ్య పరిస్థితులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలూ ఉన్నప్పటికీ ప్రైవేటు ఆస్పత్రులకు ఎందుకు వెళుతున్నారని ఆయన వైద్యాధికారులను ప్రశ్నించారు.

### దివంగత తాలాడ శ్రీను, సన్నిబాబు కుటుంబీలకు

## ఎమ్మెల్సీ సురేష్ బాబు పరామర్శ



నెల్లిమర్ల, జూలై 20 ప్రభాతవార్త : నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త తాలాడ శ్రీను, సిపిఐ సీనియర్ నాయకుడు తాలాడ సన్నిబాబు ఇటీవల మరణించిన దృష్ట్యా వారి కుటుంబీకులను ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) శనివారం పరామర్శ చేశారు. శ్రీను సోదరుడు ఉపాధ్యాయుడు తాలాడ మహేష్‌ను, సన్నిబాబు కుమారుడు తాలాడ గణేష్‌లతోనూ, వారి కుటుంబీకులను ఓదార్చారు. మనోధైర్యంతో ఉండాలని, శ్రీను, సన్నిబాబు కుటుంబీకులకు తమ భరోసా ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నల్లి శ్రీను,పోలుబోతు నారాయణమూర్తి, మన్యపురి మోహనరావు,తుమ్ము నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నెల్లిమర్ల లోని ఇప్పా నాయకుడు దివంగత ఉరిటి ఉమామహేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆయన కుటుంబీకులను పరామర్శచేశారు. ఉమామహేశ్వరరావు కుమారుడు వీఎంకె లక్ష్మణరావుతోనూ, కుటుంబీకులతోనూ మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు గంటా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ కార్యాలయంలో
## 17వ విడత సోషల్ ఆడిట్ కోఆర్డినేషన్ సమావేశం



**పాతపట్నం, జూలై20 ప్రభాతవార్త :** ఉపాధిహామీ కార్యాలయంలో శనివారం 17వ విడత సోషల్ ఆడిట్ కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2023 నుంచి 2024 మార్చి వరకు జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ మరియు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మిగతా డిపార్ట్‌మెంట్ల ద్వారా జరిగిన పనులు అనగా పంచాయతీర్, ఆర్‌డబ్ల్యుఎస్, ఐటిడిఏ ద్వారా వేతనాలు 16,81,31,138 రూపాయలు మరియు మెటీరియల్ 3,81,71,567 రూపాయలు కలిపి 20,63,02,705 రూపాయల వరకు ఖర్చు చేయడం జరిగింది. ఈ మొత్తం ఖర్చు చేసిన నిధులకు ఆడిట్ చేయడం జరుగుతుంది. డీవీఓ బి.లవరాజు, ఏపీడీ రాధా, ఎంపిడిఓ, ఎపిఓ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీరాజ్ ఏఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఆడిట్ చేయడానికి ఎస్ఆర్‌పి పున్నపనాయుడు, 8 మంది డిఆర్‌పిలు రావడం జరిగింది. వారికి సహాయంగా మరో 8 మంది విఎస్ఎలు కూడా ఉంటారు.

## ఆధార్ నమోదు, అప్‌డేట్ డ్రైవ్‌ను వినియోగించుకోవాలి



**కొత్తూరు, జూలై 20 ప్రభాతవార్త :** ఈ నెల 23 నుంచి 27 వరకు మండలంలోని పలు సచివాలయ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్న ఆధార్ నమోదు, అప్‌డేట్ మెగా డ్రైవ్ కార్యక్రమాలను గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలని శనివారం కొత్తూరు ఎంపీడీఓ పి.త్రివిక్రమరావు తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈ మెగా డ్రైవ్ కార్యక్రమంలో ఆధార్ నమోదుతో పాటు ఆధార్ సంబంధిత అన్ని రకాల సేవలు అందించనున్నట్లు ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిపారు. ఆధార్ మెగా డ్రైవ్ కార్యక్రమం విజయవంతానికి సంబందిత పంచాయతీ కార్యదర్శులు పూర్తి బాధ్యతలు తీసుకుని గ్రామస్తులకు, విద్యార్థులకు కేటాయించిన ఆధార్ కేంద్రాలకు వెళ్లి నమోదు అప్‌డేట్ చేసుకునేలా గ్రామాల్లో టాం టాం వేసే బాధ్యతలు తీసుకోవాలని ఎంపీడీఓ త్రివిక్రమరావు సంబంధిత కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు.

## బాలామృతం పంపిణీ



**ఇచ్ఛాపురం, జూలై 20 ప్రభాతవార్త** ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో బాలామృతం పంపిణీ చేశారు. చిన్నమేదరివీధి, మంగళవారంపేట, రథంవీధి అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు బాలామృతం పంపిణీ చేశారు. మున్సిపాలిటీ పరిధి 7 మరియు 8 వార్డుల పరిధిలో పాలు, గుడ్లు అందజేశారు. ఉప్పలవీధి, డబ్బూరివీధి, కొండివీధి గర్భిణీలకు రెండు వార్డుల ఇన్‌చార్జ్, తెలుగుదేశం నాయకులు రంగాల శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నందికి బాలామణి, దుర్గాశి సత్యవతి, ఆశి గునమ్మ, పులి ఎర్రమ్మ, గిన్ని సీత, ఉప్పాడ ఢిల్లేశ్వరి, విజయలక్ష్మి, సుహాసిని, రాజేశ్వరి, సీతమ్మ, కోటేశ్వరి, తదితరులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భానుమతి, పుణ్యావతి, భారతి, స్వప్నసాహు, స్వాతి గౌడో, మమ్మిసాహు, సరస్వతి, రూప, మేనక తదితరులు పాల్గొన్నారు.

## నదీతీర గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ఆముదాలవలస, జూలై 20 ప్రభాతవార్త :** తుపాన్ కారణంగా వరదలు వచ్చే అవకాశం ఉన్నందున నదీ తీర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ వాసుదేవరావు తెలిపారు. శనివారం వంశధార నదీ తీర ప్రాంతాలైన చవ్వాకులపేట గ్రామాన్ని పరిశీలించారు. నదీ తీర గ్రామాలైన నిమ్మతొర్లాడ, జీకేవలస, పాతూరు, కొత్తవలస, ముద్దాడపేట తదితర గ్రామాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే సంబంధిత సచివాలయ సిబ్బందికి తెలియపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి దుంపల గోవిందరావు, కార్యదర్శి రమణమ్మ, మాజీ సర్పంచ్ చల్లా సింహాచలం, కామేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశువుల్లో వ్యాధుల నివారణకు టీకాలు తప్పనిసరి

### - జిల్లా పశు సంవర్ధక సంచాలకులు డాక్టర్ వి.విజయరాజు



**కోటబొమ్మాళి, జూలై 20 ప్రభాతవార్త :** పాడి రైతులు వర్షాకాలంలో పశువులకు సోకే ముద్ద చర్మ, లంపీ వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశుసంవర్ధక సంయుక్త సంచాలకులు డాక్టర్ వి.విజయరామరాజు అన్నారు. శనివారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, కోటబొమ్మాళి సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాథం, కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, తిలారు పశువైద్యాధికారి ఎం.ప్రజ్ఞ చైతన్య ఆధ్వర్యంలో పశువులకు ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత టీకాలను జూలై 20వ తేదీ నుంచి ఆగస్టు 18వ తారీఖు వరకు మండలం మొత్తం పశువులకు ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. ఈ టీకాలు నాలుగు మాసాలు వయసు పైబడిన దూడలు నుంచి అన్ని వయస్సుల వాటికి వేసుకోవచ్చని, అలాగే చూడితో ఉన్న పశువులకు కూడా వేసుకోవచ్చన్నారు. ఈ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని ఇవి వేయడం వలన పశువులలో వచ్చే ముద్ద చర్మ వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చునన్నారు. ఈ టీకాలతో పాటు నట్టల నివారణ మందులు కూడా క్రమ పద్ధతిలో వేయడం వలన రోగ నిరోధక శక్తి పెరిగి ఈ వ్యాధి బారిన పడకుండా కాపాడవచ్చునన్నారు. లంపీ స్కిన్ వ్యాధి బాహ్య పరాన్న జీవులైన ఈగలు, దోమలు మరియు కొణుసులు వంటి కీటకాలు వలన వ్యాప్తి చెందుతుందని, ఈ వ్యాధి వచ్చిన పశువుల్లో తీవ్రమైన జ్వరం, చర్మం మీద కణతలు రావడం, కణతలు పగలి రక్తం కారడం, కాళ్ల వాపులురావడం జరుగుతుందని, వీటితో పాటు అలిక, చర్మం కాలినట్టు అవ్వడం, చర్మం అట్టకట్టి ఊడిపోవడం, ఎక్కువగా చిన్న దూడలు ఈ వ్యాధి సోకడం వలన చనిపోవడానికి అవకాశం ఉందని కావున ముందుగానే తగు జాగ్రత్త వహించి టీకాలు వేసుకోవాలని పాడి రైతులకు సూచించారు.

## మండలంలో ప్రారంభమైన వరినాట్లు



**సంతకవిటి, జూలై 20 ప్రభాతవార్త :** మండలంలో చుట్టుప్రక్కల గ్రామాల్లో శనివారం నుంచి వరినాట్లు ప్రారంభమై ముమ్మరంగా పనులు చేయడం జరుగుతుందని మండలంలో ఉన్న రైతులు, కూలీలందరూ పొలం పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఈ సంవత్సరం అందరూ కూడా ఎక్కువ శాతం రైతులు సంపద విత్తనాలను వేయడం జరిగింది. కొందరు రైతులు సాంబమసూరు 1121 రకం వరినాట్లు వేయడం జరిగింది. సోమన్నపేట గ్రామంలో రెండు రోజులు నుంచి వరినాట్లు వేయడం జరుగుతుంది.

## తోటపల్లి కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



**రణస్థలం, జూలై 20ప్రభాతవార్త :** మండలంలోని రణస్థలం గ్రామంలో గల తోటపల్లి కాలువను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు శనివారం పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించేలా చూడాలని ఈ సందర్భంగా తోటపల్లి జలాశయ పథకం ఏఈని ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే వ్యసాయానికి అందించే విద్యుత్ సరఫరా నాణ్యతగా ఉండేలా చూడాలని ఆయన విద్యుత్‌శాఖ ఏఈకి సూచించారు. ఎమ్మెల్యేతో పాటు తెదేపా సీనియర్ నాయకులు పిషిణి జగన్నాథంనాయుడు, మాజీ ఎంపీపీ డీజీఎం ఆనందరావు, నాయకులు లంక శ్యామలరావు, లంక ప్రభాకరరావు, నడుపూరు శ్రీను తదితరులు ఉన్నారు.

## సమాచారం ఇవ్వకుండా ఫీల్డ్ అసిస్టెంట్లును ఎలా తొలగిస్తారు

### - సర్వ సభ్యసమవేశంలో సభ్యుల ధ్వజం



**కోటబొమ్మాళి, జూలై 20 ప్రభాతవార్త :** జాతీయ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లుకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎలా తొలగించారని శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, ఎంపీడీఓ వై.పద్మజ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు ప్రశ్నించారు. ఈ విషయంపై ఉపాధిహామీ ఏపీఓకు అడుగుతామని భయంతోనే సమావేశానికి రాకుండా కడుపు నొప్పి అని ఈసీ రాంబాబుకు పంపించారని మండల విప్ బొడ్డు అప్పన్నతో పాటు పలువురు సభ్యులు ప్రశ్నించారు. ఎవరైనా ఫీల్డ్ అసిస్టెంట్ తప్పు చేస్తే తొలగించాలి కాని ఇలా ఎలాంటి సమాచారం, నోటీసు లేకుండా సంబంధిత పంచాయతీ ప్రజాప్రతినిదులకు తెలపకుండా టీటీడీ అధికారంలోకి వచ్చిన వెంటనే వీరిని తొలగించడం అన్యాయమన్నారు. వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు మాట్లాడుతూ రైతులందరకు ఖరీఫ్‌కు సంబంధించి యూరియా, డీఏపీ, ఎరువులు సిద్ధంగా ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోటబొమ్మాళి పంచాయతీలో వైసీపీకి ఓటు వేశారని అక్కసుతో రెడ్డికవీధి, పట్నాయకులవీధి, సీతన్నపేట తదితర వీధుల్లో వారి ఇంటి ముందున్న మంచినీటి కొళాయిలను ఈఓ తొలగించారని ఎంపీడీఓకు వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు వివరించారు. వర్షాకాలంలో పశువులు ఎక్కువగా రోగాల బారిన పడతాయని అందుకే పశువైద్యాధికారులు గ్రామాల్లో పశువులకు ఎలాంటి వ్యాధి సోకకుండా వేస్తున్న నివారణ టీకాలను తప్పక వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్ తెలిపారు. రైతులు పొలాలలో వేస్తున్న బోర్లుకు ప్లీజుబులిటీ ఎందుకు ఇవ్వడం లేదని తహశీల్దార్ లచ్చపాత్రోకు చిన్నసాన ఎంపీటీసీ నంబాళ్ల రాజశేఖర్ ప్రశ్నించారు.

### కుమారుని అవయదానంతో
## ఆదర్శంగా నిలిచిన కుటుంబ సభ్యులు

### తాను చనిపోతూ నలుగురిని బ్రతికించిన శ్రీనివాస్ : మంత్రి కింజరాపు

**సంతబొమ్మాళి, జూలై 20 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం గోవిందపురం పంచాయతీ జొన్నలపాడు గ్రామానికి చెందిన చల్లా శ్రీనివాస్ అనే 25 ఏళ్ల యువకుడు తాను చనిపోతూ నలుగురికి ప్రాణం పోశాడని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఇటీవల రహదారి ప్రమాదంలో చల్లా శ్రీనివాస్ తీవ్రంగా గాయపడి మృతి చెందిన విషయం తెల్సిందే. ఈ మేరకు చిన్న వయస్సులో రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ మృతి చాలా బాధాకరమని మంత్రి అచ్చెన్నాయుడు విచారం వ్యక్తం చేశారు. శ్రీనివాస్ తల్లిదండ్రులు తమ బిడ్డ అవయువాలను దానం చేయాలనే నిర్ణయంతో కిడ్నీ, గుండె, కాలేయంతో పాటు ఇతర అవయువాలను ఆసుపత్రికి అప్పగించడం ఆదర్శనీయమని అన్నారు. శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మంత్రి తెలిపారు.

## తుఫాన్ నివారణపై అధికారులతో ఎంపిడిఓ సమీక్ష



**కొత్తూరు, జూలై 20 ప్రభాతవార్త :** అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో మరియు మండలంలో కురుస్తున్న వర్షాలకు అలాగే పక్కనే ఉన్న ఒడిషా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు వరదలు వచ్చే ప్రమాదం ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశ్యాల మేరకు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.త్రివిక్రమరావు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామరెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం తుపాను నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మండలంలోని పెనుగోటివాడ గ్రామస్తులను రెస్క్యూ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తుపాన్ కారణంగా విద్యుత్ అంతర్యాం ఉండే అవకాశాల నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న సురక్షిత మంచినీటి ట్యాంకులను ముందుగానే నింపి త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కొత్తూరు తహశీల్దార్ బి.వి.వి.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పోస్టుమాస్టర్‌ను సన్మానించిన ఎంపీటీసీ ప్రతినిధి రమేష్



**రణస్థలం, జూలై 20ప్రభాతవార్త** మండలంలోని రణస్థలం బ్రాంచ్‌లో పోస్టుమాస్టర్‌గా సుధీర్ఘ కాలం సేవలం దించి పదవీ విరమణ చేసి కరిమజ్జి కృష్ణారావును రణస్థలం ఎంపీటీసీ ప్రతి నిధి మజ్జి రమేష్ శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టుమాస్టర్‌గా కృష్ణారావు సేవలు మరువలేవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి.వెంకటేశ్వరరావు, కరిమజ్జి అరుణరావు, మహంతి జోగినాయుడు, రమేష్, సన్యాని శంకర్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టూరిస్టుల కోసం ప్రత్యేక ఎయిర్ ప్యాకేజ్ - డా. క్రాంతి పి.సావర్కర్

**ఆముదాలవలస, జూలై 20 ప్రభాతవార్త :** టూరిస్టుల కోసం ప్రత్యేక ఎయిర్ ప్యాకేజ్ ప్రారంభించనున్నట్లు ఐఆర్‌సిటీసీ రీజనల్ మేనేజర్ డాక్టర్ క్రాంతి పి సావర్కర్ తెలిపారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ ఈ ఎయిర్ ప్యాకేజీ విశాఖపట్నం నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ ఎయిర్ ప్యాకేజీ ద్వారా థాయ్‌లాండ్ ఐదు రాత్రులు, ఆరు రోజులు ఉంటాయని తెలిపారు. దక్షిణ దివ్య ఆలయ పర్యటన ఐదు రాత్రులు ఆరు రోజులు ఉంటాయని అన్నారు. దక్షిణ దివ్య ఆలయ పర్యటనలో పలు దేవాలయాలు మధురై, మీనాక్షి, అమ్మన్ దేవాలయం,కన్యాకుమారి, త్రివేండ్రంలో పద్మనాభ స్వామి దేవాలయాలతో పాటు పలు తీర్ధయాత్రలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ ఎయిర్ విశాఖపట్నంలో ఆగస్టు 8వ తేదీన బయలుదేరుతుందని తెలిపారు. ప్రతి వ్యక్తికి సింగల్ ఆక్యుపెన్సి రూ.51,400 లుగా నిర్ణయించామని అన్నారు. ఈ ఆరు రోజులు మొత్తం ఖర్చు ఐఆర్‌సిటీసీ చూసుకుంటుందని వివరించారు. అలాగే థాయ్‌లాండ్ బయలుదేరు ప్రయాణీకులు విశాఖపట్నంలో ఎయిర్ ప్యాకేజ్ బయలుదేరుతుందని పట్టాయా, కోరల్ ఐలాండ్, సఫారి వరల్డ్ టూర్, బ్యాంకాక్, గోల్డెన్ బుద్ధ తదితర ప్రదేశాలు ఆరు రోజులు పాటు ప్యాకేజీ మొత్తం సింగిల్ ఆక్యుపెన్సి రూ.66,735లు నిర్ణయించామని తెలిపారు. ఈ ఎయిర్ ప్యాకేజీ సెప్టెంబర్ 7వ తేదీన బయలు దేరుతుందని డాక్టర్ క్రాంతి పి సావర్కర్ తెలిపారు. మరిన్ని వివరాలకు చందనకుమార్ 9281030748, 9281495847 నెంబర్లకు సంప్రదించాలని ఓ ప్రకటనలో తెలిపారు.

## మేకా శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



**రణస్థలం, జూలై 20ప్రభాతవార్త :** ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు శనివారం ప్రముఖ సంఘసేవకులు, వ్యాపారవేత్త మేకా శ్రీనివాస్‌ను తన స్వగృహం నందు కలిసి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలి శ్రీనివాసరావు, మన్నె సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

## రాజేష్ కుటుంబానికి తక్షణ సాయం అందించిన ఆర్మీ



**సంతబొమ్మాళి, జూలై 20 ప్రభాతవార్త :** జమ్మూ సరిహద్దు ప్రాంతంలో ఉగ్రవాదులు దాడిలో అసువులు బాసి వీర మరణం పొందిన దొక్కరి రాజేష్ కుటుంబానికి ఆర్మీ అధికారులు శనివారం తక్షణ సాయంగా చెక్కును అందించారు. ఈమేరకు గోపాల్‌పూర్ ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ సెంటర్ కమాండింగ్ ఆఫీసర్ ఏఎస్ బద్వాల్ మేజర్ రౌట్ చెట్లతాండ్ర గ్రామం వచ్చి కుటుంబాన్ని పరామర్శించారు. వీర జవాన్ కుటుంబానికి తాము అండగా ఉంటామని ప్రభుత్వం నుంచి రావల్సిన ప్రతి బెనిఫిట్ త్వరగా అందేవిధంగా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఆర్డీఓ రంగయ్య, టెక్కలి డిఎస్‌పి బాలచందర్, జిల్లా మాజీ సైనికుల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, కటకం, పైడి మురళి, తాండ్ర జనార్ధన్, టెక్కలి మాజీ సైనికుల అధ్యక్షుడు గొనప

## డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు




**ఆముదాలవలస, జూలై 20 ప్రభాతవార్త :** జిల్లాను జాయింట్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలు, సమన్వయం, ఉమ్మడి భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి విస్తృత చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మరియు సభ్యులు గొండు సీతారాంలు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సారధ్యంలో బాలలు మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు గురించి జిల్లాలో బాలలతో పని చేస్తున్న కీలక ముఖ్య శాఖలైన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, పోలీస్‌శాఖ, విద్యాశాఖ, ఎక్సైజ్ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, రెవెన్యూ పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ, సమాచార, పౌర సంబంధాల శాఖ, మహిళా శిశు సంక్షేమ శ్యాఖ, వైద్య, ఆరోగ్య శాఖ, రైల్వే మొదలగు శాఖలకు సంబంధించి ఉన్నతాధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు సారధ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లాలో డ్రగ్స్ నియంత్రణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు ద్వారా పూర్తి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డ్రగ్స్ నియంత్రణ కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిపుణులు సహకారంతో ఎటువంటి చర్యలు చేపడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, కొంత మంది రాష్ట్ర మంత్రులతో కమిటీ వేసి చర్చలు నియంత్రణ చర్యలు కోసం ప్రణాళికలు రూపొందించడం జరిగిందని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ కోసం మరికొన్ని ప్రత్యేక కౌన్సిలింగ్ విధానాలు, పునరావాస కేంద్రాలు, డీ ఎడిక్షన్ కేంద్రాల ఏర్పాటుతో పాటు పాఠశాలలు, కళాశాలలు, వివిధ పునరావాస కేంద్రాలు, వసతి గృహాల్లో మనస్తత్వ వేత్తల నియామకం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అధిక శాతం అధికారులు కోరడం జరుగుతుందని తెలిపారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
పలాస బ్రాంచ్ (కోడ్ : 01006), పలాస, శ్రీకాకుళం జిల్లా.

**స్వాధీనత నోటీసు** (రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పలాస బ్రాంచ్ (కోడ్ : 01006), శ్రీకాకుళం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆక్ట్ 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ శ్రీ రామ మోడర్న్ రైస్ మిల్, ప్రొప్రయిటర్ బోర ఋషి కేశవ రెడ్డి, తండ్రి. జనార్ధన రెడ్డి,** డి.నెం.3-10ఎ, 3-10బి, 3-10సి, 3-10డి, 3-11, భైరి సారంగపురం, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా. **2) శ్రీ బోర ఋషి కేశవ రెడ్డి, తండ్రి. జనార్ధన రెడ్డి,** డి.నెం.3-10ఎ, 3-10బి, 3-10సి, 3-10డి, 3-11, భైరి సారంగపురం, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా. **(Account No.WCTL-40472508698, TL-35529892321)** వారు **తేది.01.05.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.55,85,651/- (అక్షరాల యాభై ఐదు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు తేది.02.05.2024** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.02.05.2024** న **డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదివే సదరు చట్టంలో సెక్షన్ 13(4) ప్రకారము **తేది.16.07.2024** న దిగువ పేర్కొన్న ఆస్తులను **నిర్మాణాత్మకంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు(ల)కు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవి అయినా **తేది.01.05.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.55,85,651/- (అక్షరాల యాభై ఐదు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు తేది.02.05.2024** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పలాస బ్రాంచ్ (కోడ్ : 01006), శ్రీకాకుళం జిల్లా** వారి చార్జికి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

**తనఖా ఉంచబడిన స్థిరాస్తి వివరములు**

శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, భైరి సారంగపురం, డి.నెం.3-10ఎ, 3-10బి, 3-10సి, 3-10డి, 3-11, సర్వే నెం.29/4, 29/5, 29/7 వద్ద గల విస్తీర్ణం 7217.46 చ॥గ॥లు లేదా 6062.60 చ॥మీ॥లులోని జిసిఐ / ఆర్‌సిసి షీట్ స్లాబ్ రూఫ్డ్ రైస్ మిల్‌తో పాటు గోడౌన్, ఆఫీస్, గ్రౌండ్ ఫ్లోర్‌లోని రెస్ట్ హౌస్ భవనం **రిజిష్టర్డ్ విభజన డీడ్ రిజిస్ట్రేషన్ నెం.1104/2015, తేది.17.11.2015** ప్రకారం **శ్రీ బోర ఋషి కేశవ రెడ్డి, తండ్రి. లేటు జనార్ధన రెడ్డి గారి** పేరున కలదు.

**షెడ్యూల్ ఆస్తి వివరములు :** శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, భైరి సారంగపురం పంచాయితీ, భైరి సారంగపురం గ్రామం, ఎస్.ఆర్.ఓ పరిధిలోని సర్వే నెం.29/3, 29/4, 29/6, 29/7 ప్రకారం.

**ఐటమ్ నెం.1 :** డి.నెం.3-10ఎ తో ఉన్న టిన్ షీట్ రూఫ్డ్ రైస్ మిల్ విస్తీర్ణం తూర్పు నుండి పడమర 16.6 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం 49 అ॥లు = 813.4 చ॥అ॥లు.

**ఐటమ్ నెం.2 :** డి.నెం.3-10బి తో ఉన్న టిన్ షీట్ రూఫ్ రూమ్ విస్తీర్ణం తూర్పు నుండి పడమర 35 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం 49 అ॥లు = 1715 చ॥అ॥లు.

**ఐటమ్ నెం.3 :** డి.నెం.3-10సి తో ఉన్న టిన్ షీట్ రూఫ్డ్ రైస్ మిల్ విస్తీర్ణం తూర్పు నుండి పడమర 20.6 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం 49 అ॥లు = 1009.4 చ॥అ॥లు.

**ఐటమ్ నెం.4 :** డోర్ నెం.3-10డి తో ఉన్న టెర్రస్డ్ రూమ్ విస్తీర్ణం తూర్పు నుండి పడమర 10 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం 69 అ॥లు = 60 చ॥అ॥లు. (600 చ॥అ॥లులోని నిర్మించబడిన స్లాబ్డ్ రూమ్) మరియు టిన్ షీట్ రూఫ్డ్ ఇంటి విస్తీర్ణం తూర్పు నుండి పడమర 59 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 60 అ॥లు = 7074.4 చ॥అ॥లు, నిర్మించబడిన ఏరియా విస్తీర్ణం తూర్పు నుండి పడమర 69 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 60 అ॥లు

పైన ఐటమ్ 1 నుండి 4 యొక్క **హద్దులు : తూర్పు :** హరిజన వీధి రోడ్డు, **దక్షిణం :** వడ్డి అమ్మన్న సుబుద్ధి గారి ఖాళీ స్థలం, **పడమర :** కోడి కాంతమ్మ మరియు ఇతరులు యొక్క మెట్ట తోపు, **ఉత్తరం :** రాజమార్గం.

**ఐటమ్ నెం.5 :** డి.నెం.3-11 తో ఉన్న టెర్రస్డ్ ఇంటి విస్తీర్ణం తూర్పు నుండి పడమర 46.8 అ॥లు, ఉత్తరం నుండి దక్షిణం 68 అ॥లు = 2656.4 చ॥అ॥లు = 295.15 చ॥గ॥లు. **హద్దులు : తూర్పు :** బొర్ర ఋషి కేశవ రెడ్డి గారి ఖాళీ స్థలం, **దక్షిణం :** బొర్ర ఋషి కేశవ రెడ్డి గారి ఖాళీ స్థలం, **పడమర :** బొర్ర ఋషి కేశవ రెడ్డి గారి ఖాళీ స్థలం, **ఉత్తరం :** రాజమార్గం.

**ఐటమ్ నెం.6 :** శ్రీకాకుళం జిల్లా, మందస ఎస్ ఆర్ ఓ పరిధి, మందస మండలం, భైరి సారంగపురం గ్రామం యొక్క దక్షిణం వైపున వద్ద గల సర్వే నెం.26 ప్రకారం డోర్ నెం.2-36 తో ఉన్న టెర్రస్డ్ ఇంటి విస్తీర్ణం తూర్పు నుండి పడమర 24 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 38 అ॥లు = 912 చ॥అ॥లుతో, నిర్మాణంలోని ఏరియా విస్తీర్ణం తూర్పు నుండి పడమర 8 చ॥గ॥లు, ఉత్తరం నుండి దక్షిణం 19.33 చ॥గ॥లు = 154.64 చ॥గ॥లు. **హద్దులు : తూర్పు :** బేపాల యోగేష్ గారి టెర్రస్డ్ ఇల్లు, **దక్షిణం :** వీధి రాజమార్గం, **పడమర :** బేపాల నారాయణ గారి టెర్రస్డ్ ఇల్లు, **ఉత్తరం :** బేపాల సీతమ్మ గారి టెర్రస్డ్ ఇల్లు.

**తేది : 16.07.2024**
**ప్రదేశం : పలాస**

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పలాస బ్రాంచ్

21-7pg10exHMNWJQEBPRCKTL.qxd:21-7pg10exHMNWJQEBPRCKTL.qxd 1/1/02 6:00 AM Page 1



# మేజర్ లీగ్‌లో వాషింగ్టన్ జైత్ర యాత్ర

## 42 పరుగుల తేడాతో టెక్సాస్ ఓటమి

## ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ అద్భుత ప్రదర్శన



**ఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024 టోర్నీలో వాషింగ్టన్ ఫ్రీడమ్ తమ జైత్ర యాత్రను కొనసాగిస్తోంది. డల్లాస్ వేదికగా శనివారం జరిగిన టెక్సాస్ సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 42 పరుగుల తేడాతో వాషింగ్టన్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వాషింగ్టన్ ఫ్రీడమ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 206 పరుగుల భారీ స్కోరు సాధించింది. వాషింగ్టన్ బ్యాటర్లలో కెప్టెన్ స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్ అద్భుతమైన హాఫ్ సెంచరీలతో చెలరేగారు. హెడ్ కేవలం 22 బంతుల్లోన 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 పరుగులు చేయగా, స్మిత్ 40 బంతుల్లోన 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 57 రన్స్ చేశాడు. వీరిద్దరితో పాటు, మాక్స్‌వెల్ 34 పరుగులు, ఫియోనార్ 33 పరుగులతో రాణించారు. సూపర్ కింగ్స్ బౌలర్లలో నూర్ అహ్మద్ మూడు వికెట్లు, బ్రావో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం 207 పరుగుల భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన టెక్సాస్ సూపర్ కింగ్స్ 164 పరుగులకే ఆలౌట్ అయింది. వాషింగ్టన్ బౌలర్లలో రచిన్ రవీంద్ర 4 వికెట్లతో సత్తా చాటాడు. ఇక జస్‌దీప్ సింగ్, గ్లెన్ మాక్స్‌వెల్ తలా మూడు వికెట్లు పడగొట్టి సూపర్ కింగ్స్ పతనాన్ని శాసించారు. సూపర్ కింగ్స్ బ్యాటర్లలో కెప్టెన్ డుప్లెసిస్ 32 బంతుల్లో 55 పరుగులు, 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే క్లావెన్ సావాగ్ 23 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో రాణించాడు. ఇక ఈ జట్టులో డెవాన్ కాన్వే 10 బంతుల్లోన 16 పరుగులు, అరోన్ హార్డై 13 బంతుల్లో 19 పరుగులు, జోషు ట్రంప్ 7 బంతుల్లోన 2 పరుగులు, మెర్క్యూస్ స్టోనీస్ 15 బంతుల్లో 16 పరుగులు, మిలింద్ కుమార్ 4 బంతుల్లో 2 పరుగులు, డ్వానే బ్రోవ 2 బంతుల్లోన 1 పరుగు, మహ్మద్ మోహాసిన్ 7 బంతుల్లో 8 పరుగులు, నూర్ అహ్మద్ 5 బంతుల్లో 1 పరుగుతో పేలవ ప్రదర్శన చేశారు. చివరిగా జియా ఉల్ హక్ నాటౌట్‌గా 1 పరుగుతో నిలిచాడు. దీంతో సూపర్ కింగ్స్ 10 వికెట్లు నష్టానికి 164 పరుగులకే పరిమితమై చేతులెత్తేసింది.



# టీమిండియాకు అసిస్టెంట్ కోచ్‌లకై వేట

## నైట్ రైడర్స్ అభిషేక్, నెదర్లాండ్స్ టెన్‌కు అవకాశం

**ఢిల్లీ:** శ్రీలంక పర్యటనతో టీమిండియా ప్రధాన కోచ్‌గా మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ ప్రస్థానం మొదలు కానుంది. శ్రీలంక పర్యటనలో భాగంగా అతడు భారత్ జట్టుకు మార్గనిర్దేశం చేయనున్నాడు. ఈ నెల 27వ తేదీ నుండి ఆరంభం కానున్న ద్వైపాక్షిక సిరీస్ నేపథ్యంలో గంభీర్‌కు సహాయక సిబ్బంది కూడా బాధ్యతలు చేపట్టనున్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్‌లో గంభీర్‌తో కలిసి పనిచేసిన అభిషేక్ నాయర్, నెదర్లాండ్స్ మాజీ క్రికెటర్ టెన్ డస్కాటే టీమిండియా అసిస్టెంట్ కోచ్‌లుగా పనిచేయనున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా రాహుల్ ద్రవిడ్ హయంలో ఫీలింగ్ కోచ్‌గా పనిచేసిన టి దిలీప్ రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే బౌలింగ్ కోచ్ విషయంలో మాత్రం ఇంకా చర్చలు కొలిక్కి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. దక్షిణాఫ్రికా మాజీ పేసర్ మోర్నే మోర్కెల్ భారత్ బౌలింగ్ కోచ్‌గా నియమితులయ్యే ఛాన్స్ ఉండటంతో అతని పేరు పరిశీలనలో ఉంది. కాగా మోర్నే మోర్కెల్ సైతం గౌతమ్ గంభీర్‌తో గతంలో కలిసి పనిచేశాడు. లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా గౌతమ్ రెండేళ్లు సేవలు అందించాడు. ఆ సమయంలో మోర్నే మోర్కెలన కూడా లక్నో సిబ్బందిలో ఉండటం గమనార్హం. ఇక శ్రీలంక పర్యటనకు వెళ్లనున్న భారత్ జట్టుతో గంభీర్‌తో పాటు, దిలీప్, నాయర్ కూడా సోమవారం బయలు దేరనున్నట్లు తెలియవచ్చింది. టెన్ డస్కాటి మాత్రం తర్వాత జట్టుతో చేరనున్నాడు. కాగా టీమిండియా శ్రీలంకతో మూడు టీ 20, మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. టీ 20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్, వన్డే జట్టుకు రోహిత్ శర్మ సారథ్యం వహించనున్నారు.

# డబ్ల్యూ టెన్నిస్ టోర్నీ క్వార్టర్ ఫైనల్స్‌లోకి సహజ

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబ్ల్యూ 75 టోర్నీలో భారత్ తరపున ఆడుతున్న తెలంగాణ క్రీడాకారిణి యామలపల్లి సహజ సింగిల్స్‌లో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. అమెరికాలో జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రపంచ 318వ ర్యాంకర్ సహజ 6-3, 7-6 (7/5)తో ప్రపంచ 177వ ర్యాంకర్ అమెరికాకు చెందిన రెండో సీడ్ ఎలిజబెత్ మాండ్లిక్‌పై అద్భుతమైన ఆట తీరుతో విజయం సాధించింది. డబుల్స్‌లో భారత్ నుండి సహజ, జపాన్‌కు చెందిన మీరోకో కువాటా జోడీ సెమీ ఫైనల్స్‌లోకి చేరింది.

# ఒలింపిక్స్‌లో వీరిపైనే ఆశలు

## 10 పార్ (పతకాలు) నినాదంతో భారత్

## 3 విభాగాల్లో శిక్షణకై రూ.210 కోట్లు ఖర్చు

## ఒక్క నీరజ్ చోప్రాపై రూ.5.72 కోట్లు వ్యయం

**ఢిల్లీ:** ప్రపంచంలోనే అతి పెద్ద క్రీడా సంగ్రామానికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంకో ఐదు రోజుల్లో పారిస్ ఒలింపిక్స్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఆసియా క్రీడలు 2022లో కేంద్ర ప్రభుత్వం 'ఈసారి 100 పార్' (ఈసారి 100 పతకాలు) అనే నినాదాన్ని ఇచ్చింది. ఇప్పుడు 2024 పారిస్ ఒలింపిక్స్ వంతు వచ్చింది. ఈ ఒలిపిక్స్ కోసం 'ఈసారి 10 పార్' అనే నినాదంతో పాల్గొంటోంది. టోక్యో ఒలింపికన్స్‌లో 7 పతకాలతో రికార్డు సృష్టించిన తర్వాత ఇప్పుడు భారత్ అథ్లెటిక్స్ లక్ష్యం 10 పతకాలు. ఈ నేపథ్యంలో తాజాగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఒక నివేదికను విడుదల చేసింది. దీనిలో టోక్యో ఒలింపిక్స్ తర్వాత పారిస్ సైకిల్ తయారీకి వివిధ క్రీడలు, ఆటగాళ్ల కోసం ఎంత ఖర్చు చేశారో వెల్లడించింది. దీని ప్రకారం అథ్లెటిక్స్ కోసం అత్యధికంగా రూ.96 కోట్లు ఖర్చు చేయగా, బ్యాడ్మింటన్‌కు రూ.72 కోట్లు, హాకీ ప్లేయర్లకు రూ.41.81 కోట్లు ఖర్చు చేసింది. ఈ మొత్తంతో పారిస్ ఒలింపిక్స్‌కు రెడీ అవుతున్న 5 గురు అథ్లెట్ల శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఒలింపిక్స్ సన్నద్ధత కోసం గత 3 ఏళ్లలో దాదాపు ప్రతీ అథ్లెట్‌పై భారత ప్రభుత్వం కోట్లు, లక్షలు ఖర్చు చేసింది. ఇందులో టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా అగ్రస్థానంలో ఉన్నాడు. ఇతనిపై మరోసారి భారీ అంచనాలు ఉన్నాయి. ఒలింపిక్స్ తర్వాత జరిగిన అనేక పెద్ద ఈవెంట్లలో పతకాలు సాధించాడు. అందుకే ఈ బల్లెం వీరుడిపై మరోసారి పెద్ద పెద్ద ఆశలు పెట్టుకుంది. ఈ మూడేళ్లలో నీరజ్‌కు విదేశాల్లో శిక్షణ, విదేశీ కోచ్, ఇతర అవసరాల కోసం రూ.5.72 కోట్లను వెచ్చించింది. ఇక బ్యాడ్మింటన్‌లో భారత్‌కు అతి పెద్ద ఆశాకిరణంగా నిలిచిన పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టిలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. తాజాగా బీడబ్ల్యూఎఫ్ ర్యాంకింగ్స్‌లో నవంబర్-1 జోడీగా నిలిచి చరిత్ర సృష్టించిన సాత్విక్, చిరాగ్‌లకు విదేశాల్లో శిక్షణ, టోర్నీల్లో పాల్గొనడమే కాకుండా, విదేశీ కోచ్‌ల కోసం ఖర్చు చేసిన మొత్తం రూ.5.62 కోట్లు. అలాగే వరుసగా రెండు ఒలింపిక్స్‌లో రజతం, కాంస్య పతకాలు సాధించి అద్భుతాలు చేసిన స్టార్ షట్లర్ పీవీ సింధుకు ప్రభుత్వం భారీగానే ఖర్చు చేసింది. వరుసగా మూడో ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా అవతరించాలని భావిస్తున్న ప్రభుత్వం జర్మనీలో శిక్షణ సౌకర్యాలతో పాటు, విదేశీ కోచ్, సహాయక సిబ్బందిని కూడా నియమించింది. ఇందు కోసం ప్రభుత్వం రూ.3.13 కోట్లను ఖర్చు చేసింది. కాగా గత ఒలింపిక్స్‌లో రజత పతకంతో దేశం ఒలింపిక్స్‌లో పతకాల పట్టికలో ఖాతా తెరచిన వెటరన్ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి దానుపై ఈ సారి కూడా పతకం సాధిస్తుందనే నమ్మకాలు ఉన్నాయి. అందుకే మీరాబాయికి అమెరికాలో శిక్షణతో పాటు, బయోమెకానికల్ పరికరాల వంటి ఖర్చుల కోసం ప్రభుత్వం రూ.2.74 కోట్ల రూపాయలు వ్యయం చేసింది. అలాగే 21 ఏళ్ల షూటర్ అనీష్ భన్వాలా ద్వారా గత రెండు వరుస ఒలింపిక్స్‌లో షూటింగ్ జట్టు వైఫల్యానికి ముగింపు పలకాలని భావిస్తోంది. ఒలింపిక్స్‌లో అరంగ్టేం చేయనున్న అనీష్‌కు వ్యక్తిగత కోచ్‌తో జర్మనీలో శిక్షణతో పాటు, మందుగుండు సామాగ్రి కొనుగోలులో సహాయంగా భారత్ ప్రభుత్వం రూ.2.41 కోట్ల రూపాయలను వెచ్చించింది. మరి ఈ ఒలింపిక్స్‌లో వీరంతా ఏ మేరకు పతకాలు తెస్తారనేది యావత్ భారత్ ఆతృతతో ఎదురు చూస్తోంది




# అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ లీగ్ ఖరారు

## 8 జట్లు 23 మ్యాచ్‌లు

**ఢిల్లీ:** అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ) లీగ్‌కు వేళయింది. దీనికి సంబంధించిన షెడ్యూల్



ఖరారైంది. చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వేదికగా అగస్టు 22వ తేదీ నుండి సెప్టెంబరు 7వ తేదీ వరకూ ఈ అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ టోర్నీ జరగనుంది. ఈ టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటుండగా, 23 మ్యాచ్‌ల్లో ఇవి తలపడనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ గోవా ఛాలెంజర్స్ తమ తొలి మ్యాచ్‌లో జైపూర్ ప్యాట్రియాట్స్‌ను ఎదుర్కోనుంది. లీగ్‌లో స్టార్ ప్యాడర్లు శరత్‌కమల్, మనికా బత్రా, ఆకుల శ్రీజతో పాటు, బెర్నాండెటె, నినా మిత్లెహామ్, ఖాద్రి అరున లాంటి విదేశీ స్టార్లు పోటీ పడనున్నారు. కాగా ఎనిమిది జట్లును రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కో పోరులో ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో పురుషుల, మహిళల సింగిల్స్ రెండేసి మ్యాచ్‌లు, ఒక మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: NoJ/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.